సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

సోమవారం | 30 జూన్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 249

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం పంచమి ఉ. 11.48 వరకు, మఖ ఉ.10.16 వరకు వర్జ్యం సా.6.38 నుంచి 8.19 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.23 నుంచి 1.15 వరకు తిరిగి మ.2.59 నుంచి 3.51 వరకు

## ఏప్రిల్1 నుంచి జనగణన



6లో

- ముందుగా ఇళ్ల లెక్కింపుతో షురూ
- రెండో దశలో జనాభా వివరాల సేకరణ

దేశవ్యాప్తంగా "జనాభా లెక్కింపు"పై కేంద్రం చర్యల్ని వేగవంతం చేసింది. తొలి దశలో దేశవ్యాప్తంగా ఉన్న ఇళ్లను లెక్కించి, జాబితా చేయనున్నారు.

## హమాస్‌తో ఒప్పందం చేసుకోండి



6లో

- బందీలను వెంటనే విడిచిపెట్టండి
- నెతన్యాహూని కోరిన అమెరికా అధినేత ట్రంప్

గాజాలో జరుగుతున్న యుద్ధాన్ని వేగంగా ముగించి. సంధి కుదర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ట్రూత్లో పోస్టు పెట్టారు.

# ట్రకోమా రహిత దేశంగా భారత్

- భద్రాచలం మిల్లెట్ బిస్కెట్ పరిశ్రమపై ప్రశంసలు
- మధ్య ప్రదేశ్‌లో దీదీ క్యాంటీన్ సేవలు అమోఘం
- దేశ వ్యాప్తంగా నారీ శక్తితో ఆర్థిక వృద్ధి గణనీయం
- లక్షల మంది పాల్గొని యోగాడేతో సరికొత్త రికార్డులు
- 123వ మన్‌కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోడీ



6లో

బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ట్రకోమా రహిత దేశంగా భారత్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇందు కోసం కృషి చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. మోదీ 123వ మన్‌కీ బాత్ ఎపిసోడ్ నేడు ప్రసారమైంది. మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న తెలంగాణలోని భద్రాచలం ప్రాంత మహిళలను అభినందించారు. కర్ణాటకలోని కలబురగికి చెందిన జొన్న రొట్టెలు ప్రధాని ప్రస్తావించిన వాటిలో ఒకటి. ఈ ప్రాంతంలోని మహిళలు, స్థానికంగా లభించే జొన్నతో సాంప్రదాయ రొట్టెలను తయారుచేసి, వాటిని విక్రయించడం ద్వారా తమ కాళ్ళపై తాము నిలబడుతున్నారు.

# పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట

- తొక్కిసలాటపై సీఎం క్షమాపణలు
- జిల్లా కలెక్టర్, ఎస్పిల బదిలీ
- దర్యాప్తునకు ఉన్నత స్థాయి కమిటీ
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హామీ
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం

పూరీ జగన్నాథ రథయాత్రలో అపశృతి చోటుచేసుకుంది. భారీ రద్దీ కారణంగా గుండీచా దేవీ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. మరో 9మందికి పైగా గాయపడినట్లు సమాచారం. జగన్నాథ్, బలభద్రుడు, సుభద్ర దేవీ రథాలు గుండీచా ఆలయానికి చేరుకున్న వేళ అక్కడ రద్దీ భారీగా పెరిగింది.



6లో

# తెలంగాణకు కేంద్ర సహకారం

- మోడీ, అమిత్ షాల మద్దతు
- మంత్రి తుమ్మల కీలక కామెంట్స్
- పసుపు బోర్డుపై ఎంపీ అరవింద్ మాట నిలబెట్టుకున్నారని ప్రశంసలు



3లో

# డీకే శివకుమార్‌కు సీఎం పదవి?



6లో

చెరో రెండున్నరేళ్లు సీఎం పదవి పంపకం ఫార్ములా తెరపైకి

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మరో రెండు, మూడు నెలల్లోనే సీఎం అవుతారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్‌ఏ ఇక్బాల్ హుస్సేన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివరిలోగా కర్ణాటకలో నాయకత్వ మార్పులు చేయాలని కాంగ్రెస్ భావిస్తోందనే ఊహాగానాలు వెలువడుతున్న ప్రస్తుత తరుణంలో డీకే శివకుమార్ సన్నిహితుడైన ఇక్బాల్ కామెంట్స్ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తాజాగా రామనగరలో విలేకరులతో ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడారు.

# 11కు దిగజారడం వారి అహంకారానికి నిదర్శనం

- మనం అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలి
- పద్ధతి ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం
- సీనియర్లు పార్టీకి కాపలా కాశారు
- సీనియర్ల సహకారంతో యువతకు ఉన్న శక్తిని జోడించాలి
- పార్టీ కార్యాలయాలు నిర్మించాలి
- టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు



2లో

# బీఆర్ఎస్ బాధ్యతగా వ్యవహరించాలి

- ప్రతిపక్ష పార్టీగా రాష్ట్రానికి నష్టం చేస్తే ప్రజలు సహించరు
- బీజేపీతో బీఆర్ఎస్ రహస్య ఒప్పందం
- ఖర్గే సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తాం
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ రాష్ట్రానికి తగినదే కాకుండా, నష్టం కలిగించే విధంగా బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్షం తన పాత్రను వదిలి, శత్రుదేశంగా వ్యవహరించడం బాధాకరమన్నారు.



3లో

# దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం

- నిజామాబాద్‌లో జాతీయ పసుపుబోర్డు కార్యాలయం ప్రారంభించిన కేంద్రమంత్రి అమిత్ షా
- పసుపు రైతుల 40 ఏళ్ల కలను ప్రధాని మోడీ నెరవేర్చారని వ్యాఖ్య
- దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని స్పష్టం
- తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం
- బీఆర్ఎస్‌పై మండిపడిన అమిత్ షా



3లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


# విద్యతోనే బడుగుల అభివృద్ధి

- బీసీ గురుకులాలు అదనంగా 119 పెంచాలి
- రాష్ట్రంలో 56 శాతంకుపైగా బీసీల జనాభా
- గత పదేళ్ల కాలంలో 271 బీసీ గురుకుల పాఠశాలలో కాలేజీలలో మంజూరు చేసిన గత ప్రభుత్వం
- అందుకు గాను ఇంకా అధనంగా బీసీ గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ



3లో

బీసీ గురుకుల పాఠశాలలకు పెద్ద ఎత్తున డిమాండ్ యున్నందున అదనంగా 119 బీసీ గురుకులాల మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత గురుకులాల్లో వసతి సౌకర్యం యున్నచోట 5 6-7-8 తరగతులలో అదనపు సెక్షన్లు ప్రారంభించాలి అన్నారు. దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి గురుకుల సీట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కేసీఆర్, కేటీఆర్‌లకు తెలిసే ఫోన్ ట్యాపింగ్

## పీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ గౌడ్

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ప్రజలకు సిట్ అధికారులు అన్ని విషయాలను బహిర్గతం చేయాలని..స్వతంత్ర్య భారత దేశంలోనే ఇది అతి పెద్ద నేరమని పీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ శ్రేణుల దాడికి గురైన మహాన్యూస్ చానల్ ఆఫీస్ ను ఆదివారం ఆయన సందర్శించారు. మహాన్యూస్ ఎండీ వంశీ, సిబ్బందిని అడిగి దాడి జరిగిన తీరును తెలుసుకున్నారు.



3లో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- అమలు చేయకపోతే కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తగిన బుద్ధి చెప్తాం
- 10 ఏళ్లలో బీసీలను పాతాళానికి తొక్కిన బీఆర్ఎస్
- బీసీ సదస్సుల బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు హెచ్చరిక

# డైట్ ఛార్జీల పెంపునకు కృషి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి
- హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపండి
- బీసీ హాస్టల్ వార్డెన్లతో మంత్రి సవిత

హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్ ఛార్జీల పెంపునకు కృషి చేస్తానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తాజా ఆహారాన్ని మాత్రమే అందించాలని స్పష్టంచేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఏడాది పూర్తి చేసుకున్నందుకు మంత్రి సవితను రాష్ట్ర బీసీ వసతి గృహ సంక్షేమాధికారుల సంఘ ప్రతినిధులు ఆదివారం ఘనంగా సత్కరించారు.



2లో

# శ్రీశక్తిపీఠం అభివృద్ధికి టిటిడి సహకారం



తిరుపతి : శ్రీశక్తిపీఠంలో వారాహి నవరాత్రుల ఉత్సవాలు అద్భుతంగా జరుగుతున్నాయని, భక్తుల్లో భక్తి భావాన్ని పెంచే అనేక కార్యక్రమాలు చేస్తున్నారని టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు చెప్పారు. శ్రీశక్తిపీఠం అభివృద్ధికి టిటిడి సహకారం ఉంటుంది. పాలకమండలిలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. టిటిడి పాలకమండలి తీసుకున్న నిర్ణయాలను అభినందించిన పీఠాధిపతులకు కృతజ్ఞతలు తెలువుతున్నాను. శ్రీవారి భక్తులకు నిరంతరం సేవ చేస్తూనే ఉంటాను. దళితవాడల్లో 500దేవాలయాను నిర్మిస్తున్నాం. హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేస్తామన్నారు.

# మీకు రఫా రఫానే... పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి వార్నింగ్

అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తన రాజకీయ ప్రత్యర్థి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. తాను కొన్ని రోజుల పాటు ఊరిలో ఉండటం లేదని, ఈ సమయంలో ఇంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని, లేదంటే కూల్చివేస్తారేమోనని జేసీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. ఇక మీకు రఫా రఫా తప్పదని హెచ్చరించారు. తాజాగా తన అనుచరులతో మాట్లాడిన జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను ఊరికి వెళుతున్నా. ఓ మూడు రోజుల్లో నీ ఇంటిని ప్రొక్లైనర్ పెట్టి కూల్చేస్తారేమో.. కాపాడుకో పెద్దారెడ్డి. నీకోసమే కాచుకుని ఉన్నారు అంటూ బహిరంగంగా హెచ్చరించారు. తన కార్యకర్తలు తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని, ఇన్నాళ్లు తానే వారిని అదుపు చేస్తూ వచ్చానని తెలిపారు. మా వాళ్లు చాలా కోపంగా ఉన్నారు. రఫ్ఫాడించడానికి సిద్ధంగా ఉన్నారు. నేను లేనప్పుడు ఏం జరుగుతుందో చూసుకో అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో తాము, తమ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డామని, మహిళలు కూడా జైలుకు వెళ్లారని జేసీ గుర్తుచేశారు.

# మన గెలుపు వెనుక కార్యకర్తల కష్టం ఉంది

**● మనం అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలి ● 151 సీట్లు 11 అయ్యాయంటే వారి అహంకారమే కారణం ● పద్ధతి ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం ● సీనియర్లు పార్టీకి కాపలా కాశారు ● సీనియర్ల సహకారంతో యువతకు ఉన్న శక్తిని జోడించాలి ● పార్టీ కార్యాలయాలు నిర్మించాలి ● సుపరిపాలనలో- తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలి ● టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి నారా లోకేష్ పిలుపు**



మంగళగిరిః సుపరిపాలనలో- తొలి అడుగు కార్యక్రమాన్ని నెల రోజుల పాటు ఇంటింటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలువునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించేందుకు మంగళగిరిలోని జాతీయ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి లోకేష్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో మనం ఊహించని విధంగా 94 శాతం సీట్లను ప్రజలు గెలిపించారు. దీనికి ప్రధాన కారణం గత పాలకులకు ఉన్న అహంకారం, వారి పని విధానం. అందుకే మనల్ని పెద్దఎత్తున ఆశీర్వదించారు, దీవించారు, గెలిపించారు. ఈ గెలువు వెనుక కార్యకర్తల కష్టం చాలా ఉంది. నేను యువగళం పాదయాత్ర ప్రారంభించినప్పుడు - కబ్ సిస్టమ్ (క్లస్టర్, యూనిట్, బూత్) వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మన నాయకుడు చంద్రబాబు చెప్పారు. ఇప్పటికే గ్రామ పార్టీ ఉందని, ఫలితం ఉండదని నేను చెప్పాను. చేసి చూపిస్తామని, దాని వల్ల ఎలాంటి ఫలితాలు వస్తాయో కూడా చూస్తారని ఆనాడు చెప్పడం జరిగింది. క్లస్టర్, యూనిట్, బూత్ వ్యవస్థ వచ్చిన తర్వాతే మన బూత్ లు పటిష్టం అయ్యాయి. అనేక కార్యక్రమాలు మన చేయగలుగుతున్నాం. దీనిని మనం గుర్తు పెట్టుకోవాలి.

**151 సీట్లు 11 అయ్యాయంటే దానికి కారణం వారి అహంకారం**

గడిచిన ఐదేళ్ళలో ఇక్కడ ఉన్న నేతలందరిపైనా అప్పటి పాలకపక్షం కేసులు పెట్టింది. శనివారం వస్తే ఎవరి గోడ పగలకొడతారో, ఎవరి ఇల్లు కూల్చుతారో, ఎవరిని జైలుకు తీసుకెళతారో తెలియని పరిస్థితి. ఇవాళ సెల్యూట్ కొట్టే పోలీసులే మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసులు పెట్టారు. ఇబ్బంది పెట్టారు. మన దేవాలయం లాంటి పార్టీ కార్యాలయంపై దాడిచేస్తే పట్టించుకోని పరిస్థితి. మనం అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలి. సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలి. మొన్న ప్రకాశం జిల్లాలో వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లినప్పుడు పొగాకు రైతుల సమస్య ఉందని తెలుసుకున్నా. వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో పాటు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాం. ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకోవాలి. వాటిని పరిష్కరించేందుకు కష్టపడాలి. ఈ రోజు నేను ఒక్క పెట్టుబడి తీసుకువచ్చేందుకే అహర్నిశలు కష్టపడుతున్నా. మన నియోజకవర్గ పనికోసం ఇంకెంత కష్టపడాలి? మంచి పనులు చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. 151 సీట్లు 11 అయ్యాయంటే దానికి కారణం వారి అహంకారం. దీనిని అందరూ గుర్తుపెట్టుకోవాలి.

**పద్ధతి ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం**

సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా కూడా తల్లికి వందనం అమలు చేశాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. అన్నా క్యాంటీన్లు ప్రారంభించాం. ఆర్థిక వనరులు సమకూర్చుకుని, అహర్నిశలు కష్టపడి అద్భుతమైన కార్యక్రమాలు చేస్తున్నాం. అన్నీ చేశామని చెప్పడం లేదు. ప్రజల వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలి. పద్ధతి ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం.



**కష్టపడిన కార్యకర్తలను మరువద్దని మిమ్మల్నందరినీ కోరుతున్నా**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, సంస్థాగత నిర్మాణంపై చర్చించేందుకు ఇక్కడ సమావేశమయ్యాం. 164 మంది ఎమ్మెల్యేల్లో 88 మంది మొదటిసారి గెలిచినవారు ఉన్నారు. మంత్రివర్గంలో ఉన్న 25 మందిలో 17 మంది మొదటిసారి గెలిచినవారు ఉన్నారు. ఇక్కడ ఉన్న వారిలో చాలా మంది ప్రతిపక్షంలో ఉండగా వేధింపులకు గురైనవారు ఉన్నారు. జైలుకు వెళ్లిన వారు ఉన్నారు. అక్రమ కేసులు నమోదైన వారు ఉన్నారు. కష్టపడిన కార్యకర్తలను మరువద్దని మిమ్మల్నందరినీ కోరుతున్నా. వారిని విస్మరించకుండా ఉండేందుకే పరిశీలకులను వేయడం జరిగింది. మంగళగిరి నియోజకవర్గంలో నియమించిన పరిశీలకుడిని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటున్నా.

**ప్రపంచం మొత్తం తిరిగినా వచ్చేది పవిత్ర దేవాలయంలా భావించే పార్టీ కార్యాలయానికే**

పార్టీనే సుప్రీం. దేశం మొత్తం తిరిగినా, ప్రపంచం మొత్తం తిరిగినా తిరిగి వచ్చేది పవిత్ర దేవాలయంలా భావించే పార్టీ కార్యాలయానికే. అందుకే ప్రతి జిల్లాలో, నియోజకవర్గంలో పార్టీ కార్యాలయం నిర్మించాలని చెప్పడం జరిగింది. దేశ స్థాయిలో బీజేపీకి తప్ప ఇంత పెద్ద కార్యాలయం మరే పార్టీకి లేదు. ఒక వ్యవస్థ మనం. ఎవరూ శాశ్వతం కాదు. మనం ఎక్కడ కూర్చోవాలో ప్రజలే నిర్ణయిస్తారు. పార్టీ పిలువునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలి. ఇది చంద్రబాబు గారి ఆదేశాలు. ఏడాది హనీమూన్ అయిపోయింది.

**పార్టీ వ్యవస్థలో మహిళలను పెద్దఎత్తున భాగస్వాములను చేస్తాం**

మహిళలను ప్రోత్సహించేందుకు కబ్స్ లో కో కన్వీనర్ పదవి తీసుకువచ్చాం. పార్టీ వ్యవస్థలో మహిళలను పెద్దఎత్తున భాగస్వాములను చేస్తాం. కమిటీలు వేసేముందు స్థానిక నాయకత్వంతో మాట్లాడాలి. కేఎస్ఎస్ లు 90 శాతం పూర్తి చేశాం. బూత్ లు 82, యూనిట్ లు 80 శాతం, క్లస్టర్ 80శాతం పూర్తి చేయడం జరిగింది. అనుబంధ విభాగాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఆయా కమిటీల్లో పనిచేసే వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. జులై 5 నాటికి కమిటీలన్నింటిని పూర్తి చేయాలి. పరిశీలకులకు కూడా బాధ్యత ఉంది. కుప్పంలో సంస్థాగత నిర్మాణం వల్లే చంద్రబాబు గారు వరుసగా విజయం సాధిస్తున్నారు. కచ్చితంగా పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలి. క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

**సీనియర్లకు ఉన్న అనుభవం, యువతకు ఉన్న శక్తి రెండింటినీ జోడించాల్సిన అవసరం ఉంది**

సీనియర్లకు ఉన్న అనుభవం, యువతకు ఉన్న శక్తి రెండింటినీ జోడించాల్సిన అవసరం ఉంది. సీనియర్లే పార్టీకి కాపలా కాశారు. వారే పార్టీకి అండగా నిలబడ్డారు. నాలుగు దశాబ్దాలు పార్టీని ముందుకు తీసుకెళ్లారు. దీనిని మనం మర్చిపోకూడదు. పార్టీ పదవుల విషయంలో దామాషా ప్రకారం పదవులు ఇవ్వాలి. అందరినీ కలుపుకుని పోవాలి. నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత నిర్మాణం బాగా చేసిన వారిలో మంత్రి నిమ్మల రామానాయుడు గారు నెం.1గా ఉన్నారు. మంగళగిరి ఐదో స్థానంలో ఉంది. మనలో పోటీతత్వం రావాలి. బాగా కష్టపడాలి. బాగా పనిచేసిన కార్యకర్తలను సాంకేతిక పరిజ్ఞానం సాయంతో గుర్తించాలి. నా నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా బాగా పనిచేసిన కార్యకర్తలను సత్కరించడం జరుగుతోంది.

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి. కుటుంబ సాధికార సారథి నుంచి పొలిట్ బ్యూరో సభ్యుల వరకు అందరం రోడ్డెక్కాలి. అందరం పాల్గొనాలి. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి. డోర్ టూ డోర్ వెళ్లినప్పుడు ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ ను యాప్ లో నమోదు చేయాలి. మై టీడీపీ యాప్ ద్వారా మీరు చేసిన పనులు పార్టీకి తెలియజేయాలి. నెల రోజుల పాటు తూచా తప్పకుండా అందరం డోర్ టూ డోర్ ప్రచారం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మనం చేసిన మంచిని చెప్పండి... వైసీపీ కుట్రలను వివరించండి

**● నిజం గడప దాటేలోగా... అబద్దం ఊరంతా చుట్టి వస్తుంది... అప్రమత్తంగా ఉండండి ● ప్రజలకు అందుబాటులో ఉంటే ఆదరిస్తారు... లేకుంటే టాటా చెప్పేస్తారు ● ప్రతి ఒక్క ఎమ్మెల్యేతో మాట్లాడతా... మంచి చెడులు వివరిస్తా ● ప్రజలకు జవాబుదారీగా ఉందాం... పొరపాట్లు ఉంటే సరి చేసుకుందాం ● ప్రభుత్వ కొనసాగింపుతోనే అభివృద్ధి... కళ్ల ముందున్న వాస్తమిది ● కార్యకర్తలను మరువొద్దు ● టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పరిశీలకులతో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ● నెల రోజుల పాటు ప్రజల్లో ఉండాలని నేతలకు ఆదేశం ● టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



అమరావతి, జూన్ 29 : ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీడీపీ కార్యాచరణ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధినాయకత్వం మొదలుకుని పార్టీ కార్యకర్త వరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ను నెల రోజులు చేపట్టేలా టీడీపీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. దీనికి సన్నాహక సమావేశంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పరిశీలకులతో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. ఏడాది కాలంగా ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేసింది. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. ప్రత్యర్థులు రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టేలా అమలు చేస్తున్న కుట్రలను కూడా ప్రజలకు వివరించాలి. విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్తామని ఎన్నికల ముందు తాను, పవన్ కళ్యాణ్ మాటిచ్చాం. ప్రజలు నమ్మి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయాన్ని కట్టబెట్టారు. నమ్మి ఆదరించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనపై ఉంది. అని చంద్రబాబు వెల్లడించారు.

**ప్రజల్లోకి వెళ్లడానికి నామోషీ వద్దు**

ప్రజల్లోకి నామోషీ లేకుండా వెళ్లి ప్రభుత్వం చేసిన పనుల్ని వివరించండి. చేసిన పనులు చెప్పడంతో పాటు.. అమలు కాని పనులు ఎందుకు అవ్వలేదో చెప్పాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. ప్రజలకు ఎంత అందుబాటులో ఉంటే వారు అంత ఆదరిస్తారు. పనిచేయడం ఒక ఎత్తు...జనానికి అందుబాటులో ఉండటం మరొకఎత్తు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థులు దౌర్జన్యాలు చేసినా ప్రజలు కూటమికి అండగా నిలబడ్డారు. నిర్మొహమాటకుండా వ్యవహరించి గెలుపే ధ్యేయంగా అభ్యర్థులను ఎంపిక చేశాం. సోషల్ రీ-ఇంజనీరింగ్ చేశాం. 2014లో అభివృద్ధి, సంక్షేమ పనులు చేశాం. కానీ రాజకీయం మరిచిపోయాం. చేసింది చెప్పుకోలేకపోయాం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఎప్పటికప్పుడు చేసిన పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మనోభావాలకు అనుగుణంగా వ్యవహరించాలి. అని సీఎం చంద్రబాబు సూచించారు.

**నాటి తప్పులు పునరావృతం కాకూడదు**

2014లో రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితులు చక్కదిద్దుకుంటూ ఎవరికీ ఇబ్బంది లేకుండా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా చేసి చూపించాం. కానీ చాపకింద నీరులా టీడీపీపై అబద్ధాలు చెప్పారు. లేనివి ఉన్నట్లు, ఉన్నవి లేనట్లు చెప్పి ప్రజలను తప్పుదారి పట్టించారు. కుట్రలు పన్నారు. 2019 ఎన్నికల సమయంలో చోటు చేసుకున్న వివేకానందరెడ్డి హత్యే ఉదాహరణ. సాక్షిలో గుండెపోటుతో చనిపోయారని ప్రసారం చేశారు. నేను కూడా నిజమేమో అనుకున్నాను. హత్య చేసిన వాళ్లు జాగ్రత్త పడ్డారు. కంట్రోల్ చేయాల్సిన మనం ఏమరపాటుకు గురయ్యాం. బెడ్రూం, బాత్రూంలో రక్తం కడిగి శవానికి కుట్లు వేయించి ఫ్రీజర్‌లో పెట్టారు. పోస్టుమార్టం చేయాలని వివేకా కూతురు సునీతారెడ్డి అడిగి తర్వాత పోస్టుమార్టం చేయగా గొడ్డలివేటని తేలింది. అప్పుడు మళ్లీ మాటమార్చి...నా తండ్రిని చంపారు, మా బాబాయిని చంపారు, నన్ను అనాథను చేశారని మాట్లాడితే రాష్ట్రం నమ్మింది. అలాగే కోడికత్తి డ్రామా ఆడారు. అధికారంలోకి వచ్చాక కూడా ఎన్నికల ముందు గులకరాయి డ్రామా ఆడారు. ఇలా వారు చేస్తున్న దుష్ప్రచారాన్ని లైటుగా తీసుకోకూడదు. మనం చేస్తున్న మంచిని ఏ స్థాయిలో వివరిస్తున్నామో.. వారి కుట్రలను కూడా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**అందరి గురించి తెలుసు... సర్వేలు చేయిస్తున్నా**

ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరు, పాలన గురించి చాలా రకాలుగా సర్వేలు చేయిస్తున్నా. ఏదో ఒక్క సర్వే కాదు.. రకరకాల మార్గాల్లో సర్వేలు చేయిస్తున్నా. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో రియల్ టైమ్‌లో తెలుసుకుంటున్నా. ఏ నాయకుడు ఏ విధంగా ప్రజలకు పనులు చేస్తున్నారో కూడా తెలుసుకుంటున్నా. మనం ఏం చేశామనే అంశంతో పాటు.. ప్రజలు, కార్యకర్తలతో ఎలా వ్యవహరిస్తారోననేది కూడా ముఖ్యం. కష్టపడి పని చేసే వారికి మంచి పదవులు దక్కుతాయి. ఏడాది ముందు ఎన్నికల కోసం పని చేస్తే ప్రజలు నమ్మరు. అందుకే మొదటి నుంచే పొరపాట్లు సరిదిద్దుకుని, పాలనలో లోటుపాట్లు ఉంటే సరి చేసుకుందాం. ప్రజలు, కార్యకర్తలకు నచ్చని విషయాలు ఉంటే సరి చేసుకుందాం. ప్రజలు మెచ్చాలి, కార్యకర్తలు ఆమోదించాలి. పార్టీ కోసం అంకితమై పనిచేసే వారిని గుర్తించేకుని పనియాల్సిన బాధ్యత మనపై ఉంది. వారసులైనా సరే.. పని చేస్తేనే వారికి పదవులు వస్తాయి. లేకుంటే వారికో నమస్కారం పెట్టేస్తాను. ఎర్రన్నాయుడు పార్టీ కోసం పని చేశారు.. రామ్మోహన్ నాయుడు కేంద్రమంత్రి అయ్యారు. బాలయోగి మరణించిన సమయంలో హరీష్ చిన్నవాడు. ఇప్పుడు ఆయనకు సీటు ఇచ్చి ఎంపీ చేశాం. మాకు వారసత్వ ఉంది, పని చేయం అని చెప్తే కుదరదు. కష్టపడే వారికి చేయూతనిస్తా...దాన్ని మీరు నిలబెట్టుకోవాలి. అని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యేలతో భేటీలు నిర్వహిస్తా..**

ఎమ్మెల్యేలతో భేటీ అవుతాను. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలతో ముఖాముఖి అయ్యాను. ఎమ్మెల్యేలు చెప్పింది ఓపిగ్గా వింటా.. వారు చెప్పిన వాటిల్లో ఆచరించదగ్గవి ఉంటే అమలు చేస్తా. అలాగే ఎమ్మెల్యేల్లో ఏమైనా తప్పులుంటే వారికే చెబుతా. సరిచేసుకోవడానికి టైమ్ ఇస్తా. ఎలా సరిచేసుకోవాలోననే అంశంపై సలహాలు, సూచనలు చేస్తా. మారితే ఆనందిస్తా...లేదంటే మొహమాటం లేకుండా నిర్ణయం తీసుకుంటాను. ఇదేదో ఎమ్మెల్యేలకే కాదు... నా సొంత నియోజకర్గంలో ఎవరు తప్పు చేసిన పక్కనపెడతా. డబ్బులుంటే గెలుస్తామనే భావించడానికి లేదు. ప్రజలకు అందుబాటులో ఉండాలి.. కార్యకర్తల్లో మంచి పేరు తెచ్చుకోవాలి. ఎన్నికల్లో డబ్బులు పంచడం బాధాకరం. పింఛన్లు ఇచ్చి, ఊరూరా రోడ్లు వేసి, అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేసి కూడా డబ్బులు పంచాలనుకోవడం మంచిది కాదు. ప్రజలకు అందుబాటులో ఉంటారో వారికే ప్రజలు ఓట్లు వేస్తారు. గత ఎన్నికల్లో ప్రత్యర్థులు విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసినా 11 సీట్లు మాత్రమే వచ్చాయి. అన్నింటికీ డబ్బులు పనిచేయవు. ఆదర్శవంతమైన, అభివృద్ధి రాజకీయాలు చేద్దాం. అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు**

వైకుఠంపాళి అభివృద్ధి వద్దు. సుస్థిర ప్రభుత్వం ఉండటం చాలాముఖ్యం. సింగపూర్‌లో 60 ఏళ్లుగా ఒకేపార్టీ అధికారంలో ఉంది.

# తుమ్మల చెరువు వద్ద విశాఖ ఎక్స్ ప్రెస్ రైలు దోపిడీకి యత్నం

**● వారంలో రెండుసార్లు దోపిడీ ● ఆదివారం తెల్లవారుజామున దోపిడీకి విఫలయత్నం ● గాలిలోకి కాల్పులు జరిపిన రైల్వే పోలీసులు ● పారిపోయిన దొంగల ముఠా ● బీహార్, మహారాష్ట్ర దొంగల గ్యాంగ్‌గా అనుమానం**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పల్నాడు జిల్లా తుమ్మల చెరువు వద్ద విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో ఆదివారం తెల్లవారుజామున బీహార్, మహారాష్ట్రకు చెందిన దొంగల ముఠా.చోరీకీ యత్నం చేసింది. దీంతో రైలులో కొద్దిసేపు గందరగోళ వాతావరణం ఏర్పడింది. ప్రయాణికులు కూడా చాకచక్యంగా వ్యవహరించడంతో దొంగల ముఠా ఆటలు సాగలేదు. రైల్వే పోలీసులకు కూడా సకాలంలో స్పందించడం, గాలిలో కాల్పులు జరగడంతో దొంగల ముఠాలోని సభ్యులు పలాయనం చిత్తగించినట్లు తెలిసింది.

దీనికి సంబంధించిన ఆసక్తికరమైన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో కొందరు దుండగులు ఆదివారం తెల్లవారుజామున.భారీ దొంగతనానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ప్రయాణికులు జాగూరూ కతో అప్రమత్తమయ్యారు. వెంటనే అక్కడ భోగిల్లో ఉన్న రైల్వే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు కూడా వెంటనే అప్రమత్తమై గాల్లోకి కాల్పులు జరిపారు.

దొంగతనాలకు పాల్పడిన వారు బీహార్, మహారాష్ట్రకు చెందిన దొంగల ముఠా గ్యాంగ్ గా గుర్తించారు. గతంలో ఈ ముఠా సభ్యులు పలుచోట్ల పెద్ద ఎత్తున దొంగతనాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల మండలం తుమ్మల చెరువు వద్ద విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో ఆదివారం తెల్లవారుజామున చోరీ యత్నం జరిగింది. ఈ క్రమంలో రైల్వే పోలీసులు.. గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. దీంతో, దొంగల ముఠా పారిపోయింది. అయితే, పిడుగురాళ్ల సమీపంలో వరుసగా రైళ్లలో బీహార్, మహారాష్ట్ర గ్యాంగ్‌లు దొంగతనానికి పాల్పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఓపెన్ ప్రాంతం ఎక్కువగా ఉండటం, దొంగతనం చేసి తప్పించుకొని పోవడానికి మార్గాలు ఉండటంతో బీహార్, మహారాష్ట్రకు చెందిన దొంగల ముఠా ఈ ప్రాంతాన్ని అనువుగా చేసుకుని తరచూ రైళ్ల దోపిడీకి పాల్పడే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికితోడు నడికుడు నుంచి రైల్వే పోలీసులు కూడా నిఘా ఏర్పాటు చేశారు. అయినప్పటికీ దొంగల ముఠా మాత్రం ఈ ప్రాంతంలో కాపు కాసి రైల్లో చొరబడి దోపిడీకి తరచూ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఈ దొంగల ముఠాలో ఏడుగురు సభ్యులున్నట్లు రైల్వే పోలీసులు అనుమానిస్తున్నారు. ఇక, వారం రోజుల వ్యవధిలో ఈ ప్రాంతంలో దొంగల ముఠా ఇప్పటికే రైళ్లలో రెండు సార్లు దొంగతనం చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ దొంగతనాలకు పాల్పడే దొంగల ముఠాలను. గుర్తించేందుకు రైల్వే పోలీసు బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. గతంలో రైళ్లలో దొంగతనానికి పాల్పడిన పాత



నేరస్తుల జాడలను కూడా పరిశీలిస్తున్నారు. తాజాగా ఆదివారం తెల్లవారుజామున దొంగల ముఠా విశాఖ రైలులో దోపిడీకి చేసిన ప్రయత్నం విఫలం కావడంతో రైల్వే పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు

తాజాగా మూడోసారి ఆదివారం తెల్లవారుజామున దొంగతనానికి పాల్పడటంతో గాలిలోకి కాల్పులు జరిపినట్టు రైల్వే పోలీసులు తెలిపారు

ఈ ప్రాంతంలో తరచూ రైళ్లలో జొరబడి దోపిడీకి పాల్పడుతున్న దొంగల ముఠా ఆట కట్టించేందుకు రైల్వే శాఖ పోలీస్ అధికారులు గట్టిగా ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# డైట్ ఛార్జీల పెంపునకు కృషి



తాడేపల్లి/అమరావతి : హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్ ఛార్జీల పెంపునకు కృషి చేస్తానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తాజా ఆహారాన్ని మాత్రమే అందించాలని స్పష్టంచేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఏడాది పూర్తి చేసుకున్నందుకు మంత్రి సవితను రాష్ట్ర బీసీ వసతి గృహ సంక్షేమాధికారుల సంఘ ప్రతినిధులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైందని, ఇప్పటికే ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిందని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తాజా ఆహారం, మరిగించి చల్లార్చిన నీరు మాత్రమే అందించాలని స్పష్టంచేశారు. విద్యార్థులకు జలుబు, తలనొప్పి, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే, తక్షణమే అందుబాటులో ఉన్న వైద్యులతో వైద్య సేవలందించాలన్నారు.

**సమస్యల పరిష్కారానికి కృషి**

హాస్టళ్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. డైట్ ఛార్జీల పెంపు విషయమై ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. బీసీ హాస్టళ్లకు మాత్రమే కాకుండా సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల హాస్టళ్లకు సంబంధించి డైట్ ఛార్జీలపైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే డైట్ ఛార్జీల పెంపు విషయమై నిర్ణయం వెలువడే అవకాశముందన్నారు. నాలుగో తరగతి ఉద్యోగాలు, హెచ్ డబ్ల్యూవోల ఖాళీ పోస్టుల భర్తీ, ఏబీసీ డబ్ల్యూవోల పదోన్నతల అంశాలను కూడా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతానన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా హాస్టళ్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొరన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిధులు కేటాయిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి సవితకు రాష్ట్ర బీసీ వసతి గృహ సంక్షేమాధికారుల సంఘ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ వసతి గృహ సంక్షేమాధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మస్తాన్, గౌరవ అధ్యక్షులు దయానంద్ రాజు, రాష్ట్ర అసోయేషిట్ ప్రెసిడెంట్ రాజోలు శ్రీను, సాగర్ బాబు సహ వివిధ జిల్లా అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం



విశాఖపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్ : ఉత్తరాంధ్రలో మరోసారి వర్షాలు పలకరించనున్నాయి. ఉత్తర బంగాళా ఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడిరచింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విపత్తుల నిర్వహణ సంస్థ అందించిన సమాచారం ప్రకారం, ఉత్తర బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో ఆదివారం నాటికి ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై కూడా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ అల్పపీడనం కారణంగా ప్రధానంగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల్లో రేపు కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవవచ్చని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. అదే సమయంలో, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణంలో చోటుచేసుకుంటున్న ఈ మార్పుల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# సూరాడ ప్రసాద్‌కు కేంద్ర సాహిత్య యువ పురస్కారం



అమరావతి : మైరావణ నవలకు గాను ప్రతిష్టాత్మక కేంద్ర సాహిత్య యువ పురస్కారం అందుకున్న యువ రచయిత సూరాడ ప్రసాద్ కు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు. విశాఖ జిల్లా రాంబిల్లి మండలం వాడరాంబిల్లికి చెందిన ప్రసాద్ తెలుగుసాహిత్యంపై మక్కువతో అద్భుతమైన రచనలు చేశారు. తన రెండో నవలకే ప్రతిష్టాత్మక పురస్కారం అందుకోవడం ప్రశంసనీయం. మత్స్యకార గ్రామం నుంచి ఎదిగిన ప్రసాద్ తన నవలా రచనలతో యువతకు ఎంతో స్ఫూర్తిగా నిలిచారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను అన్నారు.

# ప్రభుత్వ సేవలను మెరుగ్గా ప్రజలకు అందించాలి




గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : కృత్రిమ మేధా ను వినియోగించుకొని ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత మెరుగ్గా అందించాలన్నా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా దేశంలోనే తొలిసారి రాష్ట్ర పోలీస్ శాఖ ఏఐ 4 ఆంధ్రా పోలీస్ హ్యాక్ థాన్ 2025ను విజయవంతంగా నిర్వహించిందని రాష్ట్ర డీజీపీ హరిష్ కుమార్ గుప్తా తెలిపారు. ఆదివారం సాయంత్రం చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జెసీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఏఐ 4 ఆంధ్రా పోలీస్ హ్యాక్ థాన్ 2025 ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర డిజీపీ హరిష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జరిగిన సభలో రాష్ట్ర డీజీపీ హరిష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జూన్ 27 నుంచి 29 వరకు నాలెడ్జ్ పార్టనర్ 4 సైట్ ఏఐ కంపెనీ, ఆర్వీఆర్ అండ్ జెసీ ఇంజనీరింగ్ కళాశాల హోస్టింగ్ తో ఏఐ 4 ఆంధ్రా పోలీస్ హ్యాక్ థాన్ 2025 నిర్వహించటం జరిగిందన్నారు. హ్యాక్ థాన్ కు 160 మంది ధరఖాస్తు చేసుకోగా వాటిలో జనరేటీవ్ ఏఐ, ఎజెంటీక్ ఏఐ 60 కంపెనీలను, ఏఐ నిపుణులను ఎంపిక చేసుకొని కృత్రిమ మేధా సహాయంతో నేరాలు నియంత్రణ, పర్యవేక్షణ, దర్యాప్తు లోని సవాళ్ళుకు ఉత్తమమైన పరిష్కారాలను ఆవిష్కరించటం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 30 మందికి పైగా సీనియర్ ఐపీఎస్ అధికారులు, యువ ఐపీఎస్ లు నేరాల నియంత్రణ, దర్యాప్తులో ఉన్న అనేక సమస్యల పరిష్కారాలకు ఏఐ నిపుణుల సహాయంతో కృత్రిమ మేధాను వినియోగించుకునే ప్రక్రియ పై నిర్వహించిన కసరత్తు ఫలవంతమైందన్నారు. వీటిని రానున్న ఆరు నెలల్లో పోలీస్ శాఖలో అమలు పరిచి నేరాలను పటిష్టంగా నియంత్రించటంతో పాటు, ప్రజలకు పోలీస్ సేవలను మెరుగ్గా అందించటం జరుగుతుందన్నారు.



## బీసీల చైతన్యమే... రాజ్యాధికారం కోసం మేధావులు సైతం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీలను చైతన్యం చేసేందుకు గ్రామ పర్యటనకు సిద్ధమవుతోంది మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆదివారం మన ఆలోచన సాధన సమితి (మాస్) కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సందర్భంగా బీసీ చైతన్యం గురించి చర్చించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆవుల వెంకట్ యాదవ్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు అధ్యక్షతన రాష్ట్ర రాజధానిలోనీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యాయ మేధావుల సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాస్ అధ్యక్షుడు కటకం సుందరావు మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసేందుకు మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో ఇప్పటికే 137 గ్రామాలలో జెండాలు ఎగురవేయడం జరిగిందన్నారు. గ్రామ గ్రామం నుండి బీసీ ప్రజలను మరింత జాగ్రత్త చేయాలన్న సదుద్దేశంతో మేధావులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీసీ ఉద్యమానికి మేధావులు సహకరించాలని విజ్ఞప్తి చేయడంతో వారి నుండి సానుకూల స్పందన లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో, డాక్టర్ మురళి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మద్ది శ్రీధర్, డాక్టర్ బిట్ల శ్రీనివాస్, డాక్టర్ రాము, డాక్టర్ మూర్తి గౌడ్, మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోద మల్లికార్జున్ గౌడ్, ప్రచార కార్యదర్శి పెద్దవురా బ్రహ్మయ్య, కోశాధికారి వడ్డేపల్లి దశరథ, నాంపల్లి రవి ప్రజాపతి, రాంగోపాల్ భువనగిరి, బీసీ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం

**● నిజామాబాద్‌లో జాతీయ పసుపుబోర్డు కార్యాలయం ప్రారంభించిన కేంద్రమంత్రి అమిత్ షా ● పసుపు రైతుల 40 ఏళ్ల కలను ప్రధాని మోడీ నెరవేర్చారని వ్యాఖ్య ● దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని స్పష్టం● తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం ● బీఆర్ఎస్‌పై మండిపడిన అమిత్ షా**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నిజామాబాద్ రైతులు పసుపుబోర్డు కోసం 40 ఏళ్ల పాటు పోరాటం చేశారని కేంద్రమంత్రి అమిత్ షా గుర్తు చేశారు. నిజామబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు. నిజామాబాద్ రైతులు పండించిన పసువు భవిష్యత్‌లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుందన్నారు. పసువుబోర్డు కార్యాలయం ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయని ఆయన చెప్పారు. భారత్ ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటవుతున్నాయని వివరించారు. భారత్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్‌తో నిజామాబాద్ పసువు అమెరికా, యూరప్‌కు ఎగుమతి అవుతుందని అమిత్ షా వెల్లడించారు. తెలంగాణలో బీజేపీ తప్పక అధికారంలోకి వస్తుందని అమిత్ షా దీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే బీజేపీ విజయం ఖాయమైందని తెలుస్తోందని వివరించారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌కు పసువుబోర్డు సాధించారని చెప్పారు. పసువుబోర్డు ప్రధాన కార్యాలయాన్ని కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తున్నామని అమిత్ షా వెల్లడించారు. మోదీ ఏదైనా చెప్పారంటే అది తప్పకుండా చేసి చూపిస్తారని ఆయన అన్నారు. మావోయిస్టులు (నక్సలైట్లు) తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్థాన్ మనల్ని భయపెట్టాలని చూసిందని ఆ తర్వాత భారత్ శక్తి ఏమిటో ఆదేశానికి, ప్రపంచానికి తెలిసింది అని అమిత్‌షా పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని మాత్రమే కాకుండా దేశంలోని నక్సలిజం కూడా లేకుండా చేయాలన్నదే మోదీ లక్ష్యమని స్పష్టం చేశారు. మీరే చెప్పండని అక్కడ ఉన్న సభికుల్ని ఉద్దేశించి అమిత్‌షా అన్నారు. 2026 మార్చి 30 లోవు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కోరారు. నక్సలైట్లు త్వరగా జనజీవన స్రవంతిలోకి రావాలని అమిత్‌షా పిలువునిచ్చారు. ఇప్పటికే 10వేల మంది నక్సలైట్లు లొంగిపోయారని, వారంతా జన జీవన స్రవంతిలోకి వచ్చేసినట్లు గుర్తుచేశారు. బీఆర్ఎస్ సర్కార్ అవినీతికి పాల్పడిందా? లేదా? అని ప్రజలను అమిత్ షా ప్రశ్నించారు. ధరణి పోర్టల్, కాళేశ్వరం ఇలా అనేక అంశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను దిల్లీకి ఏటీఎంగా మార్చేసిందని ధ్వజమెత్తారు. తెలంగాణలో బీఆర్ఎస్ పోయింది కానీ, అవినీతి పోలేదు అని అమిత్ షా అన్నారు. ఇందూరు రైతు మహా సమ్మేళన సభలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ తరఫున, తెలంగాణ రైతుల తరఫున, తెలంగాణ ప్రజల తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ రైతుల అనేక సంవత్సరాల పోరాటానికి ఫలితం లభించింది. దేశంలోని అనేక రాష్ట్రాల్లో పసువు పంట సాగు జరుగుతున్నప్పటికీ, జాతీయ పసువు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం ఒక గొప్ప పరిణామం. ఈ నిర్ణయానికి ప్రధాని నరేంద్రమోదీ కారణం అన్నారు. మోదీ ప్రభుత్వం రైతాంగానికి అనుకూలంగా పని చేస్తున్న ప్రభుత్వం. దేశంలో విద్యుత్ కోతలు లేకుండా నూతన భారతదేశాన్ని మోదీ నిర్మిస్తున్నారు. రైతులు అవసరమైనంత కరెంటును మోదీ ప్రభుత్వం సమర్థవంతంగా అందిస్తోందన్నారు.

గతంలో ఎరువుల కోసం రైతులు దుకాణాల వద్ద లైన్లలో నిలబడాల్సివచ్చేది. నేడు మోదీ ప్రభుత్వం అవసరమైనంత ఎరువును రైతులకు అందిస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం యూరియాపై రూ.3500కు పైగా సబ్సీడీ ఇస్తోంది. అందువల్ల రైతులకు యూరియా కేవలం రూ.267కే లభిస్తోంది. తెలంగాణ రైతులకు అంకితంగా రామగుండంలో ఎరువుల పరిశ్రమను ప్రారంభించిన ఘనత మోదీ దే అని అన్నారు. మోదీ ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ప్రతి రైతుకు సంవత్సరంలో మూడు సార్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తోంది. తెలంగాణ రైతుల విషయంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎప్పటికీ అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, ఎంపీలు ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు కేంద్ర సహకారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా తెలంగాణకు సహకారం అందిస్తున్నారని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఇవాళ నిజామాబాద్‌లో కిసాన్ సభ జరిగింది. ఈ సభకు కేంద్ర మంత్రి అమిత్ షా హాజరయ్యారు. ఈ సభలో తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రైతుల పోరాట ఫలితంగా పసువు బోర్డు ఏర్పాటైందని తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఇంతమంది రైతులకు గౌరవం దక్కిందని చెప్పారు. పసువు బోర్డుపై బీజేపీ ఎంపీ అరవింద్ మాట నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. ఈ బోర్డుతో రైతులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.

## ఆర్టీసీకి ఇచ్చే రూ.300
# టికెట్లను పునరుద్ధరించాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా ఆర్టీసీకి ఇచ్చే శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన కోటాను టీటీడీ వునరుద్ధరించాలని టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు. ఈ మేరకు టీటీడీ అదనవు ఈవోను కోరినట్లు తెలిపారు. వీఐపీ ప్రారంభ, విరామ దర్శన సమయంలో పలువురు తెలంగాణ ప్రముఖులు గోవిందుడి సేవలో పాల్గొన్నారు. టాటా గ్రూప్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, రాష్ట్ర ఫైనాన్స్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యే నిర్మల, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీసుధా వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# కేసీఆర్, కేటీఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదు

**● మహా న్యూస్‌పై బీఆర్ఎస్ కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండన ● సినీ ప్రముఖులు, జడ్జిల ఫోన్లను ఎందుకు ట్యాప్ చేయాల్సి వచ్చింది? అంటూ ప్రశ్న ● మహిళల ఫోన్లు ట్యాప్ చేసి వారి కుటుంబాల్లో చిచ్చుపెట్టారని ఆగ్రహం ● అభ్యంతరాలుంటే దాడులు కాదు, చట్టపరంగా ముందుకెళ్లాలని హితవు ● పీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ గౌడ్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ప్రజలకు సిట్ అధికారులు అన్ని విషయాలను బహిర్గతం చేయాలని..స్వతంత్ర్య భారత దేశంలోనే ఇది అతి పెద్ద నేరమని పీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ శ్రేణుల దాడికి గురైన మహాన్యూస్ చానల్ ఆఫీస్ ను ఆదివారం ఆయన సందర్శించారు. మహాన్యూస్ ఎండీ వంశీ, సిబ్బందిని అడిగి దాడి జరిగిన తీరును తెలుసుకున్నారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ నిన్న జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ రాజకీయ నాయకులు, అధికారుల వరకే కాకుండా సినీతారలు, జర్నలిస్టులు, జడ్జిలు, మహిళా ఐఏఎస్ ల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారన్నారు. సినీ తారల ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఆనాటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ల ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ జరుగదన్నారు. వారి ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ పైన అనాటి సీఎం, మంత్రిగా ఉన్న కేసీఆర్, కేటీఆర్ లు ఎందుకు స్పందించడం లేదన్నారు. రేవంత్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి వంటి నాయకులతో పాటు వారి కుటుంబ సభ్యులను ఫోన్ ట్యాపింగ్ చేశారని..వారి కుటుంబ సభ్యుల ఫోన్లు ఎందుకు ట్యాప్ చేయాల్సి వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఆ హక్కును వారికి ఎవరిచ్చారన్నారు. ఈ కేసులో అన్ని వాస్తవాలు బయటకు రావాలని..బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై కేసీఆర్ మౌనంగా ఎందుకు ఉంటున్నారని నిలదీశారు. పదేళ్లు సీఎంగా ఉన్న మీ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ పై కేసీఆర్ బయటకు వచ్చి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ మీడియా నిత్యం మా కాంగ్రెస్ ప్రభుత్వంపైన, నాయకులపైన అనుచిత విమర్శలు చేస్తుందని..అయినా అధికారంలో ఉండి కూడా మేం ఎక్కడా మీలాగ దాడులకు పాల్పడలేదని..పోలీస్ వ్యవస్థకు ఫిర్యాదు వరకే పరిమితమయ్యామన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన వ్యక్తి కేటీఆర్ అహంకారంతో, బెదిరింపు దోరణితో అల్లరి మూకలను రెచ్చగొట్టి భౌతిక దాడులకు వురిగొల్పడం మంచిదికాదన్నారు. మీకు ఇబ్బంది అయితే ఫిర్యాదు చేసేందుకు అనేక ప్రజాస్వామిక, రాజ్యాంగ, న్యాయ, చట్టపరమైన వేదికలున్నాయన్నారు. మీడియా సమాజంలో మంచి చెడును ప్రజలకు చెబుతుందని..మీడియాపై దాడుల సంస్కృతి మంచిది కాదని..తాము దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## జూరాలకు కొనసాగుతున్న వరద



తెలంగాణ బ్యూరోప్రతినిధి: గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు భారీ వరద కొనసాగుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టుకు 1.40 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో 12 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. స్పిల్‌వే ద్వారా 1.15 లక్షల క్యూసెక్కులు బయటకు వెళ్తుండగా, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 25,691 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మొత్తంగా 1,42,830 క్యూసెక్కుల వరద బయటకు వెళ్తున్నది. కాగా, జూరాల డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 318.518 మీటర్లు ఉండగా.. ప్రస్తుతం నీటిమట్టం 317.190 మీటర్ల వద్ద ఉన్నది. మొత్తం నీటినిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలకుగాను ఇప్పుడు 7.079 టీఎంసీలు ఉన్నాయి.

## తెలంగాణకు తలవంపుగా
# మారిన పచ్చమీడియా కంపు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మెంటల్ సీఎం చంద్రబాబు, రెంటల్ సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో నడుస్తున్న పచ్చ మీడియా కంపు తెలంగాణకు తలవంపుగా మారిందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఎల్లో మీడియా తెలంగాణలో తిష్టవేసి జర్నలిజం ముసుగులో బ్రోకరిజం చేస్తూ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా, కేసీఆర్ ఫ్యామిలీ ప్రతిష్ఠను మసకబార్చేల బ్లేమ్ గేమ్ ఆడుతున్నదని ధ్వజమెత్తారు. ఆంధ్రా పత్రికలు, టీవీలు కేసీఆర్ ఫ్యామిలీని, బీఆర్ఎస్ పార్టీని టార్గెట్‌గా చేసుకొని విషవు రాతలు రాస్తున్నాయని, తప్పుడు కథనాలు చూపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఎల్లో మీడియా గోబెల్స్ గేమ్ షోకు రేవంత్, చంద్రబాబులే స్పాన్సర్స్ అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విధ్వంసానికి రేవంత్ రెడ్డి, చంద్రబాబు జాయింట్ ఆపరేషన్‌కు తెరదీశారని, పచ్చ మీడియా, బీజేపీలు కూడా ఈ కుట్రలో భాగస్వాములేనని నిప్పులు చెరిగారు.

# బీఆర్ఎస్ బాధ్యతగా వ్యవహరించాలి

**● ప్రతిపక్ష పార్టీగా రాష్ట్రానికి నష్టం చేస్తే ప్రజలు సహించరు ● బీజేపీతో బీఆర్ఎస్ రహస్య ఒప్పందం ● ఖర్గే సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తాం ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్రానికి తగినదే కాకుండా, నష్టం కలిగించే విధంగా బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్షం తన పాత్రను వదిలి, శత్రుదేశంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతల సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన, సమావేశానికి ముందు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం అన్ని పార్టీలు కలిసి పనిచేయాల్సిన సమయంలో బీఆర్ఎస్ మాత్రం కేంద్రంలోని బీజేపీతో ఢిల్లీలో మైత్రి, రాష్ట్రంలో పట్టు పోట్లుతో ఉన్నట్టు బిహేవ్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి మీరు ఏం చేసారు? అని బీఆర్ఎస్ నేతలను నిలదీశారు. ప్రజలకు నష్టమే కలిగించినందుకు ఎన్నికల్లో సున్నా సీట్లు వచ్చాయన్న మంత్రి, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు పూర్తిగా ఖండిస్తారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని అస్థిరం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని, ప్రభుత్వాన్ని నెల రోజుల్లో పడేస్తామంటూ పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుంటే, ఉద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నాలు బీఆర్ఎస్ చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ పాలన రాష్ట్రాన్ని అప్పులలో ముంచిందని, ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా, తమ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో తగ్గట్లేదని స్పష్టం చేశారు. ఇక జులై 4న జరిగే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు మంత్రి పిలువునిచ్చారు. అన్ని నియోజకవర్గాల నుంచీ భారీగా జన సమీకరణ చేయాలని సూచించారు. పార్టీలో కృషి చేసిన వారికి నామినేటెడ్ పదవులు అందేలా త్వరలోనే దేవాలయ కమిటీలు, మార్కెట్ కమిటీలు సహా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం.

పార్టీ సమన్వయంతో సంక్షేమ పథకాలను ప్రజల వరకు తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా, గాంధీభవన్‌లో మాజీ పీసీసీ అధ్యక్షుడు డి. శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు తదితరులు నివాళులర్పించారు.

## మీడియా ముసుగులో
# స్లాటర్ హౌస్‌లు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మీడియా ముసుగులో కొంతమంది స్లాటర్ హౌస్‌లు నడువుతున్నారని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్ వ్యక్తిత్వాలను హననం చేసే దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. మీడియా ముసుగులో దాడి చేస్తే కేసీఆర్ అభిమానులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మీ దాడులకు తాము ప్రతి దాడులు చేస్తే తట్టుకోలేరని చెప్పారు. సూర్యాటపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీడియా ముసుగులో ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్‌లపై అసత్య ప్రచారాలు చేస్తున్నదని కాంగ్రెస్ పైమండిపడ్డారు. ఏడాదిన్నరగా మీడియాని అడ్డం పెట్టుకుని కేసీఆర్‌పై కుట్రలు చేస్తూన్నరని చెప్పారు. తమను ఇబ్బందిపెట్టే వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని, చంద్రబాబు , రేవంత్‌ను చూసి మురుస్తున్న వారిని భవిష్యత్తులో ఎవ్వరూ కాపాడలేరని స్పష్టం చేశారు. పథకం ప్రకారమే బీఆర్ఎస్‌పై దుర్మార్గానికి పాల్పడుతున్నారని చెప్పారు. మీడియా కేంద్రాల ముసుగులో కబేళాలు (స్లాటర్ హౌస్‌లు) నడువుతున్నారని మండిపడ్డారు. తెలంగాణాను ఆంధ్ర నుంచి విడదీశారనే అక్కసుతోనే కేసీఆర్‌పై కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. తమ పిటిషన్లపై ప్రేక్షక పాత్రపోషించే పోలీసులు.. తమపైనే తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. రాజకీయ పార్టీలుగా మేమూ మేమూ తేల్చుకుంటాం. మీడియా అసత్య ప్రచారాలెందుకు. ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ పైనా మీ ప్రేలాపనలు. ఉద్యమం నుంచి వచ్చినోళ్లం కేసులకు భయపడతామా. మహా న్యూస్‌పై దాడి చేశారని మొసలి కన్నీరు కారుస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్‌పై అక్కసుతో అదేపనిగా పెట్టుకొని దాడులు చేస్తున్నారు. నిన్న జరిగింది దాడి కాదు.. నిరసన మాత్రమే. మా సహనానికి పరీక్ష పెట్టొద్దు. మీడియా ముసుగులో మీ ఇష్టం వచ్చిన బూతులు మాట్లాడితే ఎవరు ఊరుకుంటారు. బిన్ లాడెన్ లాగా ఎక్కడ దాక్కున్నా పట్టుకొని మీపని చెప్తాం. సంవత్సర కాలంగా మీ చెంచా గాళ్లు ప్రభుత్వాన్ని పాలిస్తున్నారు. వాళ్లను అడ్డం పెట్టుకుని నడువుతున్న స్లాటర్ హౌసులను వదిలిపెట్టం. మా దాడి వేరే విధంగా ఉంటది. కేసీఆర్‌ది మొదటినుంచి గొప్ప క్షమాగుణం. ఆయన క్షమించినా మేము క్షమించం. భేషరతుగా మహా న్యూస్ యాజమాన్యం కేసీఆర్, కేటీఆర్‌కు క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలన అన్ని రంగాల్లో విఫలమైంది. సాగునీళ్ల విషయంలో ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి అజ్ఞానులు. మంత్రులకు పాలన చేతకాక ప్రతిరోజు కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. సూర్యాపేట జిల్లాలో కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయి. వేసిన విత్తనాలు ఎండిపోతున్నాయి. రైతాంగం అప్పులపాలైతున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పే మాటలు చూస్తే నీళ్లు తెచ్చే పరిస్థితి లేదు. ఏ రాష్ట్రం కూడా ఎన్‌డీఎస్‌ఏ అనుమతుల కోసం ఎదురు చూడదు. రాజకీయ డ్రామాలు ఆపి వెంటనే కన్నేపల్లి పంపులు ఆన్ చేసి రైతులకు నీళ్లు అందించాలి. రైతులను గోస పెట్టి.. మేము మాత్రం సుఖపడుతామంటే ఊరుకోం. ఇకనైనా కేసీఆర్‌పై ఏడువు ఆపి అభివృద్ధిపై దృష్టి పెడితే మంచిదని జగదీష్ రెడ్డి అన్నారు.

# చదువుకు పెద్దపీట వేయాలి

**● విద్యతోటే బడుగుల అభివృద్ధి ● బీసీ గురుకులాలు అదనంగా 119 పెంచాలి ● రాష్ట్రంలో 56 శాతంకుపైగా బీసీల జనాభా ● జనాభాకు తగ్గట్లు బీసీ గురుకుల పాఠశాలలు లేవు ● గత పదేళ్ల కాలంలో 271 బీసీ గురుకుల పాఠశాలలు, కాలేజీలలు మాత్రమే మంజూరు చేసిన గత ప్రభుత్వం ● బీసీల జనాభాకు తగట్లు సరిపోవడంలేదు ● అందుకు గాను ఇంకా అధనంగా బీసీ గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలి ● సీఎం రేవంత్ రెడ్డికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీ గురుకుల పాఠశాలలకు పెద్ద ఎత్తున డిమాండ్ యున్నందున అదనంగా 119 బీసీ గురుకులాల మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత గురుకులాల్లో వసతి సౌకర్యం యున్నచోట 5 6-7-8 తరగతులలో అదనవు సెక్షన్లు ప్రారంభించాలి అన్నారు. దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి గురుకుల సీట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డికి కృష్ణయ్య లేఖ రాశారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఈ క్రింది విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తుంది, పరిశీలించి తగు నివారణ చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

ప్రస్తుతం బి.సి గురుకుల పాఠశాల అడ్మిషన్లకు లక్షల సంఖ్యలో దరఖాస్తులు రాగా వేల మందికిమాత్రమే సీట్లు ఇచ్చారు. ఇంకా లక్షల సంఖ్యలో విద్యార్థులు సీట్లు లభించక ఇబ్బంది పడుతున్నారు. జిల్లాల నుంచి వచ్చి హైదరాబాద్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. బీసీ గురుకుల పాఠశాల అడ్మిషన్ల గురించి రోజు వందలాది మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు అడ్మిషన్లు కావాలని తెలుగు సంక్షేమ భవన్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. తమ పిల్లల భవిష్యత్తు బాగుపడాలని ఆవేదన చెందుతున్నారు. ఇటీవల ఎస్సెస్సీఫలితాల్లో బి.సి గురుకులాల్లో 98 శాతం ఫలితాలు రావడంతో ఎక్కువ డిమాండ్ పెరిగింది. బిసి జనాభా రాష్ట్రంలో 56 శాతంకు పైగా యుంది. జనాభాకు తగ్గట్లు బిసి గురుకుల పాఠశాలలో లేవు. ప్రభుత్వం గత 10 సంవత్సరాలు కాలంలో 271 బీసీ గురుకుల పాఠశాలలో కాలేజీలలో మంజూరు చేశారు. అయితే ఇవి బి.సి లకు జనాభాకు తగట్లు సరిపోవడంలేదు. అందుకు గాను ఇంకా అధనంగా 119 బి.సి గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇంకొక ప్రతిపాదన ప్రభుత్వానికి సూచిస్తున్నాము. ప్రస్తుతం కొనసాగుతున్న బీసీ గురుకుల పాఠశాలలో వసతి - తరగతి గదులు ఉన్నచోట అదనవు సెక్షన్లు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. విద్యార్థుల డిమాండ్ పెద్ద ఎత్తున ఉన్నందున 5-6-7-8 తరగతులకు అదనవు సెక్షన్లు ప్రారంబించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.దీనివలన ప్రభుత్వానికి అదనవు భారం కూడా పడదు. ఒక వేళ ప్రభుత్వానికి వసతి సౌకర్యాలు కల్పించడంలో ఇబ్బందులు ఎదురవుతాయని భావిస్తే ఏయే పాటశాలల్లో అదనవు తరగతులు నిర్వహించడానికి తరగతి గదులు వసతి సౌకర్యం ఉందో గుర్తించి అట్టి గురుకులాల్లో అదనవు తరగతులు ప్రారంబించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ధరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి గురుకుల పాఠశాలలో సీట్లు ఇవ్వాలి. బి.సి కులాల వారు చదువు కోవడానికి ముందుకురారు. ముందుకు వచ్చిన వారిని ప్రోత్సహించాలి. ఆన్ లైన్ ధరఖాస్తు చేసుకోవాలని ప్రకటన ఇచ్చారు. ఆన్ లైన్ లో పెద వారిని, భీద వారిని ఏలా గుర్తిస్తారు. ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న వారిని గుర్తించి అత్యంత పేద వారికి చదువుకొనే అవకాశం కల్పించాలి. బ్రోకర్లను, పైరవీ కార్లను అరికట్టడానికి పోలీసులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. బి.సి జనాభాకు తగట్లు అధనంగా 119 బి.సి గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలి. వసతి - గదులు - సౌకర్యం యున్న చోట 5,6,7,8 తరగతులకు అధనవు సెక్షన్లు ప్రారంభించాలి. చదువుకోవడానికి ముందుకు వచ్చే ప్రతి ఒక్కరికీ సీట్లు ఇవ్వాలి అని కృష్ణయ్య తన లేఖలో పేర్కొన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 30 జూన్ 2025

suryaeditpage@gmail.com

## మెరుపు చుక్క



అబ్బబ్బా నీకెన్ని పేర్లు
ఏ పేరు విన్నా
గుండెలో దడదడ
వెన్నులో గజగజ
ఒక్కరికి ఒకే ఛాన్స్
మెరుపులా వచ్చే చుక్క
నువొక స్నాప్ చాట్ లెక్క
నీకు సిగ్గు ఎక్కువ
నువ్ తొంగి చూసినా
భరించలేని బాధే
రావడమే కాని
పోయేదారి తెలవదు
నీకెన్ని అందమైన పేర్లో
చావు మరణం
నిష్క్రమణ విరమణ
అంత్యము మృత్యువు
అందరికీ వయసయిపోతుంది
నీకెందుకో నిత్య యవ్వనమే

**బొల్లం బాలకృష్ణ, 9989735216**

## నువ్వు లేక నేను లేను




నీ నయనాల బాసలు
నాలో కోటి ఆశలు రేపాయి
నీ దరహాసపు భాషలు
నాలో భావుకతను నింపాయి
నీ తియ్యని పలుకులు
నా మది వీణను మీటాయి
నీ చిలిపి చేష్టలు
నాకు ఇష్టాలుగా నిలిచాయి
నీ రూప లావణ్యం
నను మంత్ర ముగ్ధున్ని చేసింది
చివరకు నా మనసు
ఓ మాట చెప్పింది...
నువ్వు లేక నేను లేనులేనని...

**కయ్యూరు బాలసుబ్రమణ్యం**
**9441791239**

## అందమైన వర్ణన..!!



గలగలా పారే సెలయేరుకు
ఆ ఒంపుల హొయలెంతో అందం
నలుపు వర్ణపు కురుల మధ్య
వాలిపోయిన నెలవంకే అందం
వసంత రుతువుకు వన్నెతనిచ్చే
ఆ కోయిల పాటెంతో అందం
నిశీధిలో విప్పారిన పుష్పానికి
జాబిలి వెలుగెంతో అందం
మధుర లలాట పలకం పైన
తీయని తెలుగు మాటెంతో అందం
చిక్కటి చీకటి మధ్యన వెలిగే
మిణుగురుల తేజోమయమెంతో అందం
చెలి నవ్వుకు పూసిన పువ్వులా
మెరిసే ఆ నగుమోమే అందం
చేయి చేయి కలుపుకుని
చేదోడుగా నడిచిన స్నేహమే అందం
పాడి పంటతో పచ్చగా మెరుస్తూ
పొద్దు పొడుపై పుట్టిన పల్లే అందం
నిండుగా నీటితో అలలు అలలుగా
తొనికిసలాడే తటాకమెంతో అందం
నవ్వుతూ హాయిగా సాగిపోతూ
స్వచ్ఛదనంతో వెలిగే జీవితమే అందం
అందాన్ని అందంగా పోల్చుతూ
అందమైన వర్ణన ఇంకెంతో అందం
మధురమైన సుమధుర స్వప్నం
నిజమైతే ఎంతెంతో అందం

**-నరెద్దులరాజారెడ్డి**
**సెల్ : 9666016636**

## నది



ఒడ్డున కూచుని చూస్తే
కలను దాచుకోని ఎద లా,
అల కు నోచుకోని ఆ నది
నిశ్చలం గా..
బడలిక నొందిన మహా వృక్షంలా,
కదలిక ఎరుగని సజీవ చిత్రంలా
నిమ్మళంగా...
ఆ ఒడిని తాకి చూస్తే
కాంతిని మించిన పరవళ్ళ తో,
నిత్య చేతనత్వపు ఆనవాళ్లతో,
బుద్ధుడి నవ్వులా...
వెన్నెల నావ లా...

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
944083693

## కాగితం పడవల పండగ !!



వినువీధి నుండి వాన పడుదే
ఆలస్యం !
వీధి కాలువలన్నీ బాలలు చేసిన
కాగితం పడవలతో కోలాహలం
పైన వాన మబ్బులు
కింద కాగితం పడవలు !
పైన ఉరుములు
కింద పిల్లల అరుపులు !
పైన మబ్బులు తేలిపోతున్నాయి
కింద కాగితం పడవలు కాలువలో
తేలిపోతున్నాయి
కాగితం పడనలే
నీట పడగానే ప్రాణం వచ్చినట్లే
పరుగులే పరుగులు
బాలల ప్రత్యేక పండగ
కాగితం పడవల పండగ !

**కందాళై రాఘవాచార్య ,**
**8790593638**

# క్షీరసాగర మథనం, మోహినీ కూర్మావతారాలు, దేవాసుర యుద్ధం

## శ్రీ మహాభాగవత కథ-42





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

కం ॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై

విష్ణువు పాలకడలిని మథించడం, కూర్మాకృతిలో మందర పర్వతాన్ని కవ్వంగా మోయడం, మోహినీ అవతారం ఎత్తడం, దేవతలకు అమృతాన్ని పంచడం లాంటి భగత్కథా విశేషాలన్నీ వీనులవిందు కలిగించేవే! క్షీరసాగర మథనం పూర్వరంగంలో, రాక్షసులు పెట్టే బాధలు పడలేక దేవతలు బ్రహ్మదేవుడి దగ్గరికి పోయి మొరపెట్టుకున్నారు. బ్రహ్మదేవుడప్పుడు పరమపురుషుడిని ధ్యానించి, అందరం ఆయన శరణు వేడుదాం అన్నాడు. బ్రహ్మ వారిని తీసుకుని ఆయన దగ్గరికి వెళ్లి, అదృశ్యరూపుడై వున్న శ్రీహరికి నమస్కరించి, ఆయన్ను ప్రార్థించాడు. విష్ణువు ఆయన్ను అనుగ్రహించి ప్రత్యక్షమయ్యాడు. విష్ణువు దివ్యమంగళ విగ్రహాన్ని దర్శించిన బ్రహ్మ, ఈశ్వరుడు, దేవతలు ఆయనకు నమస్కారం చేసి స్తోత్రం చేశారు. వారి స్తోత్రానికి భగవంతుడు ఆనందించాడు. వారంతా వచ్చిన కారణం గ్రహించాడు.

అప్పుడు నెలకొన్న పరిస్థితుల కారణంగా దేవతలు, దానవులతో స్నేహంగా వుండి, అమృతోత్పాదన ప్రయత్నాన్ని చేయడం మంచిదన్నాడు విష్ణుమూర్తి. అమృతం తాగిన వారికి ఆయవు పెరిగి మృత్యువు వుండదని చెప్పాడు. పాల సముద్రంలో రకరకాల తృణాలు, లతలు, ఔషధాలు వేసి, మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకిని కవ్వపు తాడుగా చేసి, తన సహాయంతో సముద్ర మథనం చెయ్యమన్నాడు. దానివల్ల ఫలితం కలుగుతుందని చెప్పాడు.

ఇలా చెప్పి భగవంతుడు అంతర్ధానమయ్యాడు. ఇలా విష్ణువు చెప్పడంతో దేవతలు రాక్షసులకు స్నేహ హస్తం సాచి, బలిచక్రవర్తిని మంచి చేసుకున్నారు. దేవ-దానవులకు మధ్య సంధి వాతావరణం నెలకొన్నది. ఇరువురి మధ్య ద్వేషభావం వద్దనుకున్నారు. దేవదానవులిద్దరికీ బలి చక్రవర్తే రాజన్నాడు ఇంద్రుడు. అప్పుడు చిన్నగా ఇంద్రుడు అమృతం కొరకు సముద్రాన్ని మథించే ఉపాయం చెప్పాడు. రాక్షసులను ఒప్పించాడు. అంతా కలిసి ఐకమత్యంగా మందర పర్వతం దగ్గరికి వెళ్లారు.

దేవదానవులు పరస్పరం హెచ్చరికలు చేసుకుంటూ, ఆ పర్వతాన్ని పైకి లేపి, సముద్రం దగ్గరికి చేర్చే ప్రయత్నం చేశారు. అయితే శక్తి చాలని కారణంగా అది నేలమీదికి ఒరిగింది. చాలామంది ప్రాణాలు కోల్పోయారు. వెంటనే దేవతలు తమకు సహాయం చేస్తానన్న శ్రీహరిని తలచుకోవడంతో ఆయన ప్రత్యక్షమయ్యాడు. భయపడవద్దని అంటూ, కొండను బంతిలాగా పట్టి ఆడించాడు. గరుత్మంతుడు శ్రీహరిని, పర్వతాన్ని మూపున దాల్చి సముద్రం ఒడ్డున దించాడు. అప్పుడు దేవతలు వాసుకిని ప్రార్థించి, ఆయన్ను కవ్వపు తాడుగా చేసి, క్షీరసాగరన్ని కలశంగా చేశారు. మథనానికి సిద్ధపడ్డారు. రాక్షసులు వాసుకి పడగలను, దేవతలు తోకను పట్టుకున్నారు. సంతోషంగా చిలకడం ప్రారంభించారు. అప్పుడు, కొంద అడుగు భాగంలో కుదురు లేకపోవడంతో బరువున్న పర్వతం సముద్రంలో మునిగిపోయింది. ఇది గమనించిన శ్రీహరి సముద్రంలోకి దిగాడు. ఒక మహాకూర్మంగా మారిపోయాడు.

తాబేలుగా మారిన శ్రీహరి ముత్తెపు చిప్ప మాదిరిగా జలరాశిలోకి ప్రవేశించాడు. వాసుకితో పాటుగా మందర పర్వతాన్ని అవలీలగా ఎత్తాడు. వెంటనే సురలు, అసురులు ఉమ్మడిగా సముద్రాన్ని మథించసాగారు. వాసుకి శరీరంలో నుండి విషాగ్ని కీలలు విపరీతంగా పుట్టాయి. అతడి నోట్లో నుండి భయంకరమైన శబ్దాలు వచ్చాయి. సముద్రంలోని జీవరాశులు ఆర్తనాదాలు చేశాయి. వాసుకి తల, తోకను వదలకుండా దానవులు, దేవతలు చిలకడం కొనసాగించారు. కాసేపటికి అల్లకల్లోలంగా వున్న పాల సముద్రం నుండి అగ్నిజ్వాలలతో కూడిన హాలాహలమనే విషం పుట్టింది. ఆ మహా విషం ఆకాశానికి పొంగింది. అన్ని దిశలకూ, అన్నిలోకాల్లోకి ఎగబాకింది. పాతాళానికి చేరుకుంది. అకాలంలో ప్రపంచానికి విలయం వచ్చినట్లుగా అయిపోయింది. చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అప్పుడు బ్రహ్మాది దేవతలు కైలాసానికి వెళ్లి శివుడి శరణు జొచ్చారు. పాల సముద్ర మథనంలో పుట్టిన కాలకూట విషమైన హాలాహలాన్ని లాఘవంగా గ్రహించి, ప్రాణికోటిని బతికించమని ప్రార్థించారు.

అప్పుడు, శివుడు తన ప్రియ సతితో, హాలాహలాన్ని అణచి వేసి, ప్రాణికోటిని రక్షిస్తానని అన్నాడు. ఆమె అంగీకారంతో, దేవతల జయ-జయ ధ్వానాల మధ్య, శివుడు తన చేతిని చాచి కాలకూట విషాన్ని పట్టుకుని, ముద్దగా చేసి, నేరేడు పండులాగా విలాసంగా మింగాడు. దాన్ని లోపలికి పోనివ్వకుండా తన కంఠబిలంలో నిలుపుకున్నాడు. ఆ భాగం నల్లగా మారిపోయింది. దేవదానవులు తిరిగి పాలసముద్రాన్ని మథించడం మొదలుపెట్టారు.

పాల సముద్రంలో నుండి మొదలు కామధేనువు పుట్టింది. దేవమునులు దాన్ని తీసుకున్నారు. తరువాత ఉచ్చైశ్రవమనే గుర్రం పుట్టింది. దాన్ని బలి చక్రవర్తి తీసుకున్నాడు.

ఆ తరువాత తెల్లటి ఐరావతం అనే ఏనుగు ఉద్భవించింది. అటు పిమ్మట కల్పవృక్షం, అప్సరసలు, చంద్రుడు, లక్ష్మీదేవి పుట్టారు. లక్ష్మీదేవి, శ్రీహరి ఒకరినొకరు చూసుకున్నారు. తాను నివసించడానికి తగిన మందిరంగా శ్రీహరి వక్షస్థలాన్ని చూసింది లక్ష్మీదేవి. లక్ష్మీనారాయణులిద్దరూ ఒకరినికరు మనసారా చూసుకున్నారు. లక్ష్మీదేవిని శ్రీహరి తన వక్షస్థలంలో ధరించాడు. అనంతరం పాలకడలిని చిలకగా వారుణి అనే కన్య, ధన్వంతరి అనే దివ్య పురుషుడు ఉద్భవించారు. విష్ణువు అంశతో జన్మించిన ధన్వంతరి వైద్యశాస్త్ర నిపుణుడు, ఆయుర్వేది, దేవతలకు వైద్యుడు. అతడి చేతిలో అమృత కలశం వున్నది.

ధన్వంతరి చేతిలోని అమృత కలశాన్ని చూసిన అసురులు విజృంభించి దాన్ని అందుకున్నారు. దాన్ని వారు అపహరించారు. దేవతలు శ్రీహరికి మొరపెట్టుకున్నారు. దేవదానవుల మధ్య అమంగళకరమైన కలహం బయల్దేరింది అమృతం కోసం. అప్పుడు విష్ణుమూర్తి మోహినీ రూపాన్ని ధరించి అక్కడ కనబడగానే రాక్షస వీరులు చూసి పరవశించారు. దేవతలకు, తమకు అమృతాన్ని పంచుకోవడంలో పేచీ వచ్చిందని, కాబట్టి దాన్ని సక్రమంగా పంచిపెట్టమని అడిగారు ఆమెను. ఆ అమృత కలశాన్ని దానవులు ఆమె చేతికి ఇచ్చారు. తాను పంచిన విధంగా అంగీకరించాలని నిబంధన విధించింది. దానికి వారు ఒప్పుకున్నారు. అప్పుడు మోహిని, దేవతలను ఒక పంక్తిలోను, దానవులను వేరే పంక్తిలోను కూర్చోబెట్టింది. రాక్షసులను వంచిస్తూ అమృతాన్ని దేవతలకు పోయసాగింది. మోహిని చూపులకు వశమైన దానవులు చూస్తూ వూరుకున్నారు. రాహువు అనే రాక్షసుడు దేవతాసమూహంలోకి ప్రవేశించి అమృతాన్ని పానం చేశాడు. సూర్య-చంద్రులు మోహినికి సైగ చేయగా, నారాయణుడు అతడి శిరస్సు ఖండించాడు. అమృతం తాగిన కారణాన ఆ శిరస్సు అమరత్వాన్ని పొంది అలా పడిపోయింది. బ్రహ్మ అ అరాహువు శిరస్సును ఆకాశవీధిలో ఒక గ్రహంలాగా నిలబెట్టాడు. ఆ రాహుగ్రహమే సూర్య-చంద్రులను గ్రహణం నాడు పట్టుకుంటుంది. మొత్తం మీద అమృతం మొత్తాన్ని ఒక్క బొట్టు కూడా మిగల్చకుండా, దేవతలకు మోహినీ ఆకారంలో పంచిన శ్రీహరి, తన నిజ రూపాన్ని ధరించాడు.

అమృతం దక్కక పోవడంతో కోపించిన దానవులు దేవతలమీదికి యుద్ధానికి వచ్చారు. ఒకవైపు బలి చక్రవర్తి, మరోవైపు దేవేంద్రుడు వారి-వారి గణాలకు నాయకులయ్యారు. ఇరుపక్షాల వారు యుద్ధ సన్నద్ధులయ్యారు. ఇరు పక్షాలలోని వీరులు ఒకరినికరు ఢీకొన్నారు. పోరు అతి ఘోరంగా జరిగింది. ఇంద్రుడు, బలి చక్రవర్తి ముఖా-ముఖి పోరాడారు. ఒకరిమీద ఇంకొకరు అస్త్రశస్త్రాలను ప్రయోగించుకున్నారు. బలి చక్రవర్తి నాయకత్వంలో రాక్షసులు మాయా యుద్ధం చేశారు. అలా భీకర యుద్ధం జరుగుతుంటే, రాత్రి-పగలు అనే తేడా తెలియకుండా పోయింది. ఎప్పటిలాగే దేవతలు శ్రీహరిని వేడుకున్నారు.

అప్పుడు శ్రీహరి అక్కడికి వచ్చాడు. ఆయన వచ్చేటప్పటికి రాక్షస మాయలన్నీ నిరర్థకమైపోయాయి. ఇంద్రుడికీ, బలి చక్రవర్తికీ మధ్య కాసేపు మాటల యుద్ధం కూడా జరిగింది. ఒకరినొకరు నిందించుకున్నారు. ఎంతో కాలం సాగిన ఆ యుద్ధంలో చివరకు దేవతలదే పైచేయి కాసాగింది. వారు శత్రు పక్షంవారిని గెల్వసాగారు. ఆ సమయంలో బ్రహ్మ పంపగా నారదుడు అక్కడికి వచ్చి ఇక రాక్షస సంహారం చాలని, యుద్ధాన్ని ఆపమని దేవతలతో అన్నాడు. యుద్ధం ఆగిపోగా, దైత్యులు, దానవులు బలి చక్రవర్తిని తీసుకుని వెళ్లిపోయారు.

(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,
ణమఠం ప్రచురణ ఆధారంగా)

## "సంతోషాల గాలిపటం" బాలల కథలు




బాల్యం అనగానే కమ్మటి కథలు వింటూ ఆనందిస్తూ ఆశ్చర్యపోతూ "ఊ కొట్టడం" తదుపరి "ఆ తర్వాత" అంటూ నిద్రలోకి జారుకోవడం పిల్లలకు అలవాటు .కథలు వినడం వాళ్లకు ఒక వరం లాంటిది. పిల్లల కథలు పిల్లలని కాదు పెద్దవాళ్ళని కూడా ఆకట్టుకుంటాయి. బాలల కథలు పెద్దలు పిల్లలు ఇద్దరు చదివితేనే వాటి ప్రయోజనం సిద్ధించేది.

బాల సాహిత్యం చదవడం సులభమైనది. రాయడం అంత సులువు కాదు. ఒక్కో రచయి-ుత ఒక్కో శైలిని ఎంచుకుంటారు. నీతి కథలు, హాస్య కథలు, చారిత్రక కథలు, జంతువుల కథలు ఇలా పిల్లల్ని ఆకట్టుకు నేందుకు తెలుగు సాహిత్యం ఉంది. ఏదో ఒక మంచిని కథ ద్వారా బోధించాలన్నదే అందరి ఆశయం .జొన్నలగడ్డల శ్యామల గారు రాసేటటువంటి కథలో ఒక ప్రత్యేకత ఉంది. నేటి కాలం పిల్లలకు సరిపోయేటటు వంటి కథలు రాయడం రచయిత్రికి వెన్నతో పెట్టిన విద్య. నేటి కాలం పిల్లలు చాలా చురుకైన టువంటివారు. తెలివితేటలు కూడా ఎక్కువ ప్రదర్శించేతత్వం అవగాహన శక్తి వీటన్నిటితో పాటు, ప్రపంచంలో జరుగుతున్నటువంటి విషయాలన్నీ కూడా అవసరమైనవే. పిల్లలకి అవసరమైన మంచి చెడుల మధ్య తేడాను నేర్పించే కథలు శ్యామల గారు రాయడం గొప్ప విషయం .

రచయిత్రి రాసిన కథలో సాహసాలు ఎలాంటి మలుపులు ఉండవు. పిల్లలలో ఉన్న విచక్షణ మేలుకోల్పడానికి కావలసిన విషయం మాత్రం ఉంటుంది. అంతేకాకుండా విలువలు నేర్పే అంశాలుంటాయి. అది స్నేహమైనా అసూయను వదులుకోవడమైన పర్యావరణాన్ని ప్రేమించడం ఏదైనా కావచ్చు.

"కాగితం విలువ" అనే కథలో కాగితాలను వృధా చేయకూడదని, కాగితం చెట్ల నుండి తయారవుతుందని, వృధా చేస్తే ఎక్కువ చెట్లను నరికి వేసి కాగితాలు తయారు చేయాలని వస్తుందన్న విషయాన్ని ఈ కథలో రచయిత్రి తెలిపే ప్రయత్నం చేశారు. పేపరును పొదుపు చేయడం ఈ కథ ద్వారా విద్యార్థులకు తెలుస్తోంది.

మరో చక్కటి కథ "పాకెట్ మనీ". ఈ కథలో పిల్లలకు తల్లి దండ్రులు ఇచ్చే పాకెట్ మనీతో ఆరోగ్యానికి కీడు చేసే తినుబండారాలు తినకూడదని ఆ డబ్బుతో కష్టాల్లో ఉన్నటువంటి స్నేహితులను ఆదుకోవచ్చు అనే చక్కటి నీతిని తాతయ్య పాత్ర ద్వారా రచయిత్రి జొన్నలగడ్డ శ్యామల గారు అందించిన విధానం చాలా బాగుంది. విద్యార్థులకు డబ్బులు పొదుపు చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ఆలోచన చెప్పకనే చెప్పారు . ఈ కథ అత్యంత ఆసక్తిగా ఉంది.

"కొత్త సంవత్సరం వేళ" కథలో నిర్ణయాలు తీసుకుని ఒకటి రెండు రోజులు మాత్రమే పాటించి వదిలేయకుండా వాటిని ఎప్పటికీ అమలు పరిస్థితి మంచి ఫలితం ఉంటుంది. లోటు పాట్లు తెలుసుకొని వాటిని దిద్దుకోవడం పిల్లల చేతుల్లోనే ఉంది అనే నగ్న సత్యాన్ని ఈ కథ ద్వారా రచయిత్రి అందించే ప్రయత్నం చేశారు. చక్కటి కథ ఇంకా మిగిలిన కథలు మార్పు, చెట్టే ఆదర్శం, ఉడత పాఠం, స్నేహం తీరు, చెట్టు, పుట్టినరోజు, రైతే రాజు, సమ భావన ,కొండ మనకు అండ మొదలగు కథలన్నింటిలో మంచి ఆలోచనలతో కూడిన విద్యార్థులలో మార్పు వచ్చే విధంగా కథలు రచయిత్రి రాశారు. ఇందులోని మొత్తం కథల సంఖ్య 30. ప్రతి కథలో ఆ కథను స్ఫురించే చక్కటి చిత్రం చాలా బాగుంది.

రచయిత్రి రాసిన ఈ కథల పుస్తకంలో నేటి కాలపు విద్యార్థులకు ఎంతో మేలు చేసే విధంగా చక్కటి పాత్రలతో విద్యార్థులకు మంచి విషయాలు స్ఫురణకు వచ్చే విధంగా కథలను తీర్చిదిద్దిన విధానం చాలా బాగుంది. రచయిత్రి రచనా శైలి కొత్త దనాన్ని కలిగిందన్నది అతిశయోక్తి కాదు. ఇలాంటి కథలు తప్పనిసరిగా ప్రతి విద్యార్థి చదవాల్సిందే. విద్యార్థులు మారాలని వారిలో మార్పు రావడం కోసం మంచి ఆలోచనలతో రచయిత్రి కథలను రాయడం అభినందనీయం.

పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య:95 పుస్తకం వెల: 150రూ .పుస్తకముఖ చిత్రం అందంగా తీర్చిదిద్దారు. ఇలాంటి పుస్తకాలు నేటి సమకాలిన పిల్లలకు మరిన్ని రచయితలు చేరవేయాలని కోరుకుంటూ అభినందనలు .

**పుస్తక సమీక్షకులు: , యాడవరం చంద్రకాంత్ గౌడ్**
**9441762105**

## పుస్తకాల తోటలో (45)

**డా: అమ్మిన @ 77298 83223**




బహుభాషామణి ఆదిలాబాద్ బాలసాహితీ సిరి శ్రీమతి అరుణ బట్టువార్ కలం నుంచి వెలువడిన "ఆకుపచ్చని కథలు" పిల్లల కథల సంపుటి పేరు చూడగానే ఇవి పర్యావరణ సంబంధిత కథలు అనిపిస్తుంది కానీ పిల్లల మనోవికాసానికి అవసరమైన అన్ని అంశాల కథలు మేళవించి అందించారు అరుణ,

ఇందులోని మొత్తం 33 కథలు పిల్లలకు ఆసక్తిని ఆనందాన్ని అందిస్తూ సాగాయి..

సాయం చేయడానికి పెద్ద చిన్న అనే వయోభేదం లేదని అవసరం సమయం బట్టి ఎవరు ఎవరికైనా సాయపడగలరు అనే సత్యాన్ని చెబుతూ పొరుగువారికి సాయం చేయడంలోని సంతృప్తి ఆనందం గురించి చక్కగా వివరించిన "సహాయం" కథలో చిన్న కోతి పెద్ద ఏనుగుకు ఎలా సాయం చేసిందో చదవవచ్చు.

పావురంతో స్నేహం చేయడానికి కాకి తన రంగు మార్చుకొని చేసిన "కపట స్నేహం" తాలూకు కథ తో పాటు అడవి యొక్క గొప్పతనాన్ని అది మనుషులకు ఎంతగా ఉపకరిస్తుందో చెబుతూ అడవిని అంతంచేసే దొంగల మనసుల్లో మార్పు తెచ్చిన "మధిర మార్పు" కథ, ఇందులో ఉన్నాయి.

పిల్లలకు ప్రేమానురాగాలు సరి సమానంగా పంచడంలో తల్లితండ్రుల పాత్ర గురించి తెలుపుతూ..

పసి హృదయాలను గాయపరచకుండా వారి ఇష్టాలు తెలుసుకొని మసులుకోవడంలోని లాభం గురించి ఎంతో చక్కగా చెప్పిన కథ "అలక",

డబ్బు కన్నా ఆరోగ్యం మిన్న అనే చక్కని నీతిని వివరిస్తూ గంగా సింగ్ లోని పిసినారి గుణాన్ని అతని భార్య ఎలా తొలగించిందో తెలిపే కథ "మార్పు" అందరం చదవాల్సిందే..!

నేటి యువతలో వ్యవసాయం పట్ల ఆసక్తి కలిగించి అందులోని విలువలు గురించి బాల్యం నుంచే వివరించి చెప్పాలి అనే మంచి ముందుచూపు ఆలోచనతో వ్రాసిన విలువైన కథ "రైతన్నేరా రారాజు", కష్టపడటానికి వయసుతో పనిలేదు , మన కష్టమే మనలను రక్షిస్తుంది అనే మంచి నీతిని తెలిపే కథ "కరిగిన హృదయం"

మంచి స్నేహం అనే పాలకుండలో విషపు చుక్కలు చెప్పుడు మాటలు అనే విలువైన విషయం చాటిన మంచి కథ "చెలిమి", దీనిలో గొర్రెపిల్ల మేకపిల్ల మధ్య తలువులు పెట్టిన నల్ల కుక్కకు వాటి యజమాని సాంబయ్య ఎలా బుద్ధి చెప్పాడో తెలియాలి అంటే ఈ కథ విధిగా చదవాలి.

పిల్లలకు నచ్చే నవ్వులు పూయిస్తూ హాయిగా సాగిన కథ "మతిమరుపు మాణిక్యం", తోపాటు, మనిషికి ఉండాల్సింది అన్ని గుణాల కన్నా మిన్న అయిన పశ్చాత్తాప గుణం గురించి వ్రాసిన మరో మంచి కథ "పశ్చాత్తాపం" లో సూరమ్మకు కష్ట కాలంలో చేసిన సాయం ద్వారా ఆమెలో కలిగిన మార్పు ద్వారా చెడ్డ వాళ్లకు సైతం మేలు చేసి మార్పు తేవచ్చు అనే మంచి విషయం బోధించిన కథ ఇది.

ఇలా ఇందులోని ప్రతి కథ ఒక విలువను సంతరించుకుని ఉన్నాయి కథల్లోని విషయాలు పాత్రల పేర్లు అన్ని చక్కగా ఆధునిక సమాజానికి సరిపోయేలా ఉండి వర్తమాన బాలలకు హత్తుకునేలా ఉన్న ఈ కథల్లో ని భాష, సంభాషణలు, గ్రాంధికంలో కాక సరళ వాడుక భాషలో ఉంటే పిల్లలకు ఈ కథలు మరింత దగ్గర కాగలవు. అలాగే పాల బువ్వలో రాతి రవ్వలలా అక్షర దోషాలు భాషరాని పసిపిల్లలకు మరింత అయోమయం చేసే ప్రమాదం ఉంది, ఇవి మినహా ఈ పుస్తకం ఎంతో చక్కని విలువలు గల మంచి కథల కానుక అనడంలో అతిశయం లేదు.

ఆకు పచ్చని కథలు (పిల్లల కథలు) పేజీలు:92, వెల: అమూల్యం, ప్రతులకు: అరుణ బట్టువార్, ఆదిలాబాద్, సెల్: 9963806368.

## విశ్వంలో మౌనంగా మాట్లాడేదే "శూన్యం"



మనసుతో, మాటతో, మనసులో మాటతో ఓ నిజాన్ని ఆరాధించి , అక్షరంలో ప్రతిష్ఠించి ఓ ఆలోచన రగిలించి సాహిత్యాన్ని శాస్త్రీయంగా, శాస్త్రీయతను సాహిత్యంలో చిత్ర, విచిత్రంగా విస్మయం కలిగేలా కవిత్వం చెప్పగలిగిన ప్రతిభ కలిగి ఆధునిక తెలుగు సాహిత్యాన్ని ఓ కొత్త కోణంలో నడిపించాలన్న ఆత్మవిశ్వాసం గల యువకవి ఫిజిక్స్ అరుణ్ కుమార్.వృత్తి రీత్యా ఫిజిక్స్ బోధిస్తున్నా మనసు రీత్యా పుట్టే ఆలోచనలన్నీ సృష్టిలో గొప్పదైన సత్యాల వైపు పయనించే మార్గంలో ఎదురైనా ఎందరో మహానుభావులైన గాంధీ, వివేకానంద, అంబేద్కర్, సి.వి.రామన్, ఐన్ స్టీన్, భగత్ సింగ్, చేగువేరా, కాళోజీ, శ్రీ శ్రీ, ఇలా ఎందరినో పలు రంగాల్లో గొప్పవారి ఆలోచనలను ఆలోచించడంలో కలిగిన తన సొంత భావాలను కవితలరూపంలో వ్రాయడం అలవాటుగా మార్చుకున్నాడు. తన కంటి ముందు కనిపించిన ప్రతి సమస్య లోతుకెళ్లి దాని వెనుకున్న చరిత్రను వెదకడంలో విజయం సాధించాడు. దాని ఫలితమే ఈయన వ్రాసిన "శూన్యం" కవితా సంపుటి.ఈ పుస్తకాన్ని భారత దేశంలో నోబెల్ బహుమతి పొందిన సాహిత్య రంగానికి చెందిన రవీంద్రనాథ్ ఠాగూర్, భౌతిక శాస్త్రానికి చెందిన సి.వి. రామన్ లకు అంకితం ఇవ్వడంలోనే అర్థం చేసుకోవచ్చు ఆ ఇద్దరి ప్రభావం మనసుపై ఎంతగా ఉందో! భిన్న రంగాలుగా కనిపించే వీరి సిద్ధాంతాలను, ఆలోచనలన్నీ రెండిటినీ కలబోసిన ఓ కొత్త ఆలోచనతో ముందుకు నడచిన అరుణ్ కుమార్ పయనం ప్రశంసనీయం.అలాగే ప్రపంచాన్ని అర్థం చేసుకోవల సిన పలు ముఖ్యమైన రంగాల ప్రముఖుల జీవిత చరిత్రలను చదివిన మూలంగా కుల, మత, వర్గ ,ప్రాంత రహితంగా మానవ జీవితంలో ముఖ్యమైన అంశాలపై పట్టు సాధించాలన్న లక్ష్యం ఈయన కవితల్లో కనిపిస్తుంది. మనిషి జీవితంలో మనసు ప్రాధాన్యతను తెలిపే ప్రతి సున్నితమైన విషయంలోనూ జ్ఞానం,విజ్ఞానం పట్ల అవగాహన రావడం ఈ కవితల్లో గమనించవచ్చును. తను తొలిగా వ్రాసిన 58 కవితల్లో చాలా వరకు ఓ తాత్వికత మరియు హేతుబద్ధతతో కూడిన కవితలని చూడవచ్చు.కొన్ని విలువల్ని యెత్తి చూపుతూ రాబోయే తరాలకు బోధించే దిశగా సాగాయి. మనిషి జీవితంలో బాల్యం గొప్ప విలువైన జ్ఞాపకం మరియు తరగని ఆస్తి లాంటిది. "అసూయ, కోపం, స్వార్థం లేని పసిప్రయం ఎంత బాగుందో..../ మళ్ళీ మళ్ళీ రాని బాల్యం ఎంత బాగుందో...నా మనసేమో మళ్ళీ ఓ సారి రమ్మంటోంది"....అన్న వాక్యాల్లో అనుభవం సుమారుగా ప్రతివారిని తాకుతాయి..

ఏదైనా కొత్త విషయాన్ని మనం గురువు నుండి తెలుసుకుంటాం.అలాగే గురుబలం కలిగిన ఏన్నో విషయాల నుండి ఎంతో నేర్చుకుంటాం..అదే విషయాన్ని "అయస్కాంత దిక్సూచి" కవితలో చూస్తాము. ఆధునిక సమాజపు ఆత్మగా అజ్ఞానపు అంధకారాన్ని తరిమే అర్హత గల ఆశయాల వారధి లో నిజాయితీకి నిర్వచనం గురువు...తనకు తాను ప్రకాశించే ఫిజిక్స్ గురువు..మానవీయత మరో కోణం గురువు..

అదే విధంగా జీవితం గురించే ఓ కవితలో పారిపోవడం, చనిపోవడం కాదు..మళ్ళీ మళ్ళీ ప్రయత్నం చేయి...ఈ ప్రపంచాన్ని పట్టించుకోవద్దు.భవిష్యత్ తరాలకు నీవే భానుడవు...అని చెప్పడంలో ఓ అభయం కనిపిస్తుంది.

అందరి కవులు లాగే ఆధునిక కవిత్వాన్ని ఆలోచించేటప్పుడు శ్రీ శ్రీ గుర్తుకు రాకపోడుఎవరి స్థాయికి తగినట్లుగా వారు వ్రాయకుండ ఉండలేరు. "శ్రీ శ్రీ రెండక్షరాల శిఖరం....సూర్య చంద్రుల సంగమం...అలంకార, ఆధిపత్య మధ్య బందీగా ఉన్న తెలుగు వెలుగుని సామాన్యుల జీవనంలో జీవంగా మారిన అక్షర రాకెట్"...

దేశ భక్తి పునాదిగా సాగిన "మన.రాజ్యాంగపుగుండె శబ్దం...." అనే కవితలో గౌతమ బుద్ధుడు, గాంధీ మహాత్ముడు నా దేశ వారసత్వం/రామేశ్వరం వీధుల సాక్షిగా కలాం మీకు సలాం....ఈ వాక్యాల్లో దేశం కనిపిస్తుంది.మన తెలుగు వెలుగు అనే కవితలో భాష గొప్పదనాన్ని చెప్పు సందర్భంలో "పోటీ ఏదైనా తెలుగు భావాన్ని గెలిపిద్దాం" అనే వాక్యం వెనుక భాష బతికితేనే భావం బతుకుతుంది అనే అర్థం దాగుంది.

దేశానికి వెన్నుముక రైతు పక్షాన ఓ పౌరుడిగా బాధ్యత వహించే పర్వంలో నేను సైతం అనే పదాన్ని కవితా శీర్షికతో రైతుదేవోభవ అనే కొత్త నినాదాన్ని అందించి రైతు జీవితాలని, కష్టాలని ఆలోచించే విధంగా ఈ కవిత సాగింది.

ఫిజిక్స్ పరిభాషలో కొన్ని పదాలను వాడి కవిత్వాన్ని కొత్త అందంలో మనసులో ముద్ర పడేలా చేయడంలో బాగుంది. నిశ్శబ్దంగా మండటం నేర్చుకో , నా గుండె లోలకమై, విప్లవ క్షిపణుల వికిరణాలు లాంటి శీర్షికలు ఆకర్షణీయంగా ఉన్నాయి. శూన్యమే సత్యం , అనంతం దాని నైజం...అంటూ తన సాపేక్ష సిద్ధాంతంలో ఫిజిక్స్ లో ఫిలాసఫీ, ఫిలాసఫీ లో పోయెట్రీ అంటూ ఓ కొత్త ఆలోచన అందరిలో పుట్టించడం ఈ కవితా సంపుటి ప్రత్యేకత.

ఈ పుస్తకానికి పేరుకి అర్హత సాధించిన కవిత శూన్యం. ఈ కవితలో " బతకడం కోసం రాసినవి కొన్ని.. బతుకంటే ఏమిటో చెపుతూ రాసినవి కొన్ని...చచ్చాక బ్రతికుండేలా రాసినవి కొన్ని...ఎప్పటికీ చావులేని రాతలు కొన్ని..." అంటూనే జీవితంలో మిస్టరీ, లిటరేచర్, జ్ఞానం, అజ్ఞానం, ప్రశ్న,జవాబు, ఆలోచన, అన్వేషణ, స్వప్నం, మరియు సత్యం నేపథ్యం గా సంపూర్ణ కవిత్వాన్ని , ఆ పరిమళాన్ని పాఠకులకు పంచాలని తపన కనిపిస్తుంది.

అలాగే మనిషి నుండి భూమికి సమస్యలు, మనిషి నాశనం చేస్తున్న ప్రకృతిని, రాబోయే కాలంలో భూమిని, మనిషిని అక్షరాలతో అంచనా వేసి నేటి మనిషిని హెచ్చరిస్తూ గ్లోబల్ వార్మింగ్, బ్లాక్ హోల్ కవితలో తన భావాలను వెల్లడించారు.

ఈ విధముగా పోతుల అరుణ్ కుమార్ ఫిజిక్స్ అరుణ్ కుమార్ గా మార్పు వెనుక గల బలమైన ఆసక్తిని ఇంకో వైపు తనకున్న సాహిత్యభిరుచిని చాటుకోవడంలో ఓ శాస్త్రీయతను పాటిస్తూ అక్షరంలో కలసి వేసిన ప్రతి అడుగులో ఓ సమస్యను యెత్తి చూపుతూ , ఓ ప్రశ్న ను పాఠకుల మదిలో నాటి సాగించిన ఈ సాహితీ సేవ ఓ విలక్షతకి అద్దం పట్టింది. అందుకే రేపటి సమస్యలను నేడు ముందే కవిత్వంలో చూపిన అరుణ్ కుమార్ కవిత్వాన్ని అందరం చదివి ప్రోత్సహించాల్సిన ఓ మంచి భావుకుడు ఫిజిక్స్ అరుణ్ కుమార్.

**..... చందలూరి నారాయణరావు**
**9704437247**

## మానవత్వపు మనసు ఘోష ఈ "నిశ్శబ్ద శబ్దఘోష"




"నేను కవిని అనంత కాలాన్ని" "కాలం తోటలో చల్లిన తన అక్షరాలు ఈ మానవాళికి పంచిన బంగారు పక్షులు" అనడంలో ఎంత ఆత్మవిశ్వాసం కనబడుతుందో!

నిజం తప్ప ఏమి చెప్పలేని తను అందరికీ శత్రువునే, ఓ అనాథనే అనడంలో మనసును మెలిపెట్టే బాధ కనడుతుంది.

సదాచారాలను మరువద్దంటూ, అనాచారాలను అణగదొక్కమన్న ఆవేశం కనబడుతుంది కొన్ని కవితల్లో. కాలాన్ని, కలాన్ని నిద్ర పోనివ్వనంటూనే చరిత్రనూ నిద్ర పోనివ్వనన్న ఆవేశంలో మనకు మహాకవి శ్రీ శ్రీ పోకడలు కనిపిస్తాయి.

కన్నవాళ్ళ గురించి అద్భుతంగా రాసారు. చౌరస్తా, మూసీ మనోఘోష, శిలా విలాపం, మర్మం, అస్పష్ట దృశ్యాలు, కడుపుకోత వంటి కవితలు సమాజ సజీవ రాజకీయ కథనాలకు సాక్ష్యాలుగా నిలిచాయి.

నీడ మాయతనం భలే చెప్పారు. డైరీ, పరామర్శ, కళ్ళు, విలువ, మనుషులం, స్వేచ్ఛ, శవాలను పారేద్దాం, పోస్టుమార్టం రిపోర్టు, నవీన బాలశిక్ష కవితలు నిజాలను వినిపించిన చక్కని చిక్కని కవితలు.

"ఎక్కడ ఏం జరుగుతుందో తెలియదు! అంతా అయోమయపు ప్రశాంతత!" "నిశ్శబ్ద శబ్దఘోష" కవితలోని పై భావాలు చాలు ఈ పుస్తకానికి ఈ కవిత పేరు పెట్టడంలోని అంతరార్థం.

అమ్మ, దేవుడు, తరాలు, యుద్ధాలు, వార్తల కథనాలు, సిగ్నల్ లైట్లు, శిలా శాసనాలు, జ్ఞాపకాలు, మనసు వేదనలు, సంవేదనలు, ఘర్షణలు, సంఘర్షణలు, ఆవేశం, ఆక్రోశం ఇలా తన మనోభావాల సంకేతాలను చాలావరకు సుదీర్ఘ కవితలుగా ఈ "నిశ్శబ్ద శబ్దఘోష" కవితా సంపుటిలో తనదైన శైలిలో అందించారు "చకోనా" అనబడే " చకిలం కొండల నాగేశ్వర రావు గారు" చక్కని కవితా సంపుటికి హృదయపూర్వక అభినందనలు. పుస్తకం కావాల్సిన వారు 9885797375నంబరుని సంప్రదించగలరు.

**మంజు యనమదల, 9490769585**

## సామ్సంగ్ బెస్పోక్ ఏఐ ఉపకరణాలు భారత్లో విడుదల

భారత మార్కెట్కు సామ్సంగ్ 2025 బెస్పోక్ ఏఐ డిజిటల్ ఉపకరణాలను పరిచయం చేసింది. ఇవి ఈజీ, కేర్, సేవ్, సెక్యూర్ అనే నాలుగు వినియోగదారుల ప్రయోజనాల ఆధారంగా రూపొందించబడి, ఆధునిక భారతీయ గృహాలకు పర్సనలైజ్డ్ స్మార్ట్ హోమ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడ్డాయి. కొత్తగా ఆవిష్కరించిన బెస్పోక్ ఏఐ లాండ్రీ కాంబో వాషింగ్, డ్రైయింగ్ను ఒకే యంత్రంలో కలిపి వినియోగదారుల సమయాన్ని, శక్తిని ఆదా చేస్తుంది. దీనిలో ఏఐ వాష్, బిక్స్బి వాయిస్ అసిస్టెంట్, 7 అంగుళాల హోమ్ డిస్ప్లే వంటి సౌకర్యాలు ఉన్నాయి.
వేగవంతమైన వాష్ %ం% డ్రై సైకిల్తో పాటు, ఏఐ విజన్, స్మార్ట్ థింగ్స్, శామ్సంగ్ నాక్స్ భద్రత వంటి ప్రత్యేక ఫీచర్లతో బెస్పోక్ శ్రేణి వినియోగదారులకు సౌలభ్యాన్ని, భద్రతను, ఆర్థిక ప్రయోజనాలను కలిగిస్తుంది. లాండ్రీ కాంబో ధర రూ. 3,19,000గా ఉండగా, విండ్ఫ్రీ ఏసీ రూ. 36,000 నుండి, డబుల్ డోర్ ఫ్రిజ్ రూ. 44,000 నుండి లభిస్తుంది. ఇవి ప్రముఖ ఆన్లైన్, ఆఫ్లైన్ స్టోర్లలో అందుబాటులో ఉన్నాయి. ఈ శ్రేణి భారత వినియోగదారుల జీవితాల్లో సాంకేతికత ఆధారిత సౌలభ్యాలను తీసుకురానుంది.
బెస్పోక్ ఏఐ ఉపకరణాల్లోని ఏఐ ఎనర్జీ మోడ్, ఏఐ హోమ్, బిక్స్బి వాయిస్ కమాండ్లు ఇంటెలిజెంట్ ఆపరేషన్స్కు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. వీటితోపాటు, రియల్ టైమ్ మానిటరింగ్, ఆటోమేటెడ్ రొటీన్లు, స్మార్ట్ కనెక్టివిటీ వంటి ఫీచర్లు ప్రతి రోజూ వినియోగదారుల ఇంటి పనులను మరింత సులభతరం చేస్తాయి. సామ్సంగ్ నాక్స్ భద్రతా వ్యవస్థ, డైమండ్ సర్టిఫికేషన్ వంటి ప్రమాణాలతో ఉపకరణాలు అత్యధిక భద్రతతో కూడినవిగా నిలుస్తున్నాయి.




## హైదరాబాద్లో ఐబీటీ 2025తో వెబ్3 ప్రగతి




వెబ్3 వినియోగాన్ని ప్రోత్సహించేందుకు భారత్ వ్యాప్తంగా ఎనిమిది నగరాలలో జ(ఐబీటీ)రగనున్న ఇండియా బ్లాక్చెయిన్ టూర్ (ఐబీటీ) 2025 నాల్గవ ఎడిషన్ను హైదరాబాద్లో ప్రారంభించింది. ఆక్టలూప్ నిర్వహించిన ఈ రోడ్షోలో 1000 మందికిపైగా డెవలపర్లు, ఇన్వెస్టర్లు, విధాన రూపకర్తలు పాల్గొని, బ్లాక్చెయిన్ వినూత్న వినియోగాలపై చర్చించారు. తెలంగాణలో బ్లాక్చెయిన్తో సాగుతున్న పౌరసేవల నవీకరణను ప్రస్తావించిన అధికారులూ పాల్గొన్నారు. ఐబీటీ తదుపరి అహ్మదాబాద్లో జరగనుంది.

### ఆపరేషన్ సంధు విజయవంతం: 4,400 మంది రక్షణ



భారత ప్రభుత్వం జూన్ 18న ప్రారంభించిన "ఆపరేషన్ సంధు" ద్వారా ఇజ్రాయేల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమ ఆసియాలో చిక్కుకుపోయిన 4,415 మందికిపైగా భారతీయులను 19 ప్రత్యేక విమానాల సహాయంతో విజయవంతంగా స్వదేశానికి తరలించింది. ఈ చర్యలో భారత వైమానిక దళానికి చెందిన మూడు సి -17 విమానాలు కూడా పాల్గొనగా, ఇరాన్, ఇజ్రాయేల్, జోర్డాన్, ఈజిప్టు, ఆర్మేనియా, తుర్క్మెనిస్తాన్ వంటి దేశాల సహకారం లభించింది. ఓసీఐ కార్డుదారులు, నేపాల్, శ్రీలంక పౌరులు సహా ఇతరులు కూడా సౌమ్యంగా తరలించబడ్డారు. భారత్ ప్రాణభయానికి గురైనవారిని రక్షించేందుకు చేసిన ఈ ఘన చర్య మరోసారి దేశం భద్రతపై ఉన్న నిబద్ధతను చాటింది.

### టయోటా హిలక్స్తో షమీర్పేట్లో ఆఫ్రోడ్ మోజు




టయోటా కిర్లోస్కర్ మోటార్, సికింద్రాబాద్లోని షమీర్పేట్ వద్ద హిలక్స్ కోసం ప్రత్యేక ఆఫ్రోడ్ డ్రైవ్ ఈవెంట్ను నిర్వహించింది, ఇందులో 100 మందికిపైగా కస్టమర్లు పాల్గొన్నారు. శక్తివంతమైన 2.8 లీటర్ టర్బో డీజిల్ ఇంజిన్, 204 హెచ్పీ పవర్, 4x4 డ్రైవ్ట్రైన్, హిల్ అసిస్ట్, డిఫరెన్షియల్ లాక్ వంటి ఫీచర్లతో హిలక్స్ అసాధారణమైన ఆఫ్రోడ్ సామర్థ్యాన్ని ప్రదర్శించింది. లెదర్ సీట్లు, డ్యూయల్ జోన్ ఎసి, స్మార్ట్ ఎంట్రీ వంటి విలాసవంతమైన ఫీచర్లతోపాటు, ఆటోమేటిక్-మాన్యువల్ ట్రాన్స్మిషన్ ఎంపికలతో ఇది లైఫ్స్టైల్ వాహనంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### భారత వైద్యంలో నూతన యుగానికి అర్థ్రెక్స్ సీనర్జీ విజన్




హైదరాబాద్: జాయింట్ సర్జరీల కోసం రూపొందించిన అత్యాధునిక శస్త్రచికిత్స చిత్రం పరికరం అర్థ్రెక్స్ సీనర్జీ విజన్ భారతదేశంలో ప్రారంభమైంది. హైదరాబాద్లోని కిమ్స్ సన్షైన్ హాస్పిటల్, అగస్త్య హాస్పిటల్, మంగళూరులోని తేజస్విని హాస్పిటల్లలో మొట్టమొదటి మూడు యంత్రాలు అమర్చబడ్డాయి. ఇది నిజసమయ 4కె హై డెఫినిషన్ చిత్రాలను అందిస్తూ శస్త్రచికిత్సలో నాణ్యత, భద్రత, మరియు రోగి సంరక్షణలో విప్లవాత్మక మార్పును తీసుకొస్తోంది. హెచ్డిఆర్, పానోస్కోప్, నానోవిజన్ వంటి ప్రపంచంలోనే ప్రథమ ఫీచర్లు ఉన్న ఈ వ్యవస్థ సర్జన్లకు అత్యున్నత స్పష్టత, తక్కువ రోగబాధలు, త్వరితమైన కోలుకునే అవకాశాన్ని అందిస్తోంది. భారతదేశ వైద్యంలో సాంకేతికతను ముందుకు నడిపించే దిశగా ఈ మూడు ఆసుపత్రుల డాక్టర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారు.

### ఎంఎస్పీలకు శక్తి చేకూర్చే 'ఎంఎస్పీ కేంద్రం' ప్రారంభం




భారతదేశం, జూన్ 2025: జోహో సంస్థకు చెందిన మేనేజ్ఇంజిన్ సంస్థ, ఎంఎస్పీ కేంద్రం అనే కొత్త వేదికను ప్రారంభించింది. ఇది సేవా పనితీరులు, పరికర నియంత్రణ, ధమ్కీ సంరక్షణ, కార్యనిర్వాహక పర్యవేక్షణ వంటి అంశాలను ఒకే వేదికపై కేంద్రీకృతంగా నిర్వహించేందుకు మద్దతిస్తుంది. ఈ వేదిక బహుళ ఖాతాదారుల నిర్వహణ, పాత్రల ఆధారిత ప్రాప్తి నియంత్రణ, కృత్రిమ మేధస్సు ఆధారిత సూచనలు, టికెట్ భావన గుర్తింపు, సర్వర్ పర్యవేక్షణ, కెమికల్ మేనేజ్మెంట్ వంటి అనేక అద్భుత లక్షణాలతో రూపొందించబడింది. ఇది మాడ్యూల్ ప్రాతిపదికన ధరలు కలిగి ఉండగా, ఎంఎస్పీలు తమ అవసరానికి అనుగుణంగా ఎంపిక చేసుకునే వెసులుబాటు ఉంది. భారతదేశం సహా ప్రపంచవ్యాప్తంగా ఇది అందుబాటులో ఉంది.

### క్వాలిజీల్ పేద పిల్లలకు విద్యాసాయం పంపిణీ



హైదరాబాద్లోని మియాపూర్లో క్వాలిజీల్ సంస్థ పేద విద్యార్థులకు బ్యాక్ టు క్లాస్రూమ్ కిట్లను పంపిణీ చేసింది. నిర్మాన్ సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ సీఎస్ఆర్ కార్యక్రమంలో నోట్బుక్కు, బ్యాగులు, స్టేషనరీలు పంపిణీ చేయబడ్డాయి. సంస్థ సహ వ్యవస్థాపకురాలు కోటే బిపిల్లి, వైస్ ప్రెసిడెంట్ కింబర్లీ బేకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యకు ప్రోత్సాహం ఇవ్వడంతో పాటు, క్వాలిజీల్ మానవతావాద భావనను చాటిచెప్పింది.

### సురక్షిత రైడింగ్కు శిక్షణతో శ్రద్ధ: విజయవాడలో హోండా



విజయవాడలోని కేంద్రీయ విద్యాలయ నం.1, నం.2 స్కూళ్లలో హోండా మోటార్సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా సంస్థ రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఇందులో 2300 మందికి పైగా విద్యార్థులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు. హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం వంటి అంశాలను శిక్షణ, ఇంటరాక్టివ్ యాక్టివిటీల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో రోడ్ సేఫ్టీ శాస్త్రీయ అవగాహన పెరిగేలా చర్యలు తీసుకున్నారు. అలాగే, హెచ్ఎంఎస్ఐ ఇ - గురుకుల్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ఫారమ్ ద్వారా దేశవ్యాప్తంగా 1 కోట్ల మందికి పైగా చేరింది. భద్రమైన రైడింగ్కి పిల్లలు, ఉపాధ్యాయులు, ప్రజల్లో చైతన్యం కలిగించడంలో హోండా కీలకపాత్ర పోషిస్తోంది.

### జూలై 9న న్యూయార్క్లో సామ్సంగ్ కొత్త ఫోల్డబుల్స్



సామ్సంగ్ ఎలక్ట్రానిక్స్, వినియోగదారుల అవసరాలపై దృష్టిపెట్టి, జూలై 9న న్యూయార్క్లో తన తదుపరి తరం ఫోల్డబుల్ పరికరాలను విడుదల చేయనుంది. ఈ పరికరాలు గెలాక్సీ ఏఐ ఆధారిత కొత్త ఇంటర్ఫేస్తో రూపొందించబడి, వినియోగదారుల ఉద్దేశాన్ని అర్థం చేసుకుని సహజంగా స్పందించే స్మార్ట్ అనుభవాన్ని అందిస్తాయి. పనితీరు, కెమెరా, అనుసంధానతలో గణనీయమైన అభివృద్ధితో పాటు, సాంకేతికతను మన జీవనశైలిలో సజీవంగా అనుసంధానించేలా ఈ పరికరాలు రూపొందించబడ్డాయి.

## హెర్బలైఫ్ విర్టీలైఫ్కు కొత్త చాయలను నింపిన మంధాన, మానికా



ప్రఖ్యాత ఆరోగ్య మరియు వెల్నెస్ బ్రాండ్ అయిన హెర్బలైఫ్ ఇండియా, తమ ఆయుర్వేద స్కిన్ కేర్ శ్రేణి విర్టీలైఫ్ కు క్రికెటర్ స్మృతి మంధాన మరియు టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి మానికా బాత్రాను బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించింది. ఒత్తిడితో కూడిన క్రీడా జీవితం కారణంగా చర్మ సంరక్షణకు ప్రాధాన్యతనిచ్చే వీరు, ఆయుర్వేద సంప్రదాయాన్ని ఆధునిక శాస్త్రంతో మేళవించిన విర్టీలైఫ్ ఉత్పత్తుల దౌత్యదారులుగా వ్యవహరించనున్నారు.
విర్టీలైఫ్ శ్రేణిలో ఫేషియల్ క్లెన్సర్, టోనర్, సీరమ్ మరియు మాయిశ్చరైజర్ ఉన్నాయి. ఈ ఉత్పత్తులు నిమ్మ, తుర్మరిక్, అలోవెరా, కుంకుమాది తైలంతో రూపొందించబడి, పారబెన్లు, సల్ఫేట్లు లేని, హైపోఅలర్జెనిక్ ఫార్ములాలతో రూపొందించబడ్డాయి. బెంగళూరులోని హెర్బలైఫ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లో అభివృద్ధి చెందిన ఈ స్కిన్ కేర్ ఉత్పత్తులు పూర్తిగా 'మేడ్ ఇన్ ఇండియా'గా తయారయ్యాయి. ఈ భాగస్వామ్యం ద్వారా, హెర్బలైఫ్ తన సంపూర్ణ ఆరోగ్య దృక్పథానికి చర్మ సంరక్షణను భాగంగా చేర్చి మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## క్లీన్ ఎనర్జీకి కామిన్స్ భారతదేశం కొత్త శక్తి




క్లీన్ ఎనర్జీకి కామిన్స్ భారతదేశం కొత్త శక్తి
పుణేలో ప్రధాన కార్యాలయం కలిగిన కామిన్స్ ఇండియా లిమిటెడ్, భారతదేశంలో తాము అభివృద్ధి చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బిఇఎస్ఎస్) ను ప్రారంభించింది. ఇది వారి "డెస్టినేషన్ జీరో" వ్యూహానికి అనుగుణంగా, స్వచ్ఛ శక్తి మార్గంలో కీలకమైన అడుగు. బిఇఎస్ఎస్ సిస్టమ్లు సౌర, గాలి వంటి మారుమూలాలంగా వచ్చే పునరుత్పాదక శక్తిని సమర్థవంతంగా నిల్వ చేసి, నెట్ వర్క్ స్థిరత్వాన్ని మెరుగుపరచడమే కాకుండా, వినియోగదారులకు శక్తి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించే అవకాశాన్ని కల్పిస్తాయి. మాన్యుఫాక్చరింగ్, డేటా సెంటర్లు, కమర్షియల్ రియాల్టీ, మైనింగ్ వంటి రంగాల్లో వీటి ఉపయోగం అధికంగా ఉంటుందని సంస్థ చెబుతోంది.
ఈ ఉత్పత్తి విశేషాలు ం లిథియం ఫెరోఫాస్ఫేట్ (ఎల్ఎఫ్పి) బ్యాటరీలు, మాడ్యూలర్ డిజైన్తో 200 కి.వా.గం. నుంచి 2 మెగావాట్గం వరకు శక్తిని నిల్వ చేయగల సామర్థ్యం, అధునాతన లిక్విడ్ కూలింగ్, ప్లగ్-అండ్-ప్లే ఫంక్షనాలిటీ ం దీన్ని మార్కెట్లో అత్యంత ఆధునికమైన పరిష్కారంగా నిలబెడతాయి. కామిన్స్ ఈ కొత్త పరిష్కారాన్ని భారతదేశం యొక్క 2070 నెట్-జీరో లక్ష్యానికి మద్దతుగా చూస్తోంది. వారి గ్లోబల్ నెట్వర్క్ మరియు సర్వీస్ సపోర్ట్ ద్వారా దీని విశ్వసనీయత మరింత పెరుగుతుంది, అని ఎండీ శ్వేతా ఆర్యా తెలిపారు.

## అబాట్ ప్రారంభించిన కంకషన్ రక్త పరీక్ష పద్ధతి

అబాట్ తన ప్రయోగశాల ఆధారిత రక్త పరీక్షను ప్రవేశపెట్టింది, ఇది తలకు గాయంమైన 12 గంటల్లోపే తేలికపాటి మెదడు గాయాన్ని (కంకషన్) అంచనా వేయడంలో సహాయపడుతుంది. ఈ పరీక్ష 18 నిమిషాల్లో నమ్మదగిన ఫలితాలను ఇస్తుంది మరియు సీటీ స్కాన్ అవసరాన్ని 40% వరకు తగ్గించగలదు. ఇది అపోలో (హైదరాబాద్), న్యూబెర్గ్ ల్యాబ్ వంటి కేంద్రాల్లో లభ్యమవుతోంది. రక్తంలోని %ఖజఎ-ూ1, +ఖీూా% అనే బయోమార్కర్లను ఆధారంగా చేసుకుని మెదడు గాయాన్ని గుర్తిస్తుంది.
ఈ పరీక్ష వలన ఆసుపత్రిలో వేచి ఉండే సమయం తగ్గి, అవసరమైన వారికే సీటీ స్కాన్ చేయవచ్చు. దీంతో అనవసరమైన రేడియేషన్కి గురికావడం తగ్గుతుంది. భారతదేశంలో ప్రతి ఏడాది దాదాపు 10 లక్షల మంది ఈ గాయాన్ని ఎదుర్కొంటారు. వారు సరైన సమయంలో స్క్రీనింగ్ చేయించుకోకపోవడం వల్ల దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది. అబాట్ టెస్టు ద్వారా ప్రాథమిక దశలోనే కచ్చితమైన అంచనా వేసి, మెరుగైన చికిత్స అందించవచ్చు.

## బజాజ్ ఫిన్సర్వ్ ప్రారంభించిన 3-ఇన్-1 స్మాల్ క్యాప్ ఫండ్

బజాజ్ ఫిన్సర్వ్ ఏఎంసీ తమ కొత్త స్మాల్ క్యాప్ ఫండ్ను ప్రారంభించింది, ఇది క్వాలిటీ, గ్రోత్, విలువ అనే 3-ఇన్-1 అడ్వాంటేజ్ను ఇన్వెస్టర్లకు అందించనుంది. ఈ ఫండ్ బలమైన ఫండమెంటల్స్, స్థిరమైన పోటీ ప్రయోజనాలు కలిగిన కంపెనీలపై దృష్టి సారిస్తుంది. తాత్కాలిక మార్కెట్ కరెక్షన్ వల్ల తగ్గిన షేర్ విలువలలో దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు మంచి అవకాశాలు కనిపిస్తున్నాయి. జూన్ 27, 2025 నుంచి జూలై 11 వరకు ఇది సబ్స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉంటుంది.
ఈ ఫండ్, సుమారు 1,100 స్మాల్ క్యాప్ స్టాక్స్ విశ్వం నుండి కఠినమైన ఫిల్టరింగ్ ప్రక్రియ ద్వారా, అత్యుత్తమ నాణ్యత కలిగిన 40%-%100 వ్యాపారాల పోర్ట్ఫోలియోను రూపొందిస్తుంది. పాలనలో బలహీనతలు లేదా ఆర్థిక ప్రమాదాలు ఉన్న కంపెనీలను తొలగించి, నాణ్యమైన స్టాక్స్ను ఎంపిక చేయడం దీని ప్రత్యేకత. బజాజ్ ఫిన్సర్వ్ ఏఎంసీ మేనేజింగ్ డైరెక్టర్ గణేష్ మోహన్ ఈ ఫండ్ ప్రారంభాన్ని భారతదేశ స్మాల్ క్యాప్ విభాగంపై విశ్వాసంగా అభివర్ణించారు, ఇది అధిక వృద్ధి అవకాశాలను అందించే ప్రారంభ దశలో ఉన్న కంపెనీలను లక్ష్యంగా చేసిందని చెప్పారు.

## ఆకాశ్ నీట్, జెఇఇ 2025 టాపర్లను సత్కరించింది




ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎఇఎస్ఎల్) హైదరాబాద్లో 'చాంపియన్స్ ఆఫ్ ఆకాశ్' ఈవెంట్ను నిర్వహించి, నీట్ యుజి 2025 మరియు జెఇఇ అడ్వాన్స్ 2025లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించింది. పరీక్షా సరళిలో మార్పులు వచ్చినా కూడా విద్యార్థులు ప్రశాంతంగా మరియు సమస్యల పరిష్కారకుల్లా ముందుకు సాగారు. నీట్ యుజి లో టాప్ 10లో ఐదు ర్యాంకులు జెఇఇ అడ్వాన్స్లో టాప్ 100లో తొమ్మిది ర్యాంకులు సాధించడమే దీనికి నిదర్శనం.
ఈ వేడుకలో విద్యార్థులు తమ విజయ గాథలను, టైమ్ మేనేజ్మెంట్ టిప్స్, మోటివేషన్ సీక్రెట్లను పంచుకున్నారు. సంస్థ నేతలు ఈ ఫలితాలను తమ అకడెమిక్ క్వాలిటీ, పర్సనలైజ్డ్ గైడెన్స్, మరియు విద్యార్థులపై నిబద్ధత ఫలితంగా అభివర్ణించారు.
ఈ విజయాలు విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడంలో ఆకాశ్ పాత్రను స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.

## 2040 నాటికి లీజర్ ట్రావెల్ -15 ట్రిలియన్లకు చేరుకుంటుంది

2040 నాటికి లీజర్ ట్రావెల్ విలువ మూడు రెట్లు పెరిగి %వి%15 ట్రిలియన్లకు చేరుకుంటుందని కొత్త బిసిజి నివేదిక అంచనా వేసింది, దీనికి అంతర్జాతీయ పర్యటనల కంటే దేశీయ మరియు ప్రాంతీయ ప్రయాణాలే ఎక్కువగా దోహదపడతాయని అంచనా. దేశీయ ప్రయాణం మాత్రమే దాదాపు %వి%12 ట్రిలియన్లకు దోహదపడుతుందని అంచనా వేయబడింది, ప్రాంతీయ ప్రయాణం %వి%2 ట్రిలియన్లకు మించి ఉండవచ్చు. భారతదేశం, చైనా, సౌదీ అరేబియా మరియు వియత్నాం వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు ఈ వృద్ధికి నాయకత్వం వహిస్తున్నాయి, భారతదేశం ముఖ్యంగా బలమైన ఊపును చూపుతోంది - అర్థవంతమైన, వ్యక్తిగతీకరించిన మరియు బహుళ-తరాల ప్రయాణ అనుభవాలను కోరుకునే మిలీనియల్స్ మరియు జెన్ %% ద్వారా నడపబడుతుంది. వ్యాపారం మరియు విశ్రాంతి కలగలిసిన "బ్లీజర్" ప్రయాణం పెరుగుదల ఈ ప్రాంతాలలో ప్రధాన స్రవంతిలోకి వస్తోంది.
భారతదేశంలో, యువ తరాలు మరిన్ని ట్రిప్పులను ప్లాన్ చేస్తున్నాయి మరియు ఖర్చు చేయడానికి బలమైన ఉద్దేశ్యాన్ని చూపిస్తున్నాయి. వారు ప్రకృతి, బీచ్, ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక గమ్యస్థానాలను ఇష్టపడతారు, తరచుగా కుటుంబం లేదా భాగస్వాములతో ప్రయాణిస్తారు. ప్రయాణ ప్రణాళిక కోసం సాధనాలు ఎక్కువగా ఉపయోగించబడుతున్నాయి, అయినప్పటికీ మానవ పరస్పర చర్య ముఖ్యమైనదిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా, వెల్నెస్, ఆహారం మరియు సాంస్కృతిక అన్వేషణ వంటి ప్రయాణ ప్రేరణలు విశ్రాంతికి మించి అభివృద్ధి చెందుతున్నాయి. అంచనాలు మరియు జనాభా మారుతున్న కొద్దీ, వేగంగా మారుతున్న ఈ పరిశ్రమలో ప్రయాణ కంపెనీలు వాటికి అనుగుణంగా మారాలి లేదా వెనుకబడిపోయే ప్రమాదం ఉంది.
అదనంగా, బిసిజి నివేదిక ప్రయాణికులలో లోతైన ప్రవర్తనా పరివర్తనను హైలైట్ చేస్తుంది, సౌలభ్యం, డిజిటల్ నిశ్చితార్థం మరియు భావోద్వేగ సంబంధాన్ని నొక్కి చెబుతుంది. భారతీయ ప్రయాణికులు ధర లేదా సహచరుల అభిప్రాయాల కంటే కార్యకలాపాలు మరియు ప్రణాళిక సౌలభ్యం ద్వారా ఎక్కువగా ప్రభావితమవుతారు, ఇది క్యూరేటెడ్, విలువ-ఆధారిత అనుభవాల కోసం పెరుగుతున్న కోరికను ప్రతిబింబిస్తుంది. సోలో ట్రావెల్ మరియు వెల్నెస్-కేంద్రీకృత ప్రయాణాల ప్రధాన స్రవంతి సాంప్రదాయ పర్యాటకం నుండి ఉద్దేశ్యంతో కూడిన అన్వేషణకు మారడాన్ని సూచిస్తుంది. కృత్రిమ మేధస్సు ట్రిప్ ప్లానింగ్ మరియు వ్యక్తిగతీకరణను రూపొందిస్తూనే ఉన్నందున, ప్రపంచ విశ్రాంతి ప్రయాణ ప్రకృతి దృశ్యంలో అభివృద్ధి చెందుతున్న అంచనాలను అందుకోవడానికి ట్రావెల్ బ్రాండ్లు ఆటోమేషన్ మరియు భర్తీ చేయలేని మానవ స్పర్శ మధ్య సరైన సమతుల్యతను కనుగొనాలి.

## కొలెస్ట్రాల్ను నియంత్రించే నాలుగు అద్భుతమైన ఆహారాలు



కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా నియంత్రించేందుకు, రోజువారీ ఆహారంలో బాదం, తృణధాన్యాలు-ఓట్స్, పండ్లు, వెల్లుల్లి వంటి ఆరోగ్యకరమైన ఆహారాలను చేర్చడం ఎంతో ఉపయోగకరం. బాదం గుండెకు హాని కలిగించే వాపు తగ్గించి, మంచిన హెచ్డిఎల్ కొలెస్ట్రాల్ను పెంచుతుంది. తృణధాన్యాలు మరియు ఓట్స్ అధిక ఫైబర్ తో ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ను తగ్గించడంలో సహాయపడతాయి. పండ్లు ఫైబర్, నీటి శాతం అధికంగా ఉండి ఆకలిని నియంత్రించి బరువును అదుపులో ఉంచుతాయి. వెల్లుల్లి సహజంగా ఎల్డిఎల్, మొత్తం కొలెస్ట్రాల్ను తగ్గించగల శక్తివంతమైన పదార్థం. ఇవన్నీ డైట్లో చేర్చడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకం.

## హైపెర్ఫార్మెన్స్ వెల్నెస్కు నూతన దిశ

### పుల్లెల గోపీచంద్ అకాడమీలో ది వెల్నెస్ కో క్లినిక్



హైదరాబాద్ గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో 'ది వెల్నెస్ కో' సంస్థ తమ రెండవ హైపెర్ఫార్మెన్స్ వెల్నెస్ క్లినిక్ను ప్రారంభించింది. అత్యాధునిక చికిత్సలైన హోల్ బాడీ క్రయోథెరపీ, పిఇఎంఎఫ్, ఇఎంఎస్, హైపర్బారిక్ ఆక్సిజన్ థెరపీ వంటి సాంకేతిక ఆధారిత పద్ధతులతో అథ్లెట్లు మరియు ఆరోగ్యాభిమానులకు శాశ్వత ఫలితాల దిశగా ప్రత్యేక సేవలు అందించనుంది. ఈ క్లినిక్ శక్తి, దీర్ఘాయువు, మానసిక శ్రేయస్సును పెంపొందించేందుకు రూపొందించబడింది. ఇది గోపీచంద్ అకాడమీతో భాగస్వామ్యంతో భారత అథ్లెటిక్కు నూతన ప్రమాణాలను స్థాపించనుంది.

### అమెజాన్ ప్రైమ్ డే 2025: జూలై 12-14,బిగ్ డీల్స్ -ఎంటర్టైన్మెంట్




అమెజాన్ ఇండియా ప్రైమ్ డే 2025 జూలై 12 నుండి 14 వరకు ఉత్తేజకరమైన మూడు రోజుల వేడుకకు సిద్ధంగా ఉంది, ప్రైమ్ సభ్యులకు 400 కి పైగా అగ్ర భారతీయ మరియు ప్రపంచ బ్రాండ్ల నుండి వేలాది కొత్త ఉత్పత్తి లాంచ్లకు ప్రత్యేక ప్రాప్యతను అందిస్తుంది. ప్రైమ్ వీడియోలో బ్లాక్బస్టర్ వినోదం, ఐసిఐసిఐ మరియు ఎస్బిఐ కార్డులను ఉపయోగించి భారీ పొదుపులు మరియు అమెజాన్ పే ద్వారా ప్రత్యేక ప్రయోజనాలతో, ఈ కార్యక్రమం గొప్ప విలువను ఇస్తుంది. దుకాణదారులు మెరుపు-వేగవంతమైన డెలివరీ, రూఫస్తో ఏఐ - ఆధారిత షాపింగ్ సహాయం మరియు హోటళ్లపై 60% వరకు తగ్గింపు మరియు విమానాలపై 25% తగ్గింపును కూడా ఆస్వాదించవచ్చు, ఇది భారతదేశంలో ఇప్పటివరకు అతిపెద్ద ప్రైమ్ డేగా నిలిచింది.

## సాల్వ్ ఫర్ టుమారోకు తుది పిలుపు

### జూన్ 30లోపు మీ ఆలోచనను పంపించండి




సామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2025 పోటీకి జూన్ 30 చివరి తేదీ. 14-22 ఏళ్ల యువత కోసం రూపొందించబడిన ఈ జాతీయ ఆవిష్కరణ వేదిక, అభివృద్ధికి ప్రోటోటైప్ మద్దతుతో పాటు ₹1 కోటి బహుమతిని అందించే అవకాశాన్ని కలిగిస్తుంది. దేశవ్యాప్తంగా విద్యార్థులు మానసిక ఆరోగ్యం, కాలుష్యం, ప్యాకేజింగ్ వంటి సమస్యలకు తమదైన సాంకేతిక, సామాజిక పరిష్కారాలతో ముందుకొస్తున్నారు. సాంకేతిక నైపుణ్యం కాకుండా, సానుభూతి, సృజనాత్మకత కలిగిన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. మీ ఆలోచనే రేపటి ప్రపంచాన్ని మార్చే పరిష్కారంగా మారవచ్చు.

### సిగ్నేచర్ గ్లోబల్ రూ.875 కోట్లు సేకరణకు సిద్ధం

రియల్ ఎస్టేట్ దిగ్గజం సిగ్నేచర్ గ్లోబల్, తన రుణాలను రీఫైనాన్స్ చేయడం మరియు వ్యాపారాన్ని విస్తరించడానికి ఆగస్టు నాటికి నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (%చీజణ%) జారీ ద్వారా రూ.875 కోట్ల వరకు నిధులను ప్రైవేట్ ప్లేస్మెంట్ ద్వారా సమీకరించనుంది. ఇందులో రూ.450 కోట్లు ప్రస్తుత రుణాల కింద ఉండగా, మిగతా మొత్తాన్ని వ్యాపార వృద్ధి కోసం వినియోగించనుంది. వాటాదారుల ఆమోదంతో, ఎన్సిడిల జారీకి సంబంధించి అనేక సాంకేతిక ఆమోదాలు కూడా బోర్డు మంజూరు చేసింది. 2024-25లో రూ.10,290 కోట్ల అమ్మకాల బుకింగ్స్తో టాప్-5 లిస్టెడ్ రియల్ ఎస్టేట్ కంపెనీల్లో ఒకటిగా నిలిచిన ఈ సంస్థ, ప్రస్తుత ఏడాదికి రూ.12,500 కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

### యమహా 3ఎస్ గ్రాండ్ ప్రీ 2024-25 విజయవంతం



గ్రేటర్ నోయిడా, జూన్ 2025: ఇండియా యమహా మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన "యమహా నేషనల్ 3ఎస్ గ్రాండ్ ప్రీ 2024%-%25" దేశవ్యాప్తంగా 7567 మందికి పైగా డీలర్ సిబ్బంది పాల్గొన్న ప్రతిభా ఆధారిత పోటీగా నిలిచింది. మూడు దశల్లో జరిగిన ఈ పోటీలో టెక్నీషియన్, సర్వీస్ అడ్వైజర్, టెలి కాలర్ (కొత్తగా ప్రవేశపెట్టిన విభాగం), పార్ట్స్ మేనేజర్ మరియు సేల్స్ కన్సల్టెంట్ విభాగాల్లో సిబ్బంది పోటీపడ్డారు. జూన్ 24%-%25 తేదీల్లో గ్రేటర్ నోయిడాలోని సురజ్పూర్లోని యమహా సదుపాయాల్లో జాతీయ స్థాయి పోటీ ముగిసింది. ప్రతి విభాగంలో టాప్ 3 విజేతలను యమహా టాప్ మేనేజ్మెంట్ సత్కరించింది. టెక్నీషియన్ విభాగ విజేత నవంబర్ 2025లో జపాన్లో జరిగే వరల్డ్ టెక్నీషియన్ గ్రాండ్ ప్రీకి భారతదేశ ప్రతినిధిగా ఎంపికయ్యారు. ఈ పోటీ ద్వారా యమహా తమ డీలర్ సిబ్బందికి నైపుణ్యం పెంపుదల, ప్రోత్సాహం అందించడమే కాకుండా, కస్టమర్కు ప్రీమియం అనుభవం అందించాలన్న తమ సంకల్పాన్ని మరోసారి నిరూపించింది.

### హెచ్సీఎల్టెక్ - సేల్స్ ఫోర్స్ తో భాగస్వామ్యం విస్తరణ

హైదరాబాద్: గ్లోబల్ టెక్ దిగ్గజం హెచ్సీఎల్టెక్, సేల్స్ఫోర్స్ ఏజెంట్ఫోర్స్ కోసం కొత్త ఆర్కెస్ట్రేషన్ కన్సల్టింగ్ మరియు అమల సేవలను ప్రకటించింది. ఈ సేవలు ఫైనాన్షియల్ సర్వీసులు, హెల్త్కేర్, రిటైల్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ఏఐ ఆధారిత వ్యాపార రీతులకు వేగవంతమైన మార్పును తీసుకువస్తాయి. ఏజెంట్ ఏఐ ద్వారా మార్కెటింగ్, సేల్స్, సర్వీస్, ఆపరేషన్లను సమన్వయపరచడానికి హెచ్సీఎల్టెక్ ఏజెంట్-టు-ఏజెంట్ (ఏ2ఏ), మోడల్ కాంటెక్స్ట్ ప్రోటోకాల్ (ఎంసిపి)లాంటి ఆధునిక టెక్నాలజీలను వినియోగిస్తోంది. ఇది ఏఐ తో కూడిన స్మార్ట్ వర్క్ఫ్లోలను అభివృద్ధి చేసి, గవర్నెన్స్తో కూడిన డిజిటల్ మార్పును సంస్థలకు అందించడమే లక్ష్యంగా ఉంది.

### ఈ.ఓ.ఎన్ -హెచ్సీఎల్టెక్తో క్లౌడ్ మార్పు బలోపేతం

జూన్ 2025, ఇండియా: యూరప్లో అతి పెద్ద ఎనర్జీ సంస్థల్లో ఒకటైన ఈ.ఓ.ఎన్, హెచ్సీఎల్టెక్తో భాగస్వామ్యాన్ని విస్తరించింది. తాజా బహువర్షాల ఒప్పందం కింద హెచ్సీఎల్టెక్ ప్రైవేట్ క్లౌడ్ను నెలకొల్పి, ఈ.ఓ.ఎన్కు ప్రపంచవ్యాప్తంగా క్లౌడ్, నెట్వర్క్ నిర్వహణ సేవలను అందించనుంది. హెచ్సీఎల్టెక్ అభివృద్ధి చేసిన ఏఐ ఫోర్స్ వంటి పరిష్కారాలతో హైపర్ఆటోమేషన్ను పెంచుతూ, ఈ.ఓ.ఎన్ డెవాప్స్ ఆధారిత డిజిటల్ మార్పును వేగవంతం చేయనుంది. ఈ భాగస్వామ్యం ద్వారా మార్కెట్ అవసరాలకు వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ.ఓ.ఎన్కు దోహదపడనుంది.



రాజ్యాంగ పీఠిక నుంచి

## సెక్యులర్, సోషలిస్ట్ పదాలు తొలగించాలి..

### ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్

న్యూఢిల్లీ: రాజ్యాంగ పీఠిక నుంచి " సెక్యులర్", "సోషలిస్ట్" పదాలను తొలగించాలనే వాదన ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబాలే లేవనెత్తిన ఈ అంశాన్ని పలువురు మద్దతు తెలుపుతుంటే, మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. తాజాగా, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కూడా ఈ పదాలను తొలగించాలనే వాదనకు మద్దతు తెలిపారు.జగదీప్ ధన్కర్ మాట్లాడుతూ.. రాజ్యాంగ ప్రవేశికలో 'సోషలిస్ట్' 'లౌకిక' 'సమగ్రత' అనే పదాలను చేర్చినందుకు కాంగ్రెస్ను విమర్శించారు. "ఇది వేల సంవత్సరాలుగా ఈ దేశ నాగరికత సంపద, జ్ఞానాన్ని తక్కువ చేయడం తప్ప మరొకటి కాదు. ఇది సనాతన స్ఫూర్తికి అపచారం" అని ఉపరాష్ట్రపతి అన్నారు. ఈ మార్పులు అస్తిత్వ సవాళ్లను కలిగిస్తున్నాయని, రాజ్యాంగ నిర్మాతల అసలు ఉద్దేశ్యాన్ని ప్రతిబింబించాలని దేశానికి పిలుపునిచ్చారు.రాజ్యాంగంలోని దీనిని మార్చలేమని అన్నారు. ప్రవేశిక అనేది రాజ్యాంగానికి బీజం లాంటిదని చెప్పారు.సోషలిస్ట్, లౌకిక పదాలు ప్రవేశికలో ఉండాలా, వద్దా అనే దానిపై జాతీయ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న సమయంలో ఉపరాష్ట్రపతి నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. ఈ పదాలు అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో భాగం కాదని, అత్యవసర పరిస్థితి(1975-77) సమయంలో చేర్చబడ్డాయని హొసబాలే వాదించారు. అనేక మంది ప్రతిపక్ష నేతల్ని జైలులో ఉంచిన ఎమర్జెన్సీ సమయంలో 1976లో చేసిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారని ఆయన చెప్పారు.

# పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట

- తొక్కిసలాటపై సీఎం క్షమాపణలు
- జిల్లా కలెక్టర్, ఎస్ పిల బదిలీ
- దర్యాప్తునకు ఉన్నత స్థాయి కమిటీ
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హామీ
- మృతుల కుటుంబాలకు రూ. 25లక్షల పరిహారం



భువనేశ్వర్ : పూరీ జగన్నాథ రథయాత్రలో అపశృతి చోటుచేసుకుంది. భారీ రద్దీ కారణంగా గుండీచా దేవీ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. మరో 9మందికి పైగా గాయపడినట్లు సమాచారం. జగన్నాథ్, బలభద్రుడు, సుభద్ర దేవీ రథాలు గుండీచా ఆలయానికి చేరుకున్న వేళ అక్కడ రద్దీ భారీగా పెరిగింది.

ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో దేవతామూర్తుల దర్శనం కోసం వేలాదిమంది భక్తులు గుండీచా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇదే సమయంలో పూజ క్రతువులకు అవసరమైన సామాగ్రిని తరలించే రెండు ట్రక్కులు అక్కడకు వెళ్లాయి. అప్పుడే కొందరు కిందపడటంతో తోపులాట జరిగింది. అక్కడిక్కడికే ముగ్గురు మృతిచెందినట్లు పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ్ ఎస్ స్వేన్ వెల్లడించారు. మృతులను ప్రభతిదాస్, బసంతీ సాహు, ప్రేమకాంత్ మొహంతీగా గుర్తించారు. వారంతా ఒడిశాలోని ఖుర్దా జిల్లాకు చెందినవారని పోలీసులు తెలిపారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని తగినన్ని భద్రతా ఏర్పాట్లు చేయలేదని ప్రత్యక్ష సాక్షులు ఆరోపిస్తున్నారు. కనీసం అంబులెన్సులను కూడా అందుబాటులో ఉంచలేదని వివరించారు. గాయపడిన వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**నియంత్రణ కష్టం**

ఈ ఘటన సమయంలో రథంపై కూర్చున్న జగన్నాథుడిని దర్శనం కోసం జనాలు భారీగా తరలివచ్చారు. దర్శన సమయంలో జన సమూహాన్ని నియంత్రించడం అక్కడి సిబ్బందికి చాలా కష్టంగా మారింది. ఆ క్రమంలో జనాలు ఒకరినొకరు తోసుకుంటూ నేలపై పడిపోయారు. దీంతో తొక్కిసలాట పరిస్థితి తలెత్తింది. దీంతో ముగ్గురు మరణించగా, మృతులందరూ ఖుర్దా జిల్లాకు చెందినవారని చెబుతున్నారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ప్రభాతి దాస్, బసంతి సాహు ఉన్నారు. మృతుల్లో 70 ఏళ్ల ప్రేమకాంత్ మహంతి కూడా ఉన్నారు.

ఈ ఘటన జరిగినప్పుడు ఎవరూ కూడా స్పందించలేదని తొక్కిసలాట ఘటనలో మరణించిన ఓ మహిళ భర్త అంటున్నాడు. 'ఇది దారుణమైన ఘటన. నా భార్య చనిపోయింది. అంబులెన్స్ కూడా లేదు. అగ్నిమాపక అధికారులు, రెస్క్యూ టీం ఎవరూ కూడా స్పందించలేదు' అని చెప్పాడు.

**సీఎం దిగ్భ్రాంతి:**

పూరీ జగన్నాథ రథయాత్రలో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనపై ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జగన్నాథ్ భక్తులందరికీ ప్రభుత్వం తరపున క్షమాపణలు చెబుతున్నట్లు మాఝి ప్రకటించారు. ఈ భద్రతా నిర్లక్ష్యం క్షమించరానిదన్న ముఖ్యమంత్రి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భద్రతా వైఫల్యంపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ప్రకటించారు. పూరీ కలెక్టర్ సిద్ధార్థ్, ఎస్పీ బినిత్ అగర్వాల్ను బదిలీ చేస్తున్నట్లు వెల్లడించారు. వీరితో పాటు పూరీ డీసీపీ బిష్ణు చరణ్ పాటి, పోలీస్ కమాండెంట్ అజయ్ పధి ని సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

మరోవైపు పూరీ తొక్కిసలాట దుర్ఘటనపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదానికి పూర్తిగా నిర్లక్ష్యం, సరైన నిర్వహణ లేకపోవడం వల్లే జరిగిందని ఆరోపించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన ఆయన, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి కారణాలు తెలుసుకోవాలని సూచించారు. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, క్షతగాత్రులకు సరైన సహాయం అందించాలని ఒడిశా ప్రభుత్వాన్ని కోరారు. ఈ తొక్కిసలాట ఘటనపై పూరీ రాజు గజపతి మహారాజ దివ్యసింగ్దేబ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఒడిశా ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పూరీ జగన్నాథ్ రథయాత్రకు మరిన్ని ఏర్పాట్లు చేసి ఉండాల్సిందని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభిప్రాయపడ్డారు. అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే తొక్కిసలాట చోటుచేసుకుందని భక్తులు ఆరోపించారు. అంబులెన్సులు కూడా అందుబాటులో ఉంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మరోవైపు ఈసారి రథయాత్ర ప్రారంభించడంలో ఆలస్యం జరగడంపై రాజకీయ వివాదం చెలరేగింది. మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ దీనిని భయంకరమైన గందరగోళంగా అభివర్ణించారు. సరైన సమయానికే రథాలు గుండీచా ఆలయానికి చేరుకున్నాయని బీజేపీ చెబుతోంది. 1977 నుంచి రథాలు ఎల్లప్పుడూ రెండో రోజునే గుండిచా ఆలయానికి చేరుకుంటాయని ఒడిశా న్యాయశాఖ మంత్రి హరిచందన్ పేర్కొన్నారు. బాధితులకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని వివరించారు.

**మతపరమైన తీర్థ యాత్రలలో ఒకటి**

పూరీ జగన్నాథ రథయాత్ర దేశంలోని అతిపెద్ద మతపరమైన తీర్థ యాత్రలలో ఒకటిగా ఉంది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రలను చూసేందుకు పూరీకి చేరుకుంటారు. రథయాత్ర సమయంలో, భగవంతుడిని శ్రీమందిర్ నుంచి బయటకు తీసుకువచ్చి శ్రీ గుండిచా ఆలయానికి తీసుకువెళతారు. అక్కడ ఆయన కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుంటారు. ఈ ప్రయాణ సమయంలో తొక్కిసలాట జరిగిందని చెబుతున్నారు. శనివారం రథయాత్ర ప్రారంభంలో కూడా తొక్కిసలాట జరిగి 500 మందికి పైగా భక్తులు గాయపడ్డారు.

**10 వేల మందితో..**

ఒడిశా పోలీసులు, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ నేషనల్ సెక్యూరిటీ గార్డ్ కు చెందిన దాదాపు 10,000 మంది సిబ్బందిని వార్షిక రథయాత్ర భద్రత కోసం ఏర్పాటు చేశారు. జన సమూహాన్ని పర్యవేక్షించడానికి 275కి పైగా %జజుఎ% కెమెరాలను ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఖురానియా తెలిపారు. గుండిచా ఆలయం 12వ శతాబ్దపు జగన్నాథ ఆలయం నుంచి 2.6 కి.మీ దూరంలో ఉంది. ఈ సంవత్సరం జూలై 5న జరిగే తిరుగు ప్రయాణ రథయాత్రను బహుద యాత్ర అని పిలుస్తారు.

మరోవైపు ఈ ఘటనపై ఒడిశా న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని వివరించారు. ప్రస్తుతం ఫోన్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. జనసమూహాన్ని నియంత్రించడానికి అదనపు పోలీసులను మోహరించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి ఇప్పుడు అదుపులో ఉందని, భక్తులు దర్శనం చేసుకుంటున్నారని చెప్పారు. ఘటనకు గల కారణాలను పరిశీలిస్తున్నారమని అన్నారు. అలాగే తొక్కిసలాట గురించి ముఖ్యమంత్రితో మాట్లాడినట్లు తెలిపారు.

**ప్రభుత్వ అసమర్థత వల్లే తొక్కిసలాట : నవీన్ పట్నాయక్**

ఈ ఘటనపై ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సంతాపాన్ని తెలియజేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ జగన్నాథుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.'రథయాత్రలో అధిక జనసమూహం నిర్వహణ ఘోరంగా విఫలమైన రోజు తర్వాత తొక్కిసలాట జరిగింది. ఇది ఒడిశా ప్రభుత్వం అసమర్థతను బయటపెట్టింది' అని నవీన్ పట్నాయక్ ఎక్స్లో పోస్ట్ చేశారు.

# హమాస్తో ఒప్పందం చేసుకోండి

- బందీలను వెంటనే విడిచిపెట్టండి
- నెతన్యాహూని కోరిన అమెరికా అధినేత ట్రంప్



వాషింగ్టన్ : గాజాలో జరుగుతున్న యుద్ధాన్ని వేగంగా ముగించి.. సంధి కుదర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ట్రూత్లో పోస్టు పెట్టారు. "గాజాలో ఒప్పందం చేసుకోండి. బందీలను వెనక్కి తీసురండి" అని పేర్కొన్నారు. ఆయన గతంలో ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఆమోదించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై ఒత్తిడి తెచ్చినట్లైంది. గాజాలో వచ్చేవారం సంధి కుదురుతుందని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మరోసారి సోషల్ మీడియాలో పోస్టు పెట్టడం గమనార్హం.

నెతన్యాహుపై కేసులను వదిలేయాలని ఇజ్రాయెల్ ప్రాసిక్యూటర్లను అభ్యర్థించిన కొన్ని గంటల్లోనే ఈ పోస్టును పెట్టడం విశేషం. ఇజ్రాయెల్ ప్రధాని ప్రస్తుతం హమాస్తో చర్చలు జరుపుతున్నారని.. ఆ ఒప్పందం కుదిరితే బందీలు వెనక్కి వస్తారని ట్రంప్ పేర్కొన్నారు. గత బుధవారం ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ ఇజ్రాయెల్ ప్రధానిపై కేసులు కేవలం వేధింపులు అనే అర్థం వచ్చేట్లు పోస్టు పెట్టారు.

ఇరాన్పై యుద్ధ సమయంలో అమెరికా అధ్యక్షుడి మద్దతుకు నెతన్యాహు ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల కాలంలో ఇజ్రాయెల్కు సహాయన్ని కూడా అగ్ర రాజ్యం గణనీయంగా పెంచింది. వాషింగ్టన్ నుంచి ప్రపంచంలో మరే దేశానికి అంత స్థాయిలో ఆర్థిక సాయం అందలేదు.అక్టోబర్ 7వ తేదీ హమాస్ ఇజ్రాయెల్పై దాడి చేసి వందల మందిని హత్య చేసింది. 251 మందిని బందీలుగా పట్టుకుపోయింది. వీరిలో కొందరు ప్రాణాలు కోల్పోగా.. 49 మంద ఇప్పటికీ హమాస్ చెరలోనే ఉన్నట్లు భావిస్తున్నారు.



# త్రకోమా రహిత దేశంగా భారత్

- భద్రాచలం మిల్లెట్ బిస్కెట్ పరిశ్రమపై ప్రశంసలు
- మధ్య ప్రదేశ్లో "దీదీ క్యాంటీన్" సేవలు అమోఘం
- దేశ వ్యాప్తంగా నారీ శక్తితో ఆర్థిక వృద్ధి గణనీలయం
- లక్షల మంది పాల్గొని యోగాడేతో సరికొత్త రికార్డులు
- 123వ మన్‌కీ బాత్ లో ప్రధాని నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ : బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ట్రకోమా రహిత దేశంగా భారత్ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇందు కోసం కృషి చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. మోదీ 123వ మన్కీ బాత్ ఎపిసోడ్ నేడు ప్రసారమైంది. మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న తెలంగాణలోని భద్రాచలం ప్రాంత మహిళలను అభినందించారు.

**కలబురగి జొన్న రొట్టెలు:**

కర్ణాటకలోని కలబురగికి చెందిన జొన్న రొట్టెలు ప్రధాని ప్రస్తావించిన వాటిలో ఒకటి. ఈ ప్రాంతంలోని మహిళలు, స్థానికంగా లభించే జొన్నతో సాంప్రదాయ రొట్టెలను తయారుచేసి, వాటిని విక్రయించడం ద్వారా తమ కాళ్ళపై తాము నిలబడుతున్నారు. ఇది కేవలం వారికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అందించడమే కాకుండా.. స్థానిక ఉత్పత్తులకు గుర్తింపును తెచ్చిపెట్టింది. ఆరోగ్యకరమైన, సంప్రదాయ వంటకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో వీరి కృషి ప్రశంసనీయం. ఈ రొట్టెలు కేవలం ఆహారం మాత్రమే కాదు, మహిళల శ్రమకు, సహకారానికి ప్రతీక.

**భద్రాచలం మిల్లెట్ బిస్కెట్లు:**

తెలంగాణలోని భద్రాచలంలో మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు కూడా ప్రధాని ప్రశంసలు అందుకున్నాయి. మిల్లెట్లు (చిరుధాన్యాలు) ఆరోగ్యానికి ఎంతో మంచివి కావడం, ప్రస్తుతం వాటికి పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకొని, ఈ మహిళలు మిల్లెట్ బిస్కెట్ల ఉత్పత్తిలోకి అడుగుపెట్టారు. ఇది కేవలం ఒక వ్యాపార అవకాశంగానే కాకుండా.. ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడానికి కూడా దోహదపడుతుంది. ఈ బిస్కెట్లు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడమే కాకుండా, గ్రామీణ మహిళలకు ఉపాధిని కల్పిస్తున్నాయి.

**బాలాఘాట్ దీదీ క్యాంటీన్:**

మధ్యప్రదేశ్లోని బాలాఘాట్లో "దీదీ క్యాంటీన్" గురించి కూడా ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా నడుపబడుతున్న ఈ క్యాంటీన్లు, ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందిస్తున్నాయి. ఈ క్యాంటీన్లు కేవలం ఆహారాన్ని అందించడమే కాకుండా.. మహిళలకు ఆర్థిక భద్రతను, సామాజిక గుర్తింపును కల్పిస్తున్నాయి. తమ గ్రామాల్లో.. పట్టణాల్లో సామాజిక సేవకు మద్దతు ఇస్తూనే, ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించగలరని ఈ దీదీ క్యాంటీన్లు నిరూపిస్తున్నాయి.

ప్రధాని మోడీ వ్యాఖ్యలు భారతదేశ అభివృద్ధిలో నారీశక్తి (మహిళా శక్తి) యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ మహిళా నేతృత్వంలోని సంస్థలు కేవలం తమ కుటుంబాలకు మాత్రమే కాకుండా.. మొత్తం సమాజానికి, దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారం అందిస్తున్నాయి. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం వంటి అనేక రంగాలలో మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఈ విజయ గాథలు భారతదేశంలోని ప్రతి మూలలోని మహిళలకు స్ఫూర్తినిచ్చి, వారిని ముందుకు సాగమని ప్రోత్సహిస్తాయి.

జూన్ 21న జరిగిన యోగాడే కార్యక్రమాల్లో దేశ, ప్రపంచ వ్యాప్తంగా లక్షల మంది పాల్గొన్నారన్నారు. దాదాపు 10 ఏళ్ల క్రితం మొదలైన ఈ కార్యక్రమం ఏటేట మరింత విస్తరిస్తోందన్నారు. చాలా మంది ప్రజలు యోగాను తమ జీవితంలో భాగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

దేశంలో ఎమర్జెన్సీ విధించిన వారు రాజ్యాంగాన్ని హత్య చేయడంతోపాటు.. న్యాయ విభాగాన్ని బానిసగా మార్చుకోవాలనుకున్నారని మోదీ తెలిపారు. నాడు జార్జిఫెర్నాండెజ్ను సంకెళ్లతో బంధించారన్నారు. కానీ, భారత ప్రజలు శక్తిమంతమైన వారు కావడంతో.. ఎమర్జెన్సీ తొలగిపోయిందని చెప్పారు. దానిని విధించినవారు ఓడిపోయారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మొరార్జీ దేశాయ్, వాజ్పేయి, బాబూ జగ్జీవన్ రామ్ వంటి నేతల ప్రసంగాలను మోదీ వినిపించారు. ఎమర్జెన్సీపై పోరాడిన వారిని కచ్చితంగా గుర్తుపెట్టుకోవాలన్నారు.ఫుట్బాల్ ఆటగాళ్లకు కేంద్రంగా బోడోల్యాండ్ మారిందని అభినందించారు. పరిమిత వనరులతోనే సాధన చేసి అద్భుతంగా రాణిస్తున్నారన్నారు. దేశంలోని చిన్నారులకు వీరు ఆదర్శంగా మారారని కొనియాడారు. ఫిట్నెస్, ఊబకాయం తగ్గించుకోవడానికి ఆహారంలో నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించుకోవాని సూచించారు.

మేఘాలయ ఎరీసిల్కు జీఐ ట్యాగ్ లభించిందని అభినందించారు. పురుగులను చంపకుండా వస్త్రాన్ని తయారు చేయడం దీని ప్రత్యేకతన్నారు. ఇక తెలంగాణ భద్రాచలంలోని ఆదివాసి మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్లు తయారు చేస్తున్నారని.. అవి హైదరాబాద్ నుంచి లండన్కు కూడా ఎగుమతి అవుతున్నాయని వెల్లడించారు. ఈ మహిళలే మూడు నెలల్లో 40,000 శానిటరీ నాప్కిన్లను తయారు చేసి విక్రయించారన్నారు. ఆంధ్రప్రదేశ్లోని పల్నాడు జిల్లాలో బౌద్ధక్షేత్రాలకు విదేశాల్లో అత్యంత ప్రాధాన్యం ఉందన్నారు. అందరూ తమ ప్రాంతాల్లోని బౌద్ధ క్షేత్రాలను ఒక్కసారైనా సందర్శించాలన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లాకు అభినందనలు తెలిపారు.

# ఏప్రిల్1, 2026 నుంచి జనగణన

- ముందుగా ఇళ్ల లెక్కింపుతో షురూ..
- రెండో దశలో జనాభా వివరాల సేకరణ..



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా "జనాభా లెక్కింపు"పై కేంద్రం చర్యల్ని వేగవంతం చేసింది. తొలి దశలో దేశవ్యాప్తంగా ఉన్న ఇళ్లను లెక్కించి, జాబితా చేయనున్నారు. ఈ గృహాల గణన ఏప్రిల్ 1, 2026 నుంచి ప్రారంభమవుతుందని, ఇది జనాభా లెక్కింపు మొదటి దశ ప్రారంభాన్ని సూచిస్తుందని భారత రిజిస్ట్రార్ జనరల్ తెలిపారు.

ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు జనాభా లెక్కల కమిషనర్, రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ లేఖ రాశారు. దీంట్లో గృహాల జాబితా కార్యకలాపాలు, గృహాల గణన ఏప్రిల్ 1, 2026 నుంచి ప్రారంభమవుతుందని చెప్పారు. దీనికి ముందు పర్యవేక్షకులు, ఎన్యూమిరేటర్స్ నియామకం జరగనుంది. రాష్ట్రాలు, జిల్లా పరిపాలన సహకారంతో వీరికి పని విభజన జరుగుతుందని లేఖలో పేర్కొన్నారు.

జనాభా లెక్కింపు రెండు దశలుగా జరగనుంది. మొదటి దశలో గృహాల జాబితా ఆపరేషన్(%నూూ%), ప్రతీ ఇంటి పరిస్థితులు, ఆస్తులు, సౌకర్యాల వంటి వివరాలను సేకరిస్తారు. తర్వాత రెండో దశలో ప్రతి ఇంటిలోని ప్రతి వ్యక్తి యొక్క జనాభా, సామాజిక-ఆర్థిక, సాంస్కృతిక మరియు ఇతర వివరాలను సేకరించనున్నారు, ఇది ఫిబ్రవరి 1, 2027న జరగాల్సి ఉందని లేఖలో పేర్కొన్నారు. జనాభా గణనలో, కుల గణన కూడా జరుగుతుందని ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

జనాభా గణన కార్యకలాపాల కోసం, 34 లక్షలకు పైగా గణనదారులు మరియు పర్యవేక్షకులు మరియు సుమారు 1.3 లక్షల జనాభా గణన కార్యకర్తలను నియమించనున్నారు. ఇది 16వ జనాభా గణన అవుతుంది. స్వాతంత్ర్యం తర్వాత ఇది 8వది. రాబోయే జనాభా గణనను మొబైల్ అప్లికేషన్లను ఉపయోగించి డిజిటల్ మార్గాల ద్వారా నిర్వహిస్తారు. స్వీయ గణనను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచుతారు.రిజిస్ట్రార్ జనరల్, జనాభా గణన కమిషనర్ కార్యాలయం ప్రజలను అడగడానికి దాదాపు 3 డజన్ల ప్రశ్నల్ని సిద్ధం చేసింది. ఈ సర్వేలో గృహాలను ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు (సైకిల్, స్కూటర్, మోటార్ సైకిల్, కారు, జీప్, వ్యాన్), ఉపకరణాలు (రేడియో, టీవీ, ట్రాన్సిస్టర్) వంటి వాటి గురించి అడుగుతారు. తాగు నీరు, లైటింగ్, మరుగుదొడ్లు, మురుగునీటి సౌకర్యాలు, వంటగది, ఎల్పీజీ కనెక్షన్ గురించి అడుగుతారు. ఇంటి ఫ్లోర్, పైకప్పుకు ఉపయోగించిన పదార్థాలు, దాని పరిస్థితి, నివాసితుల సంఖ్య, గదుల సంఖ్య, వివాహ స్థితి, ఇంటి యజమాని స్త్రీ నా లేదా ఎస్సీ, ఎస్టీకి చెందిన వారా..? అనే అదనపు ప్రశ్నలు ఉంటాయి.

# త్వరలో డీకే శివకుమార్కు సీఎం పదవి?

### చెరో రెండున్నరేళ్లు సీఎం పదవి పంపకం ఫార్ములా తెరపైకి



బెంగళూరు : కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మరో రెండు, మూడు నెలల్లోనే సీఎం అవుతారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్ఏ ఇక్బాల్ హుస్సేన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివరిలోగా కర్ణాటకలో నాయకత్వ మార్పులు చేయాలని కాంగ్రెస్ భావిస్తోందనే ఊహాగానాలు వెలువడుతున్న ప్రస్తుత తరుణంలో డీకే శివకుమార్ సన్నిహితుడైన ఇక్బాల్ కామెంట్స్ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తాజాగా రామనగరలో విలేకరులతో ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడారు.

**"శివకుమార్ కర్ణాటక సీఎం అవుతారా?"** అని విలేకరులు ఆయన్ను ప్రశ్నించగా, "రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఏర్పాటుకాక ముందు కాంగ్రెస్ పార్టీ బలమేంటో మీకు తెలుసు కదా?" అని ఎదురు ప్రశ్న వేశారు. కాంగ్రెస్ కోసం ఎవరు కష్టపడ్డారో, ఎవరు చెమట చిందించారో, గెలుపు కోసం ఎవరు పోరాటం చేశారో ప్రతీ ఒక్కరికీ తెలుసన్నారు. ఆయన (శివకుమార్) వ్యూహాలు, కార్యక్రమాలు గొప్ప చరిత్ర అని ఇక్బాల్ హుస్సేన్ కొనియాడారు. ఊహాగానాలను తాను నమ్మనని, హైకమాండ్పై తనకు పూర్తి నమ్మకం ఉందని ఆయన చెప్పారు. తప్పకుండా ఆ గొప్ప నేత (శివకుమార్)కు కాంగ్రెస్ పార్టీ అవకాశాన్ని కల్పిస్తుందని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే ఇక్బాల్ చెప్పుకొచ్చారు. "కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న శివకుమార్ ఈ ఏడాదే సీఎం అవుతారా?" అని విలేకరులు ప్రశ్నించగా, తాను చెప్పేది కూడా అదేనని ఆయన బదులిచ్చారు.

ఈ ఏడాది సెప్టెంబరు తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక పరిణామాలు జరగబోతున్నాయని రాష్ట్ర మంత్రి కేఎన్ రాజన్న సంకేతాలిచ్చిన విషయాన్ని ఇక్బాల్ గుర్తు చేశారు. రెండు, మూడు నెలల్లోనే దీనిపై కాంగ్రెస్ హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకోవచ్చన్నారు. తాను దాపరికపు మాటలు మాట్లాడటం లేదని, అన్ని విషయాలను సూటిగానే చెబుతున్నానని ఇక్బాల్ హుస్సేన్ వ్యాఖ్యానించారు. "విప్లవాత్మక పరిణామాలు అంటే ఏం జరగబోతోంది?" అని విలేకరులు ప్రశ్నించగా, అసలు దాన్ని విప్లవం అనకూడదని, మార్పు అనాలన్నారు. రాష్ట్ర ప్రజల మేలు కోసం పాలనా దక్షత కలిగిన సరైన నేతకు సీఎంగా అవకాశాన్ని కల్పిస్తారని ఆయన చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని, ఈ ప్రభుత్వాన్ని మరో పార్టీ కూల్చేందుకు యత్నిస్తే దాన్ని విప్లవం అనొచ్చన్నారు. అలాంటిదేం కర్ణాటకలో జరిగే అవకాశమే లేదని, ప్రభుత్వం బలంగా, పూర్తి మెజారిటీతో ఉందని పేర్కొన్నారు.

**దిల్లీలో ఏం జరిగిందో అందరికీ తెలుసు**

కాంగ్రెస్లో ఒకటికి మించి అధికార కేంద్రాలున్నాయని రాష్ట్ర మంత్రి కేఎన్ రాజన్న చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఖండించారు. తమ పార్టీలో కాంగ్రెస్ హైకమాండ్ ఒక్కటే అధికార కేంద్రమని స్పష్టం చేశారు. "సీఎం మార్పుపై వెలువడుతున్న ఊహాగానాలను సీఎం సిద్ధరామయ్య కుమారుడు, కాంగ్రెస్ ఎమ్మెల్సీ యతీంద్ర సిద్ధరామయ్య తోసిపుచ్చుతున్నారు కదా?" అని విలేకరులు ప్రశ్నించగా, 2023 మేలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత దిల్లీ వేదికగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కీలక నిర్ణయాన్ని తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఆనాడు తీసుకున్న నిర్ణయమేంటో అందరికీ తెలుసని, తదుపరి నిర్ణయాన్ని కూడా వారు త్వరలోనే ప్రకటిస్తారని, చూస్తూనే ఉండాలని ఇక్బాల్ పేర్కొన్నారు.

**చెరో రెండున్నరేళ్లు సీఎం సీటు**

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే సిద్ధరామయ్య, డీకే శివకుమార్లను కాంగ్రెస్ హైకమాండ్ దిల్లీకి పిలిపించి చర్చలు జరిపింది. సిద్ధరామయ్యకు సీఎం పదవిని, డీకే శివకుమార్కు డిప్యూటీ సీఎం పదవిని కేటాయించింది. ఈ ఇద్దరు నేతలు చెరో రెండున్నర ఏళ్ల పాటు సీఎం పదవిని పంచుకోవాలనే ఒప్పందం ఆనాడు కుదిరిందని అంటారు. అయితే ఈ వివరాలను వారు అధికారికంగా ఎన్నడూ ప్రకటించలేదు. అయితే సీఎం కావాలనే తన ఆశయాన్ని డీకే శివకుమార్ ఎన్నడూ దాచలేదు. దాని గురించి ఆయన బహిరంగంగానే మాట్లాడుతూ వచ్చారు.

# ఇజ్రాయిల్ దాడుల్లో మరణించిన వారికి ప్రభుత్వ లాంఛనాలతో ఇరాన్ అంత్యక్రియలు



గాజా : ఇటీవల ఇజ్రాయిల్ "ఆపరేషన్ రైజింగ్ లయన్" పేరుతో ఇరాన్ అణు కార్యక్రమాలపై వైమానిక దాడులు నిర్వహించింది. అణు ఫెసిలిటీలపై దాడులతో పాటు అణు శాస్త్రవేత్తలను, సైనిక కమాండర్లను హతమార్చింది. దాదాపుగా అత్యున్నత స్థాయిలో ఉన్న 60 మందిని టార్గెటెడ్ దాడుల్లో చంపేసింది. అయితే, శనివారం ఇరాన్ ప్రభుత్వ లాంఛనాలతో వీరికి అంత్యక్రియలు నిర్వహించింది. ఈ సందర్భంగా దేశ రాజధాని టెహ్రాన్లో వ్యాపారాలు, ప్రభుత్వ కార్యాలయాలు మూసేసి పెద్ద సంఖ్యలో ప్రజలు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఇరాన్ అధ్యక్షుడ మసౌద్ పెజెష్కియాన్తో పాటు ఇతర సీనియర్ ప్రభుత్వాధికారులు ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు.టెహ్రాన్లో అమరవీరుల గౌరవార్థం కార్యక్రమం నిర్వహించిన తర్వాత 11 కి.మీ దూరంలోని ఆజాది స్క్వేర్ వరకు అంత్యక్రియల ఊరేగింపు జరిగింది. టెహ్రాన్ ఇస్లామిక్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ కౌన్సిల్ అధిపతి మొహ్సేన్ మహమూది మాట్లాడుతూ.. ఇది ఇస్లామిక్ ఇరాన్, విప్లవానికి చారిత్రాత్మక రోజు అని చెప్పారు. మృతుల్లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ మేజర్ జనరల్, ఇరాన్ సైన్యానికి రెండో కమాండర్గా ఉన్న మొహమ్మద్ బాఘేరీ ఉన్నారు. బాఘేరితో పాటు ఆయన భార్య, కుమార్తెలను ఆయనతో పాటే ఖననం చేస్తారు.

ఇజ్రాయిల్ దాడుల్లో మరణించిన అణు శాస్త్రవేత్త మొహమ్మద్ మెహదీ టెహ్రాన్చిని కూడా అతడి భార్యతో పాటు ఖననం చేయనున్నారు. ఘర్షణ మొదటి రోజు మరణించిన రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ హుస్సేన్ సలామీని కూడా శనివారం వేడగల తర్వాత అంత్యక్రియలు నిర్వహిస్తారు. మొత్తం 30 మంది ఇతర అగ్ర కమాండర్లను కూడా ఇరాన్ ప్రభుత్వం గౌరవార్థం కార్యక్రమం నిర్వహిస్తుంది.

# బిగ్ బ్యూటిఫుల్ బిల్లుపై భగ్గుమన్న మస్క్

### మరోసారి ట్రంప్‌తో బైటపడ్డ విభేదాలు





వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ల మధ్య ఇటీవల విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. ట్రంప్ పాలకవర్గం తీసుకొచ్చిన 'బిగ్ బ్యూటిఫుల్ బిల్'ను మస్క్ తీవ్రంగా వ్యతిరేకించడమే అందుకు కారణం. తాజాగా టెస్లా అధినేత మరోసారి ఈ బిల్లుపై మాట్లాడుతూ.. తీవ్ర విమర్శలు చేశారు.

ఈ బిల్లుపై సెనెట్లో ఓటింగ్ జరగడానికి కొన్ని గంటల ముందు మస్క్ ఎక్స్లో వరుస పోస్టులు చేశారు. ఈ తాజా బిల్లు అమెరికాలోని మిలియన్ల మంది ఉద్యోగాలను నాశనం చేస్తుందని అందులో పేర్కొన్నారు. దేశానికి అపారమైన హాని కలిగిస్తుందన్నారు. ఇది ఒక విధ్వంసకర చర్య అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో పరిశ్రమలను కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. మరో పోస్టులో ఈ బిల్లు రిపబ్లికన్ల రాజకీయ ఆత్మహత్యగా పేర్కొంటూ నిర్వహించిన పోల్ను కూడా ఆయన ప్రస్తావించారు. ఇది రుణ పరిమితిని 5 ట్రిలియన్ డాలర్లకు పెంచుతుందని తెలిపారు.

**బిల్లుకు సెనెట్లో ఆమోదం..**

ఇదిలా ఉండగా.. ట్రంప్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు సెనెట్లో ఆమోదం పొందింది. తీవ్ర ఉత్కంఠ మధ్య సాగిన ఈ ఓటింగ్లో 51-49 తేడాతో బిల్లుకు ఆమోదం లభించింది. ఈక్రమంలో డెమోక్రట్లందరూ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

ఇక సెనెట్లో బిల్లుకు ఆమోదం లభించడంపై ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఇది గొప్ప విజయమని ట్రూత్ సోషల్లో రాసుకొచ్చారు. బిల్లుకు ఆమోదం తెలిపిన రిపబ్లికన్లకు ధన్యవాదాలు తెలిపారు, వారు లేకపోతే ఇది సాధ్యం కాదన్నారు. వారు నిజంగా దేశాన్ని ప్రేమించే వ్యక్తులని, అమెరికా అధ్యక్షుడిగా తనకు ఇప్పుడు గర్వంగా ఉందన్నారు. ఇది తమ ఆర్థిక వ్యవస్థను మెరుగు పరిచేందుకు, వృథా ఖర్చులను తగ్గించడానికి, సరిహద్దు భద్రతను పెంచడానికి ఉపకరిస్తుందన్నారు.

ఇక, గతంలోనూ మస్క్ ఈ బిల్లును వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అధ్యక్షుడు, టెస్లా అధినేతల మధ్య దూరం పెరిగింది. ఆ సమయంలో పరస్పరం తీవ్ర ఆరోపణలు కూడా చేసుకున్నారు. ఆ తర్వాత ట్రంప్పై తాను చేసిన వ్యాఖ్యలకు పశ్చాత్తాపం చెందుతున్నట్లు మస్క్ పోస్టు పెట్టడంతో వివాదం ముగిసింది.



## మెడికోలకు గుడ్ న్యూస్
# ఒకేసారి 15 శాతం స్టైపెండ్ పెంచుతూ సర్కార్ జీవో జారీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మెడికోలకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. వారికి అందించే స్టైపెండ్ ను భారీగా పెంచింది. ఒకేసారి 15 శాతం పెంచుతూ జీవో జారీ చేసింది ప్రభుత్వం. మెడికల్, డెంటల్ స్టూడెంట్స్తో పాటు, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనం సైతం పెంచింది. ఇందుకు సంబంధించిన జీవోను విడుదల చేశారు. ఈ పెంపుతో ఇంటర్న్లకు నెలకు రూ.29,792, పీజీ డాక్టర్లకు ఫస్ట్ ఇయర్లో రూ.67,032, సెకండ్ ఇయర్లో రూ.70,757, ఫైనల్ ఇయర్లో రూ.74,782 చొప్పున స్టైపెండ్ అందనుంది. సూపర్ స్పెషాలిటీ స్టూడెంట్లకు ఫస్ట్ ఇయర్లో రూ.1,06,461, సెకండ్ ఇయర్లో రూ.1,11,785, థర్డ్ ఇయర్లో రూ.1,17,103 చొప్పున స్టైపెండ్ అందనుంది. అలాగే, సీనియర్ రెసిడెంట్లకు డాక్టర్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.92,575 నుంచి రూ.1,06,461 పెంచుతున్నట్టు జీవోలో పేర్కొన్నారు. మరికాసేపట్లో సంగారెడ్డిలోని మంత్రి దామోదర రాజనర్సింహ నివాసానికి జూడాలు వెళ్లనున్నారు. స్టైపెండ్ ని 15 శాతం పెంచినందుకు మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలపనున్నారు జూనియర్ డాక్టర్లు.

# సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ విమర్శలపై కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి స్పందించారు. ఆ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఏ మాత్రం సహకరించడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ జి. కిషన్ రెడ్డి కాస్తా ఘాటుగా స్పందించారు. ఆదివారం హైదరాబాద్లో విలేకర్ల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే ఏమిటో ప్రధాని మోదీని చూసి తెలుసుకోమంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మరి నువ్వు సిద్ధమా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. రాజకీయాల కోసం ఇలా మాట్లాడితే.. ఎలా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. మీరు, మీ క్యాబినెట్ సహచరులు ఇలా అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు.

తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవిపై మంగళవారం క్లారిటీ వస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి.. నోటిఫికేషన్ ఈ రోజు వస్తుందన్నారు. సోమవారం నామినేషన్లు వేస్తారన్నారు. మంగళవారం నూతన అధ్యక్ష పదవిపై ప్రకటన వస్తుందని చెప్పారు. అయితే రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించనున్న సునీల్ బన్సల్, శోభ కర్లందాజ్లే సోమవారం రాష్ట్రానికి రానున్నారని వివరించారు. వారి సమక్షంలోనే నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. నిజామాబాద్లో ఆదివారం పసుపు బోర్డు ప్రారంభిస్తున్నామని గుర్తు చేశారు. తాము తెలంగాణ ప్రజల కోసమే పని చేస్తామని.. అంతేకానీ సీఎం రేవంత్ రెడ్డి కోసం.. కాంగ్రెస్ పార్టీ కోసం తాము పని చేయబోమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కుండ బద్దలు కొట్టారు. మెట్రో డీపీఆర్ గత వారమే కేంద్రానికి ఇచ్చారన్నారు. మెట్రో రైలు సాధ్యాసాధ్యాలపై కేంద్రం పరిశీలన చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# మరో అల్పపీడనం.. ఇక నాన్ స్టాప్ వర్షాలే వర్షాలే..

- ఏపీ, తెలంగాణ లేటెస్ట్ వెదర్ రిపోర్ట్
- నైరుతి రుతుపవనాలు దేశమంతా విస్తరించాయి
- తెలుగు రాష్ట్రాల్లో వర్షాలే వర్షాలు
- ఇరు రాష్ట్రాలను కమ్మేస్తున్న కారు మబ్బులు..
- అరేబియా సముద్రంలో అల్పపీడనం..
- బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం



అమరావతి: ఏపీ, తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోంది. ఉత్తరబంగాళాఖాతం, ఆనుకునిఉన్న బంగ్లాదేశ్, పశ్చిమబెంగాల్ తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది.నైరుతి రుతుపవనాలు దేశమంతా విస్తరించాయి. తెలుగు రాష్ట్రాల్లో మబ్బులు కమ్మేశాయి. దీంతోపాటు.. అరేబియా సముద్రంలో.. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనాలు కొనసాగుతుండడంతో ఏపీ, తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోంది. ఉత్తరబంగాళాఖాతం, ఆనుకునిఉన్న బంగ్లాదేశ్, పశ్చిమబెంగాల్ తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది.. దీని ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో ఆదివారం తెలంగాణలోని 19 జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

**ఏపీకి 3 రోజుల పాటు వర్షసూచన**

ఉత్తర బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో ఆదివారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీని ప్రభావంతో ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, మిగతాజిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందిని చెప్పింది.

అంతేకాకుండా తీరం వెంబడి గంటకు 40-50 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని.. హెచ్చరించింది. మొత్తంగా ఏపీలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# అమేయ దాబ్లీ సంగీత ప్రదర్శనకు జేజేలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఒక అద్భుతమైన సాయంత్రం శిల్పకళా వేదికకు వచ్చిన ప్రతి హృదయం ఒకే స్వరంలో తాళం వేసింది. "కృష్ణా మ్యూజిక్, బ్లిస్ అండ్ బియాండ్" పేరుతో ప్రముఖ గాయకుడు అమేయ దాబ్లీ ఇచ్చిన సంగీత ప్రయాణం భక్తితో నిండిన ఒక ఆధ్యాత్మిక అనుభూతిగా మారింది. ఈ కార్యక్రమం కేవలం సంగీతం కాదు ౼ అది ఒక ఆత్మీయ అనుభూతి, భక్తి, సంస్కృతి మరియు అనురాగం నిండి ఉన్న సంబరంగా మారింది. చిన్నపిల్లల నుంచి పెద్దలవరకూ, ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణుని నామస్మరణలో మునిగిపోయారు. ప్రేక్షకులు అప్రతిష్టితంగా నిలబడి నృత్యం చేశారు, పాటలు పాడారు ఓ విశిష్టమైన మంత్రముగ్ధమైన వాతావరణం ఏర్పడింది. హైదరాబాద్లో నేను గతంలో చాలా ప్రైవేట్ కచేరీలు ఇచ్చాను. కానీ ఈ ప్రదర్శన చాలా ప్రత్యేకమైనది. ఇక్కడి ప్రజలు ఎంత స్నేహపూర్వకంగా, అంతే మనస్ఫూర్తిగా స్పందించారు. ఇది నాకు కొత్త ప్రేక్షకుల మధ్య ప్రదర్శన అనిపించలేదు. ప్రతి ఒక్కరూ నాతో కలిసి పాడారు, నాట్యం చేశారు. ఇది నాకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవం.అమేయ దాబ్లీ కేవలం గానం చేయడమే కాదు ఆయన తన బృందంతో కలసి సంగీతాన్ని ఒక దృశ్యానుభూతిగా, ఆధ్యాత్మిక వేదికగా తీర్చిదిద్దుతారు. కృష్ణా సిరీస్ ఒక్కో నగరంలో ఒక్కో మానసిక ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. సంగీతం ద్వారా శాంతి, ప్రేమ, భక్తి అనే సందేశాన్ని అమేయ భారతదేశం మొత్తం వ్యాప్తి చేస్తున్నాడు ౼ ఈ ప్రదర్శనకు కీస్టోన్ ఉత్సవ్ మద్దతు ఇచ్చింది. ఈ వేళ, హైదరాబాద్ మరోసారి చూపించింది ౼ ఎందుకు దీనిని 'నవాబుల నగరం' అంటారో. ఇక్కడి ప్రజల హృదయాలు కూడా వారిపోలే విస్తృతంగా ఉన్నాయి. భక్తితో నిండిన ఈ రాత్రి, సంగీతం ద్వారా ఒక ఆత్మీయ మంత్రముగా మారింది.

## రూ.500లకే వంట గ్యాస్
# లేట్ అయినా ఖాతాల్లోకి పడుతున్న పైసల్

- గ్యాస్ రాయితీకి రూ.16.05 కోట్లు
- చెల్లింపులు - మహాలక్ష్మి పథకం కింద వంట గ్యాస్ సిలిండర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద వంట గ్యాస్ సిలిండర్ను రూ.500లకే సరఫరా చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు రాయితీ డబ్బులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఈ నగదు ప్రతీ నెల కాకుండా రెండు, మూడు నెలలకు ఒకసారి విడుదల చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఈ నెల 25వ తేదీ వరకు సిలిండర్లు తీసుకున్న లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులను చేసేశారు. గ్యాస్ రాయితీ పథకం ప్రారంభమైన తొలినాళ్లలో నెలనెలా సక్రమంగానే డబ్బులను చెల్లించారు. కొందరు లబ్ధిదారులు ఖాతా నంబర్లు, ఆధార్ నంబర్లు తప్పుగా ఇవ్వడంతో వారికి చెల్లింపులు అనేవి నిలిచిపోయాయి. ఆ తర్వాత ప్రభుత్వ సూచనతో లబ్ధిదారులు వినియోగంలో ఉన్న బ్యాంకు ఖాతా నంబర్లను ఆయా ఏజెన్సీలకు ఇవ్వడంతో వారికి కూడా రాయితీ డబ్బులు అనేవి జమ అయ్యాయి. ఈ రాయితీ డబ్బులు కొందరికి ఈ ఏడాది ఏప్రిల్లో జమ కాగా మరికొందరికి ఫిబ్రవరి వరకు జమ అయ్యాయి. మూడు, నాలుగు సిలిండర్ల రాయితీ ఒకేసారి : గతేడాది నవంబరు వరకే మరికొందరు లబ్ధిదారులకు డబ్బులను చెల్లించారంటున్నారు. అయితే లబ్ధిదారులు ఏజెన్సీలకు ఇచ్చిన బ్యాంకు ఖాతాలను సరిచూసుకుంటే ఎప్పటి వరకు డబ్బులు జమయ్యాయని తెలుసుకునే వీలుంది. రాయితీ డబ్బులు లబ్ధిదారులందరికీ ఒకేసారి జమ కాకపోవడంతో ఇబ్బందులు సైతం ఎదురవుతున్నాయి. నగదు జమకాని లబ్ధిదారులు గ్యాస్ ఏజెన్సీల వద్ద గొడవకు దిగుతున్నారు. అంతే కాదు ఒక్కో లబ్ధిదారుకు మూడు, నాలుగు సిలిండర్ల రాయితీ ఒకేసారి జమవుతోంది. కాస్త ఆలస్యం అయినా మరుసటి నెలలో నగదును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. లబ్ధిదారుల ఖాతాల్లో డీబీటీఎల్ ద్వారా



బదిలీ : ఈ లెక్కన చూసుకుంటే నిజామాబాద్ జిల్లాలో 1,50,131 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరు 5,58,981 గ్యాస్ సిలిండర్లను తీసుకున్నారు. వీరు ఇలా తీసుకున్న సిలిండర్లకు రాయితీ నగదును ఆయా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో డీబీటీఎల్ ద్వారా నగదును బదిలీ చేశారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే
# కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తగిన బుద్ధి చెప్తాం

- 10 ఏళ్లలో బీసీలను పాతాళానికి తొక్కిన బీఆర్ఎస్.
- బీసీలకు బీసీలేనాయకత్వం వహించాలి
- బీసీ సదస్సుల బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఛైర్మన్ టి చిరంజీవులు హెచ్చరిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయకపోతే కాంగ్రెస్ బిజెపి పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ చైర్మన్ టీ చిరంజీవులు హెచ్చరించారు. ఆదివారం నాడు మంచిర్యాలలో బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అంశంపై సదస్సు జరిగింది ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఫోరం చైర్మన్ టి చిరంజీవులు ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలు బీసీలను నయవంచన గురిచేస్తున్నాయని మాటలు ఇచ్చి మోసం చేస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు లేకపోతే 77 ఏళ్లుగా బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇక బీసీల పాలన, లాలన బీసీలే తేల్చు కోవాల నీ పిలుపునిచ్చారు.అధికశాతం జనాభాను మైనార్టీ వర్గాలు పాలించటమా సిగ్గు చేటని అన్నారు.సామూహిక చైతన్య శక్తే హక్కుల సాధనకు మార్గమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీసీలు 42% వాటా పొందేందుకు బీసీ లంతా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇకముందు బీసీలు రాజ్యపీఠంపై పాలన చేస్తారా అగ్రవర్ణ కులాలకు లాలన చేస్తారో 60 శాతం మెజార్టీ వర్గంగా ఉన్న బీసీలే తేల్చుకోవాలని ఆయన హితవు చెప్పారు.మెజార్టీ బీసీ వర్గాన్ని1 లక్ష జనాభా ఉన్న వెలమలు, 4 శాతం ఉన్న రెడ్లు పాలించడం అంటే సిగ్గు సిగ్గు అన్నారు. ఇప్పటికైనా బీసీలు రాజకీయ చైతన్య స్ఫూర్తిని రగిలించుకొని రాజ్యాధికార దిశగా అడుగులు పడితే తప్ప హక్కుల సాధన జరగదని పిలుపునిచ్చారు. బీసీల ఐక్యతగా పోరాడితే తప్ప ప్రభుత్వాలు 42% అమలు పరిచయని సంఘటితంగా ఉద్యమించి ఈ వాటా దక్కించుకోవాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతాన్ని ప్రభుత్వం త్వరితగతిన హైకోర్టు సమస్యను క్లియర్ చేసి స్థానిక ఎన్నికలకు ముందుకు రావాలని స్పష్టం చేశారు. అనంతరం మంచిర్యాల ఇంటలెక్చువల్ ఫోరం సభ్యులు డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఇంటలెక్చువల్ ఫోరం ప్రధాన ఉద్దేశం బీసీ బావజాల వ్యాప్తి, కులగణన చేయడం, రిజర్వేషన్ల అమలు, రాజ్యాధికారం చేపట్టడం ప్రధాన అంశాలుగా తమ ఫోరం ముందుకు సాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బి సి ఇంటలెక్చువల్ ఫోరం సభ్యులు ప్రొఫెసర్ వీరస్వామి ,డా.అవ్వారు వేణు కుమార్, చామకూర రాజు, రిటైర్డ్ ఎంఈఓ శ్రీరామోజు కొండయ్య కోడూరి చంద్రయ్య, ఆడెపు లక్ష్మీనారాయణ ,కడార్ల నరసయ్య,చంద్రయ్య, వీరస్వామి, కర్రె లచ్చన్న, తులా మధుసూదన్ భువనగిరి రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర బాలకృష్ణ కు డాక్టరేట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న దేవరకద్ర బాలన్నకు డాక్టరేట్ పురస్కారం లభించింది. "బాలకృష్ణ (దేవరకద్ర బాలన్న)" సామాజిక విలువలకు,సామాజిక బాధ్యత పట్ల ఉన్న నిబద్ధతకు,మానవత్వం పట్ల ఉన్న ప్రేమకు అందించిన అంతర్జాతీయ గుర్తింపు. పాలమూరు ముద్దుబిడ్డ గా దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు పిలిస్తే పలికే "దేవరకద్ర బాలన్న" అనుక్షణం ఆపన్నులకు తోడుగా ఉంటూ గత 25 సంవత్సరాలుగా కర సేవకుడిగా,హిందూ ధర్మ రక్షకుడిగా, బాలన్నకి ఈ డాక్టరేట్ అందించటం తమకు ఎంతో సంతోషంగా ఉందని గ్లోబల్ హ్యూమన్ పీస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టరేట్ అందుకున్న దేవరకద్ర బాలన్న మాట్లాడుతూ తన సేవలు గుర్తించి తనకు ఈ గౌరవ డాక్టరేట్ అందించినటువంటి" గ్లోబల్ హ్యూమన్ పీస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ" వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది . ఇకముందు ఈ సేవలు ఇలాగే కొనసాగిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటానని డాక్టరేట్ అందుకోవడం తన జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని మరింత ఉత్సాహంతో పనిచేయడానికి తనకు ఈ డాక్టరేట్ వెయ్యిరెట్లు బలం ఇచ్చిందని తెలియజేయడం జరిగింది.

# డిఎస్ కోసం కాంగ్రెస్-బీజేపీ మధ్య క్రెడిట్ వార్..!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ మంత్రి, దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్..తెలంగాణ రాజకీయాల్లో చక్రం తిప్పిన నేత, కాంగ్రెస్ పార్టీలో దీర్ఘకాలం పనిచేసి, మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారు. టీఆర్ఎస్ ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించిన శ్రీనివాస్, తర్వాత కాంగ్రెస్లోకి వెళ్లారు. 2021లో బీజేపీలో చేరినా యాక్టివ్ పాలిటిక్స్కు దూరంగానే ఉన్నారు. తర్వాత కాంగ్రెస్లోకి మారారు. తర్వాత వెంటనే రాజీనామా చేశారు. ఇప్పుడాయన ఎవరివాడు.. అన్నదానిపై కాంగ్రెస్ బీజేపీ మధ్య క్రెడిట్ వార్ నడుస్తోంది. డీఎస్ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్లో డీఎస్ విగ్రహావిష్కరణ జరిగింది. కేంద్రమంత్రి, బీజేపీ లీడర్ అమిత్ షా డీఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. డీఎస్ తమ పార్టీకి చెందినవారేనని బీజేపీ నేతలు చెప్పుకొస్తున్నారు. చనిపోయేముందు కాంగ్రెస్లో చేరినా.. వెంటనే రాజీనామా చేశారని, ఆయనకు కాంగ్రెస్లో ఉండటం ఇష్టం లేకనే ఆపార్టీ నుంచి బయటకు వచ్చాశారంటోంది కమలం. డీఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత తమ పార్టీకే ఉందన్నది బీజేపీ వాదన.మరోవైపు డీఎస్ విగ్రహ ఏర్పాటు స్వాగతిస్తున్నా.. బీజేపీ నేతలు ఆవిష్కరించడంపై కాంగ్రెస్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. డీఎస్ తమ పార్టీ నాయకుడు కాబట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహానికి స్థలం కేటాయించారని, డీఎస్.. చనిపోయేవరకు కాంగ్రెస్వాదిగానే ఉన్నారని.. బీజేపీ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించిన నేతల్లో డీఎస్ ఒకరని.. అలాంటి నేత విగ్రహాన్ని బీజేపీనేతలే ఆవిష్కరించడం బాధాకరమంటోంది కాంగ్రెస్.

# మరో హామీ అమలుకు కూటమి రెడీ



- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..
- ఇప్పటికే అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతిః ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలోని మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

**ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి:**

రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా%ా% ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని.. అదే సమయంలో ప్రజాధనం సద్వినియోగం కావాలని, ప్రతీ రూపాయి విలువైనదేనని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి. ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**వివిధ మోడళ్ల పరిశీలనకు సీఎం ఆదేశం:**

'బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్%ా% ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం.. ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి.. ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయండి. పూర్తి స్థాయిలో కసరత్తు జరగాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**అదనంగా 2,045 బస్సులు అవసరం:**

కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు.

ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణిస్తారని అంచనా:

రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది. అయితే ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్ప్రెస్, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.

**అన్ని రాష్ట్రాలకన్నా ఉత్తమంగా రాష్ట్రంలో అమలు:**

ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా%ా% ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.57 శాతం పల్లె వెలుగు, సిటీ బస్సు సర్వీసులే: మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్ప్రెస్, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్పోర్టు కింద అందిస్తోంది.

## తెలంగాణ బిజెపి పార్టీ పగ్గాలు
# బీసీలకే ఇవ్వాలి

- బీసీ సీఎం అన్న బిజెపి, కనీసం రాష్ట్ర అధ్యక్షునిగా నైనా బీసీకి అవకాశం ఇవ్వాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రేపో మాపో ప్రకటించబోయే తెలంగాణ రాష్ట్ర బిజెపి సారధిగా జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకే అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో బిజెపి పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని బిజెపి పార్టీ ప్రకటించి, ఎన్నికల తరువాత బిజెపి శాసనసభ పక్ష నేతగా అగ్రకులాలకు చెందిన వ్యక్తికి అవకాశం కల్పించిందన్నారు, అదేవిధంగా ఇప్పటివరకు కూడా అగ్రకుల సామాజిక వర్గ వారికే రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు అప్పాచెప్పిందని, ఇప్పటికైనా బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలకు అవకాశం కల్పించి భవిష్యత్తులో తాము అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామనే సంకేతం బీసీలకు ఇవ్వాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. చాలా రోజులుగా బీజేపీ పార్టీ అధ్యక్షున్నీ త్వరలోనే మారుస్తామని అదేవిధంగా బీసీని నియమిస్తామని సంకేతం ఇచ్చిందని, తీరా ఈరోజు మీడియా లో వస్తున్న వార్తలు అగ్రకులాల నాయకుల పేర్లు కూడా వినిపిస్తున్నాయని, ఇదే కనుక జరిగితే బిజెపి అధికారానికి దూరం కావలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. హర్యానా రాష్ట్రంలో మూడోసారి బిజెపి అధికారంలో రావడానికి బిజెపి పై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ బీసీ ముఖ్యమంత్రి చేస్తామని వాగ్దానం చేసినందునే హర్యానాలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చిందన్నారు.

తెలంగాణలో బీసీ కులగణన జరగడం, కాంగ్రెస్ పార్టీ కూడా ఆ పార్టీ అధ్యక్షునిగా బీసీలకే అవకాశం ఇవ్వడం, ఇటీవల ఎమ్మెల్సీలుగా, మంత్రులుగా బీసీ ఎస్సీ ఎస్టీ అవకాశం ఇవ్వడానికి కారణం ప్రస్తుతం బీసీలలో రాజకీయ చైతన్యం రోజురోజుకు గ్రామస్థాయి వరకు పెరిగిన విషయాన్ని బిజెపి అధిష్టాన పెద్దలు ఆలోచించాలన్నారు, రాజకీయ సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకొని బిజెపిలోని బీసీ భావజాలం ఉన్న వ్యక్తికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా అవకాశం కల్పించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ బిజెపి అదృష్టాన్ని కోరారు.

# త్వరలో టిడ్కో ఇళ్ల పంపిణీ



## మంత్రి నారాయణ కీలక ప్రకటన

అమరావతి: టిడ్కో ఇళ్లు మోక్షం వచ్చినట్టేనా? లబ్ధిదారులు ఫుల్ హ్యాపీనా? ఇంతకీ మంత్రి నారాయణ చేసిన ప్రకటన ఏంటి? లబ్ధిదారులకు ఏ విధంగా కలిసివస్తుంది? ఇదే ప్రశ్న ఇప్పుడు చాలామందిని వెంటాడుతోంది. టిడ్కో ఇళ్ల పథకంపై మంత్రి నారాయణ కీలక ప్రకటనలు చేశారు.టిడ్కో ఇళ్లను వీలైనంత త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. 365, 430 చదరపు అడుగుల ఇళ్లను పూర్తి చేసి దీపావళికి అందించేందుకు పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అంతేకాదు మరికొన్ని కీలక అంశాలు ఉన్నాయి.2014-19 మధ్య కాలంలో మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు వచ్చాయి. వాటిలో రూ.5,800 కోట్ల ఏఐఐబి లోన్ మనీ, రూ.3,000 కోట్లను స్వచ్ఛ భారత్ కోసం ఇచ్చేందుకు కేంద్రం ఒప్పుకుంది. అయితే వైసీపీ ప్రభుత్వం రాష్ట్రవాటా చెల్లించలేదు. దీంతో ఆ నిధులు మధ్యలో ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ సమస్యల్ని పరిష్కరించే ప్రయత్నం చేస్తోంది.కేంద్రం నుంచి మళ్లీ నిధులు రప్పించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. వైసీపీ ప్రభుత్వం టిడ్కో ఇళ్ల కోసం లబ్ధిదారుల పేరు మీద బ్యాంకు రుణాలు తీసుకుని, వాటిని చెల్లించలేదన్నారు. ఆ రుణాలు నాన్-పెర్ఫార్మింగ్ యాసెట్స్ గా మారాయని విమర్శించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం 140 కోట్ల రూపాయలను బ్యాంకర్లకు చెల్లించిందని గుర్తు చేశారు.

దీంతో టిడ్కో ఇళ్ల పథకం తిరిగి గాడినట్టు తెలిపారు. ఈ చర్యలు లబ్ధిదారులకు ఊరట కలిగినట్టేనని తెలిపారు. త్వరలో ఆయా ఇళ్లను అందజేసేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏం చేసినా లబ్ధిదారులకు ఆ ఇళ్లు చేరడం ముఖ్యమన్నారు. వైసీపీ హయాంలో సగం సగం కట్టిన ఇళ్లు నిర్మాణాలు ఆగిపోయి, తుప్పలు పెరిగిపోయాయని వివరించారు.ఖజానాలో నిధులు లేకపోవడం, ఇళ్ల నిర్మాణం పూర్తి కాకపోవడం వంటి అంశాలు అడ్డంకులుగా మారినట్టు తెలిపారు. దీపావళికి లబ్ధిదారులు తమ కలల ఇంటిని పొందుతారని వెల్లడించారు. ఇక అమృత్ స్కీమ్ కింద తాగు నీటి పైప్లైన్ పనుల కోసం టెండర్లు పిలిచినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.ఆ పనులు పూర్తయితే రాష్ట్రంలోని 85 శాతం టిడ్కో ఇళ్లకు కాలువల ద్వారా నేరుగా తాగునీరు అందుతుందన్నారు. ఐదు వేల కోట్ల విలువైన పనుల కోసం వారం రోజుల్లో టెండర్లు పిలుస్తామన్నారు. ఈ నిధులకు సంబంధించి రాష్ట్ర వాటాగా చెల్లించాల్సిన నిధులపై ఆర్థిక శాఖకు సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే నెల్లూరు, రాజమహేంద్రవరంలో వ్యర్థాల నుంచి కరెంటును ఉత్పత్తి చేసే ప్లాంట్ల నిర్మాణానికి టెండర్లు పూర్తి అయ్యాయని చెప్పారు. ఆ ప్లాంట్లు 7,500 టన్నుల వ్యర్థాలను శక్తిగా మార్చగలవని తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వం వదిలిపెట్టిన 85 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాల సమస్యను పరిష్కరించడంలో సహాయ పడతాయని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలో పరిశుభ్రత, పట్టణ అభివృద్ధి పనులు మరింత మెరుగుపడతాయన్నారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
30 జూన్ 2025

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# 'హరి హర వీరమల్లు' ట్రైలర్

సినీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రకటన వచ్చేసింది. భారతీయ సినిమా చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రాలలో ఒకటైన 'హరి హర వీరమల్లు' ట్రైలర్ ను జూలై 3వ తేదీన విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ చూడని శక్తివంతమైన చారిత్రక యోధుడు 'వీరమల్లు' పాత్రలో కనువిందు చేయనున్నారు. మొఘల్ శక్తిని ధిక్కరించిన ఓ ధైర్యవంతుడి ప్రయాణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నాం. క్రిష్ జాగర్లమూడి నుంచి 'హరి హర వీరమల్లు' చిత్ర దర్శకత్వ బాధ్యతలు అందుకున్న దర్శకుడు ఎ.ఎం. జ్యోతి కృష్ణ.. వెండితెరపై అద్భుతాన్ని సృష్టించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి కూడా తన సహకారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని కలిగించడమే లక్ష్యంగా పని చేస్తూ.. ప్రతి ఫ్రేమ్ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటోంది చిత్ర బృందం. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన నాలుగు గీతాలకు విశేష స్పందన లభించింది. 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', 'అసుర హననం', 'తార తార' గీతాలు ఒక దానిని మించి మరొకటి శ్రోతలను మెప్పించాయి. బాబీ డియోల్, నిధి అగర్వాల్ తో పాటు ఎందరో ప్రముఖ నటీనటులు 'హరి హర వీరమల్లు'లో ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి నభూతో నభవిష్యతి అన్నచందాన అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రతిభగల సాంకేతిక బృందం సహకారంతో ఈ చిత్రం ఒక దృశ్య కావ్యంగా రూపుదిద్దుకుంటోంది.



# 'కన్నప్ప'కి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు- డా. ఎం. మోహన్ బాబు

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ప్రస్తుతం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. శుక్రవారం నాడు రిలీజ్ అయిన ఈ చిత్రానికి మంచి స్పందన లభించింది. అవా ఎంటర్‌టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. ఎం. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్ వంటి భారీ తారాగణం నటించిన ఈ చిత్రం ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. ఈ మేరకు శనివారం నాడు చిత్రయూనిట్ థాంక్స్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో..డా. ఎం. మోహన్ బాబు మాట్లాడుతూలి .. 'ఆ భగవంతుడు ఆశీస్సులతోనే 'కన్నప్ప' చిత్రానికి ఇంత గొప్ప విజయం దక్కింది. మా టైంలో ఓ సినిమాకు ఇన్ని సభలు పెట్టేవాళ్లం కాదు. నటుడిగా 50 ఏళ్లు అవుతోంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నా అభిమానులు నా వెన్నంటే ఉండి నన్ను ముందుకు నడిపిస్తున్నారు. వారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. 'కన్నప్ప' సక్సెస్ తరువాత వాళ్లంతా ఫోన్లు చేసి అభినందనలు తెలియజేస్తున్నారు. వారి ప్రేమకు నేను తిరిగి ఏం ఇవ్వగలను. ఈ చిత్రం కోసం అందరూ ప్రాణం పెట్టి పని చేశారు. అందరికీ హృదయ పూర్వక అభినందనలు. ఆ భగవంతుడి ఆజ్ఞతోనే ఈ సినిమాను తీశామనిపిస్తుంది. అందరి ప్రోత్సాహం ఉండబట్టే ఇక్కడి వరకు రాగలిగాం. వినయ్ లేకపోతే.. కన్నప్ప చిత్రం ఉండేది కాదు. ఈ సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ హృదయ పూర్వక అభినందనలు' అని అన్నారు.



# 'దిల్ రాజు డ్రీమ్స్' ప్లాట్‌ఫామ్ క్రియేట్ చేసిన దిల్ రాజు గారికి అభినందనలు-విజయ్ దేవరకొండ

కొత్త దర్శకులు, కొత్త నిర్మాతలు, ఆర్టిస్టులు టెక్నీషియన్స్ కి ఇండస్ట్రీలోకి రావాలని ఉంటుంది. వాళ్లకి సరైన గైడెన్స్ ఉండదు. అలాంటప్పుడు ఏం చేస్తే బాగుంటుందని వచ్చిన ఆలోచనే ఈ దిల్ రాజు డ్రీమ్స్. ఇండస్ట్రీలోకి రావాలనుకునే వారికి సరైన వేదిక అవుతుందనే ఆలోచనతో దిల్ రాజు డ్రీమ్స్ వెబ్ సైట్ ని లాంచ్ చేస్తున్నాం' అన్నారు నిర్మాత దిల్ రాజు. దిల్ రాజు డ్రీమ్స్ వెబ్ సైట్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ,




రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరై వెబ్ సైట్ ని లాంచ్ చేశారు. దిల్ రాజు డ్రీమ్స్ లాంచింగ్ ఈవెంట్ లో రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. 13 ఏళ్ల క్రితం పొద్దున లేచిన వెంటనే %ఆంశ్రీవఎత్తుఆఅ% డాట్ కామ్ అనే బ్‌సైట్ ని ఓపెన్ చేసే వాడిని. ఎక్కడైనా కాస్టింగ్ కాల్స్ ఉన్నాయా అని చెక్ చేసుకునే వాడిని. ఆ రోజుల్లో ఇంత ఇంటర్నెట్, సోషల్ మీడియా లేదు. శేఖర్ కమ్ముల లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమా కాస్టింగ్ కాల్ అందులో చూడడం నాకు ఇంకా గుర్తుంది. దానికి అప్లై చేశాను. దాదాపు 6 నెలలు టెన్షన్ పడ్డాను. ఆ టెన్షన్ కూడా ఒక తృప్తిని ఇచ్చేది. ఒక ప్రయత్నం చేస్తున్నాం. ఒక ఆపర్చునిటీ ఉందనే ఆనందం ఉండేది. 16 వేల అప్లికేషన్స్ ఆ సినిమాకి వచ్చాయి. 11 మందిని సెలెక్ట్ చేశారు. అందులో నేను ఉన్నాను. ఆ సినిమా నా జీవితంలో పెద్ద రోల్ ని ప్లే చేసింది. ఒక అవకాశం ఎంత గొప్పదో నాకు తెలుసు. దిల్ రాజు డ్రీమ్స్ ని దిల్ రాజు గారికి ఎందుకు లాంచ్ చేయాలని అనిపించిందో నాకు తెలియదు కానీ ఇది లక్షలాది మందికి ఒక హోప్ ని ఇచ్చింది. ఆపర్చునిటీ గురించి చూస్తున్న ప్రతి ఒక్కరికి నా బెస్ట్ విషెస్. అప్లై చేసిన ప్రతి ఒక్కరికి బెస్ట్ ఆఫ్ లక్. ఇందులో ఒక్కరి కల నెరవేరినా ఈ వెబ్సైట్ లాంచ్ చేయడానికి న్యాయం జరిగినట్టే. దిల్ రాజు 14 మంది డైరెక్టర్స్ ని లాంచ్ చేశారు. ఈ వేదిక ద్వారా నటీనటులు, దర్శకులు, టెక్నీషియన్స్, ప్రొడ్యూసర్స్ ని లాంచ్ చేయబోతున్నారు. ఐదేళ్ల తర్వాత మీలో కూడా ఎవరో ఒకరు ఇలా స్టేజ్ మీద నిలబడి దిల్ రాజు డ్రీమ్స్ రా తమ డ్రీమ్ ని నెరవేర్చుకున్నామని చెప్తే చాలా ఆనంద పడతాను. ఇంత అద్భుతమైన ప్లాట్ ఫామ్ క్రియేట్ చేసిన దిల్ రాజుకి అభినందనలు.అందరికీ థాంక్యు అన్నారు.

# రాజమండ్రిలో 'ఆంధ్రా కింగ్ తాలూకా' కొత్త షూటింగ్ షెడ్యూల్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా, మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. తాజా షూటింగ్ షెడ్యూల్ ఈరోజు రాజమండ్రిలో ప్రారంభమైంది. రామ్ పోతినే, కన్నడ స్టార్ ఉపేంద్రలపై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ ఆసక్తికరమైన కథాంశంలో రామ్ డై హార్డ్ అభిమాని పాత్రను పోషిస్తుండగా, ఉపేంద్ర సూపర్ స్టాంగా పాత్రలో కనిపిస్తారు. ఇటీవల విడుదలైన 'ఆంధ్రా కింగ్ తాలూకా' టైటిల్ గ్లింప్స్ కు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది. లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ బోర్సే రామ్ సరసన కథానాయికగా నటిస్తోంది. టాప్ టెక్నీషియన్స్ తో ఈ ప్రాజెక్ట్ అత్యున్నత స్థాయి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. సిద్ధార్థ నుని సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా. ట్యాలెంటెడ్ స్టార్ కాస్ట్, అద్భుతమైన కథాంశం, హై ప్రొడక్షన్ వాల్యూస్ తో 'ఆంధ్ర కింగ్ తాలూకా' ఒక అద్భుతమైన ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోంది.



# జూలై 17న 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'



యంగ్ హీరో నరేష్ అగస్త్య, దర్శకుడు విపిన్ దర్శకత్వంలో, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఉమా దేవి కోట నిర్మించిన మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'లో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. చిత్రంలో రబియా ఖతూన్ కథానాయిక. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు టీజర్లు, సాంగ్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. జూలై 17న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. హీరో నరేష్ అగస్త్యతో పాటు ప్రధాన నటులంతా కనిపించిన రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్ పోస్టర్ చాలా ప్లజెంట్ గా వుంది. జస్టిన్ ప్రభాకరన్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. మోహన కృష్ణ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్.

# చోప్రా నెక్స్‌ట్ ప్లాన్



సిటాడెల్ సిరీస్ డిజాస్టర్ అయిన తర్వాత ప్రియాంక చోప్రా చూపులు పూర్తిగా భారతీయ సినిమా వైపు ప్రసరించిన సంగతి తెలిసిందే. క్వాంటికోతో హాలీవుడ్ లో అడుగు పెట్టి ఘనంగా భారీ ప్రాజెక్టులతో బిజీ అయిపోయిన ప్రియాంక చోప్రా ఉన్నట్టుండి భారతీయ సినిమా వైపు చూడటం, నేరుగా పాన్ ఇండియాలో దూసుకెళుతున్న టాలీవుడ్ లో అడుగుపెడుతుండడం సర్వత్రా చర్చనీయాంశమైంది. పీసీ ప్రస్తుతం రాజమౌళి- మహేష్ కాంబినేషన్ లోని భారీ పాన్ ఇండియన్ సినిమా ఎస్.ఎస్.ఎం.బి 29లో నటిస్తూ బిజీగా ఉంది. ఈ సమయంలోనే హాలీవుడ్ లో నటించిన పెండింగ్ సినిమా %-%హెడ్స్ ఆఫ్ స్టేట్%-% విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమాలో ఇడ్రిస్ ఎల్బా ,జాన్ సెనా వంటి అద్భుతమైన తారాగణం నటించినా అందరి దృష్టి ప్రియాంక చోప్రా వైపే ఉంది. ఈ భామ సినిమా ప్రచార కార్యక్రమాలలోను ప్రధాన ఆకర్షణగా మారింది. అయితే భారతదేశంలో ఈ సినిమాకి ఆశించిన ప్రచారం లేకపోవడంతో, అంతగా హైప్ క్రియేట్ చేయడంలో విఫలమైంది. అలాగే ప్రమోషనల్ మెటీరియల్ కి కూడా ఇక్కడ ఆశించిన గుర్తింపు దక్కలేదు. దీంతో జూలైలో రిలీజ్ ముంగిట ఈ సినిమా ఎలాంటి అంచనాలు హైప్ లేకుండానే వస్తోంది. నిజానికి సిటాడెల్ డిజాస్టరయ్యాక, అన్ని హోప్స్ ఈ సినిమాపైనే పెట్టుకుంది పీసీ. కానీ ఇది ఆశించిన ఫలితాన్ని ఇస్తుందా లేదా? అన్న సందేహాలు ఇప్పుడు అలుముకున్నాయి. ఒకవేళ హెడ్స్ ఆఫ్ స్టేట్ ఫలితం తారుమారు అయితే ప్రియాంక చోప్రా తదుపరి ప్రణాళికలు ఎలా ఉంటాయి? అంటే కచ్చితంగా పీసీ మరో తెలుగు సినిమా లేదా తమిళ సినిమాలో నటించేందుకు ఆస్కారం ఉంది. సౌత్ లోని పాన్ ఇండియన్ డైరెక్టర్లకు ప్రియాంక చోప్రా టచ్ లోకి వెళ్లే అవకాశం ఉంది. దీనికి కారణం ఇటీవల బాలీవుడ్ సినిమాలో నటించేందుకు ఆసక్తిని కనబరచకపోవడమే. హిందీ చిత్రసీమలో కొందరు తనపై కుట్ర చేసారని ఆరోపించిన ప్రియాంక చోప్రా, తన ఎగ్జిస్టెన్సీ కోసం సౌత్ సినిమాని ఆశ్రయించడమే ఉత్తమ మార్గమని భావిస్తున్నట్టు అర్థం చేసుకోవాలి. హాలీవుడ్ వర్కవుట్ కాకపోయినా, టాలీవుడ్ లో పనవుతుంది. ఇక్కడ పారితోషికం పరంగా కొంత పట్టు విడుపు ఉంటే తనను మరిన్ని అవకాశాలు వరించేందుకు అవకాశం ఉంది.

# 'ENE రిపీట్' అనౌన్స్‌మెంట్

'ఈ నగరానికి ఏమైంది' సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని, ముఖ్యంగా యువతను ఆకట్టుకుని సంచలనాత్మక విజయం సాధించి కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది. సినిమా రీరిలిజ్ మరింత ఎక్సయిట్మెంట్ క్రియేట్ చేసింది. సినిమాలో పాత్రలు, హ్యూమర్, లైఫ్ కి కనెక్ట్ అయ్యే కథతో ఈ చిత్రం మ్యాసీవ్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇప్పుడు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్ అధికారికంగా అనౌన్స్ చేశారు. ENE రిపీట్ టైటిల్ తో ఈ ప్రాజెక్ట్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో మళ్ళీ అదరగొట్టబోతోందనే హామీ ఇస్తోంది. దాదాపు ఒరిజినల్ స్టార్ కాస్ట్, టెక్నికల్ టీం తో తిరిగి వస్తున్న ఈ సీక్వెల్ నోస్టాల్జియా ఫీలింగ్ ని కలిగిస్తుంది.

ఫస్ట్ పార్ట్ లో అందరినీ అలరించిన గ్యాంగ్ విశ్వక్ సేన్, సాయి సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేష్ కాకుమాను మరోసారి మ్యాడ్‌నెస్ క్రియేట్ చేయబోతున్నారు. ఒరిజినల్ ని క్రియేట్ చేసిన క్రియేటివ్ పవర్ హౌస్ తరుణ్ భాస్కర్ ఈ సీక్వెల్ కు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ ఒరిజినల్స్, సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ల పై డి. సురేష్ బాబు, సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మిస్తున్నారు.

టైటిల్ అనౌన్స్‌మెంట్ కూడా ఒక హిలేరియస్ ట్రీట్ లా వుంది. ఈ మూవీ టైటిల్ ENE రిపీట్. ఇది మరో యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ని ప్రామిస్ చేస్తోంది. టైటిల్ లోగో తెలుగు లెటర్స్ ని తెలివిగా మిక్స్ చేస్తోంది. ఇక్కడ ENE మొదటి, చివరి అక్షరాలు తెలుగులో కనిపిస్తాయి, చివరి అక్షరాలు తిప్పబడి మూవీ ఆఫ్‌బీట్ టోన్‌ను ప్రజెంట్ చేస్తున్నాయి. ఏలనాటి శని పోయింది, కన్యారాశి టైమ్ ఒచ్చింది అనే ట్యాగ్‌లైన్, గాలిలో ఎగిరిపోతున్న బట్టలు, బ్రీఫ్‌కేస్, బీర్ బాటిళ్లు, సన్ గ్లాసెస్, విమాన టికెట్ ఇవన్నీ ఆకాశమంత సాహసాన్ని ప్రజెంట్ చేస్తున్నాయి. ఇది కేవలం కొనసాగింపునే కాదు, మ్యాడ్‌నెస్‌ని మరింత పెంచుతుంది. ఎంటర్ టైన్మెంట్, ఎనర్జీని రెట్టింపు చేస్తుందని హామీ ఇస్తుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.